ఆంధ్ర సచిత్ర వారపత్రిక




6-4-79
75 పైసలు



అందుకోవటం అతి సులభం
అవును 'విపుల' పాఠకులకు సువిశాల ప్రపంచమంతా అతి త్వరగా సుపరిచితం అయిపోతుంది అంతేకాదు, ప్రపంచమంటే కేవలం దేశాలు, వాటి సరిహద్దుల గీతలు మాత్రమే కాదని కూడా వారు సులభంగా గ్రహిస్తారు
ఏ దేశానికయినా సజీవ చిహ్నాలు అక్కడి ప్రజలు మాత్రమే! వారిని తన పాఠకులకు అతి సన్నిహితంగా తీసుకువచ్చి పరిచయం చేస్తుంది విపుల వారి గాథలను కళాత్మకంగా విరచించే విఖ్యాత రచయితల విశిష్ట కథానికలను ఎన్నికచేసి తేటతెనుగులో అందిస్తుంది 'విపుల'
విపుల
132 పేజీలు కేవలం 125 పైసలే!
ప్రతి నెలా 1వ తేదికి వెలువడే కథ విపంచి విపుల'
వివిధ భాషల సమకాలీన కథలకు వేదిక 'విపుల' నెలనెలా కథలుగాక అదనంగా కార్టూన్లు, జోకులు, సంభ్రమపరిచే విశ్వ విజ్ఞానం రంగుల ఆఫ్‌సెట్ ముద్రణలో ప్రతి కథకూ రెండు రంగుల్లో ఆకర్షణీయమైన చిత్రాలు 'విపుల' ప్రత్యేకత
Marketed By
Margadarsi Marketing PRIVATE LIMITED
Eenadu Compound Hyderabad-500 004

"నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం"

ఒక్క
కాంప్లాన్
మాత్రమే శరీరానికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.



ఒక్క కాంప్లాన్ లోనే, బలం, శక్తి కోసం ప్రతి రోజూ శరీరానికి కావలసిన ప్రోటీనులు, కార్బోహైడ్రేట్లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్లలో ఉన్నాయి

గుర్తుంచుకోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్‌నే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు


కాంప్లాన్ సాధారణ రుచిలోనూ, చాకొలెట్, ఏలకికాయ-కుంకుమపువ్వు, పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రీ వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది!



సంపూర్ణమైనది

కాంప్లాన్ సంపూర్ణ ఆరోగ్య పానీయం

CASGC 38 234 TEL



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం : 6-4-'79
సిద్ధార్థినామ సం. చైత్ర శు దశమి
సంపుటము 72 సంచిక 30
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ
వసంతోత్సవం
(ఫొటో దేవ్ జాని జోర్జి)



ముఖచిత్రం

ఈ వారం 23—3—79 పత్రిక చాలా బావుంది. ఏ వారం కావారం కొనవద్దు అనుకున్నా కమలహాసన్, జయప్రద ముఖచిత్రం ఆకర్షణీయంగా వుండుటవలన కొనక తప్పిందికాదు. చాలా శోభాయ నీయంగా కమలహాసన్, జయప్రద ముఖచిత్రం ఉన్నది. కోటిగాడు, జీవిత మాధుర్యం రెండూ సీరియల్స్ చాలా బాగున్నాయి. అన్నిటికన్నా 'బొమ్మల మహాభారతం చదువుటకు వింపుగా ఉన్నది. పత్రిక వారం ఎప్పుడొస్తుందా అని ఎదురు చూడబుద్దిగా ఉంటున్నది.

జి. వెంకటేశ్వరరావు, అత్తోట.

* * *

"రామబాణం"లోని జయమాలిని 'రామబాణంలాఎంలో ఆకర్షణీయంగా ఉంది.

సామా కృష్ణమూర్తి, (వక్కెరికల్)

* * *

16—3—79వ తేదీ 'సత్యకళ' ముఖచిత్రం ఒక మాదిరిగా ఉంది.

శర్మ, రత్తయ్య, సాంబశివరావు, ప్రసాదు, రామకృష్ణ, (పెదపలకలూరు.)

* * *

16—3—79 ముఖచిత్రం సుందరి సత్యకళ కనుసన్నల సమ్మోహనాస్త్రం కనిపించింది.

జె. చెన్నయ్య, కృష్ణ, (కావేరమ్మపేట)

కార్టూన్

16—3—79వతేది "పత్రిక"లో "గుండు" కొట్టించిన సర్వర్ను, "యజమాని"ల జోక్ చూస్తుంటే "నవ్వు" ఆగిందికాదు.

పెన్మెత్స సూరిబాబు, శంకరహనుమంతరావు, రాజా, మల్లికార్జునం. (హైదరాబాద్)

కథలు

16—3—79 తేది ముఖచిత్రం చాలాబాగుంది కథలలో "తేరు" కథ చాలా బాగుంది

షేక్ సలీమ్, జామలునిసాబేగం (పార్వతీపురం)


* * *

16—3—79 సత్యకళ ముఖచిత్రంతో వెల్లివిరిసిన 'పత్రిక' మా హృదయాలనెంతో ఆకర్షించింది.

ప్రచురించిన రెండు కథల్లో "తేరు" కథ మాకెంతో నచ్చింది.

పోట్ల శ్రీనివాసరావు కాయితాపురం ఉపేందర్ రెడ్డి. (జనగామ)

(50వ పేజీ చూడండి)



అణుయుగ విధాత

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్!

ఈ 'మన'' మహా విశ్వస్వరూప స్వభావాన్ని కాలంతో ముడిపెట్టి, ద్రవ్యానికి, శక్తికి, వేగానికి, అవినాభావ సంబంధాన్ని— సాపేక్ష సిద్ధాంత రూపంలో ప్రతిపాదించిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్— పుట్టి నూరేళ్ళయిన సందర్భంగా— అతణ్ణి ఒక శతపురుషునిగా కీర్తిస్తూ భూగోళ వాసులంతా శతజయంతి ఉత్సవాలు పోటాపోటీలుగా చేసుకుంటున్న యీ తరుణంలో యిరవైమూడు సంవత్సరాల క్రితం పంచభూతాలలో కలసిన అతని భౌతిక కాయం నుంచి వేరుగా తీసి, అట్టిపెట్టిన "ఐన్‌స్టీన్ మెదడు'' లోని చివరి ముక్క మాత్రం ప్రిన్స్‌టన్‌లో వైద్య పరిశోధనాలయంలో డా. థామస్ హార్వే ఆధ్వర్యంలో యింకా "శోధన''కి గురి అవుతూనే వున్నది! ద్రవ్యాన్ని, గురుత్వాకర్షణ శక్తిని, కాంతిని, కాలాన్ని, రోదసినీ అన్నిటిని కేవలం కాగితం పెన్సిలు దగ్గర పెట్టుకుని సాక్షాత్కరింప జేసుకుని 1905 లో "విశిష్ట సాపేక్ష సిద్ధాంతాన్ని'' 1916 లో "సాపేక్ష సిద్ధాంతాన్ని'', 1950 లో "క్వాంటమ్ థియరీ''ని తీర్చి దిద్ది, "ఫొటో యెలక్ట్రిసిటీని'' వివరించిన భౌతిక శాస్త్ర బ్రహ్మ "ఐన్‌స్టీన్'' మస్తిష్కంలో యేమూల అతని "అపురూప అపార'' బుద్ధి మర్మం దాగివుందోనన్న జిజ్ఞాస యింకా సాగుతూనే వుంది — కాని వైద్యులకు దాని అంతు చిక్కలేదు.

అణువులో అనంత విశ్వంలో, కాంతి కిరణంలో, కాలగమనంలో చివరికి అణువులోని పరమాణువులో గల శక్తికీ, ద్రవ్యరాశికీ తేడా లేదని కాంతి కిరణంలో కూడా "శక్తి'' చిన్న చిన్న పొట్లాలుగా వుంటుందని— ఇలా దాగి వున్న అణుశక్తి విచ్ఛేదనకు మార్గదర్శి అయిన ఐన్‌స్టీన్ 1939 లో "నాజీ''ల మీద కోపం కొద్దీ అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుకు "మీరు వాళ్ళకన్నా ముందుగా అటమ్ బాంబ్ తయారు చేయించండని'' ఉత్తరం రాశాడు— అదే అటామిక్ బాంబుకు నాంది.

శాస్త్రవేత్త; తాత్త్వికుడు వదులు వదులు దుస్తులు వేసుకుని, బాత్‌రూమ్ స్లిప్పర్స్‌తోనే, పిట్టలు పీకినట్టున్న జుట్టుతో తిరుగాడుతూ, ఫిడేలు మీద సొంత రాగాలు ఆలాపించుకుంటూ, యూదు మతం మీద, సహనం మీద, సత్యం మీద కూడా గ్రంథాలు రాసిన ఐన్‌స్టీన్‌ని ఖగోళశాస్త్ర ప్రగతికి మార్గదర్శకునిగా ప్రపంచ చరిత్ర కారులు కీర్తిస్తున్నారు.

"కోపర్నికస్'' "న్యూటన్''ల సరసన అంతకన్నా ఓ మెట్టు పైగానే నిలబెడుతున్నారు ఐన్‌స్టీన్‌ని.

1905 లో: శక్తి=ద్రవ్యం × కాంతి వేగ వర్గం అన్న అతని సూత్రాన్ని వేళాకోళం చేసిన శాస్త్రజ్ఞులు 1918 లో అతనికి బ్రహ్మరథం పట్టారు. 1921లో నోబిల్ బహుమానం అతనికి రాగా, అది ఆ బహుమానానికే అందం అన్నారు. ఆ "డబ్బంతా'' దానధర్మాలకి యిచ్చివేసిన ఐన్‌స్టీన్ డబ్బు మనిషి ఏనాడూ కాడు. ఓసారి 1500 పౌనుల విలువైన "చెక్కు''ను చదువుతున్న పుస్తకం ఒకదానిలో పేజీ నెంబరు గుర్తుగా పెట్టుకుని దాన్ని పారేసుకున్నాడుట యీ మేధావి.

నాలుగో "పరిమాణం"

"పరిమాణ'' "పరమాణు'' యుగాల నిర్మాత అయిన ఐన్‌స్టీన్ "కాలాన్ని''— నాల్గవ కొలత బద్దగా తయారుచేసేడు— అతను తన సిద్ధాంతాన్ని ప్రపంచం ఎదుట పెడుతున్నప్పుడు అన్నమాటలు అతని "మస్తిష్కం'' కన్నా "మనస్సు'' ఎంత గొప్పదో నిరూపిస్తాయి—

అతను 1905లో భౌతికశాస్త్రగతిని మార్చివేసే ముందు — "నా సిద్ధాంతం రుజువైతే జర్మనీవాళ్ళు నన్ను అందరికన్నా గొప్ప జర్మన్ అని శ్లాఘిస్తారు. ఫ్రెంచ్ వాళ్ళు "ప్రపంచ పౌరుడవని కీర్తిస్తారు. కాని ఒకవేళ నా సిద్ధాంతం విఫలమైతే జర్మనీవాళ్ళు నన్ను "యూదు''డవని తిడతారు— ఫ్రెంచివాళ్ళు జర్మనీవాడివని యీసడిస్తారు...'' అన్నాడు.

(50వ పేజీ చూడండి)

భలేవ్యక్తి ఐన్‌స్టీన్

★ మహానుభావునికి లౌకిక విషయాల మీద మోజులేదు....జీనియస్ కదా... బద్ధకస్తుడు కూడా. గెడ్డం గీసుకోడానికోటి... వొళ్ళు తోముకోడానికి ఒకటి రెండు సబ్బులెందుకని— రెండు పనులకీ వొకే సబ్బు వాడేవాడుట..

★ ఓసారి బెల్జియం రాణీగారు గౌరవ పురస్సరంగా రమ్మని పిలిచింది. ఈయన రైలెక్కి వెళ్ళాడు... ఇతన్ని స్వాగత సత్కారాలతో తీసుకువెళ్దామని "కారు'' గట్రా తీసుకు వచ్చిన బృందం — చేత గొడుగు, సూట్‌కేసు, చింపిరి జుత్తుతో రైలు దిగిన "ముసిలాణ్ణి'' చూసి ఐన్‌స్టీన్ అనుకోలేదు ... ఐన్‌స్టీన్ వాళ్ళని అసలు చూడనేలేదు. నడుచుకుంటూ బెల్జియం రాణీ దగ్గిరికి వెళ్ళాడు— "నడకే బాగుంది రాణీగారూ'' అన్నాట్ట.

★ ఓ పత్రికా సంపాదకుడు మీయిష్టం వొచ్చింది రాయండి నే వేసుకుని ప్రకటిస్తానన్నాడట! "నేనేం ఫిలిం స్టార్'' నటయ్యా ... నా పేరు మీద ఏదో చెత్త యింత వెయ్యటానికి ? అని నవ్వేశాడట ఆల్బర్ట్ గారు.

ప్రెసిడెంట్‌గారి అబ్బాయి

పెద్దకథ

జొన్నలగడ్డ లలితాదేవి

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ: 1 పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ పూర్ణానందం కొడుకు రామకృష్ణప్రసాద్ కంటే, ఇంట్లో పనిచేసే పద్మావతి కొడుకు శ్రీకాంత్ చదువులోను, అందంలోనూ ముందంజ వేస్తున్నాడని ఈర్ష్య చెందుతూ వుంటుంది అతని భార్య కామేశ్వరి.

మేస్టారుగారికి అయిదుగురు పిల్లలు. ఆ పిల్లలకి భార్యకి తిండి పెట్టాలంటే నీతి నిజాయితీలకు సమాధి కట్టక తప్పదు. మనసు చంపుకుంటూ ఏడు పరీక్షల్లో ఫెయిల్ చేశాడు శ్రీకాంత్‌ని.

రెండో తరగతి తనబిడ్డ తప్పాడని తెలిసి నిలువునా నిర్ఘాంతపోయింది పద్మావతి.

"మా అబ్బాయి బాగానే చదువుతాడని అన్నారుగా" అని అడిగింది బాధగా.

దానికి జవాబేం ఇవ్వలేకపోయాడు మాస్టారు.

"ఏమే నీ కొడుకు ఫెయిల్ అయ్యాడ్టగా! తీసుకువచ్చి ఇక్కడపడేయ్ నీతో పాటు చిన్నచిన్న పన్లు నేర్పావంటే రేప్పొద్దున మాకు పాలేరుగా పనికి వస్తాడు" అని కామేశ్వరి అనడంతో ఎవరికీ తెలియని తన పిల్లాడి చదువు గురించి వీళ్ళకి ఎలా తెలిసింది?" అని అనుమానిస్తూనే ఇది వీళ్ళపనే అయి వుంటుందని చిటికెలో గ్రహించిన పద్మావతి కుతకుతా ఉడికిపోయింది!

కామేశ్వరి అవతలకి వెళ్ళగా చూసి భద్రకాళిలా ప్రెసిడెంట్ గదిలోకి వెళ్ళింది పద్మావతి.

"ఎందుకు శ్రీకాంత్ అంటే మీకు అంతగిట్టని తనం?" అని అడిగింది నిప్పులు కురిపిస్తూ.

పూర్ణానందం మాట్లాడ లేదు.

"నిజం చెప్పండి: వాడు పైకి రాకుండ చూడమన్నది మీరే కదూ!"

"అవును. వాడు రామకృష్ణ కంటే అభివృద్ధిలోకి రావడం నేను చచ్చినా హర్షించను".

"అంటే!"

"నీ కొడుకు పైకిరావడం నాకు బొత్తిగా ఇష్టం లేదు."

"అలాగ: అయితే వాడు ఎవరికి పుట్టిన వాడు?" బెబ్బులిలా అరిచింది పద్మావతి.

ఆ అరుపుకు హడలిపోయాడు పూర్ణానందం.

"ఏమిటా అరుపులు: అవతల మనుషుల తిరుగుతున్నారన్న జ్ఞానం లేదు."

"ఇంత పెద్దవాడివి నీకుందా జ్ఞానం! నీకుపుట్టిన వాడిమీదే నువ్వుకక్ష సాధిస్తావా! కామేశ్వరి కంటే కొడుకు నేను కంటే కాక పోయాడా: వాడి తండ్రివి నువ్వు కాదూ:"

ఆ మాటకి వంచిన తల ఎత్తలేదు పూర్ణానందం.

"ఛీ: నువ్వు మనిషివికాదు పశువ్వి. నన్ను నీ యిష్టం వచ్చినట్టు అనుభవించావు. బిడ్డని కన్నావు. ఆసంగతి నీకూ నాకూ, దేవుడికి తప్ప తెలియదు కనుక కన్న మమకారం కూడా లేకుండా వాడిని నాశనం చేయాలని చూస్తున్నావు. పూర్ణానందం: నువ్వు వూరందరికీ పెద్ద ప్రెసిడెంటుగారివి అయితే కావచ్చు కాని నా దృష్టిలో మాత్రం నువ్వు వట్టి రాక్షసుడివి నన్ను వంచించి పొందావు. ఈనాడు బిడ్డన అణగద్రొక్కుతున్నావు. ఏదో ఒకనాడు నీ పాపం పండకపోదు. నూరు గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకే కూలిపోతుందన్న మాట మర్చిపోకు. ఇకమీదట శ్రీకాంత్ విషయంలో నువ్వు మెదలకుండా వుంటావా సరి! లేకపోతే వాడి తండ్రి ఎవరో ఈ వూరంతా చెప్పి నీ బతుకు అల్లరిపాలు చేస్తాను గుర్తుంచకో!"

ఆ మాటకి తోక తొక్కిన తాచులా లేచాడు పూర్ణానందం. "ఏమిటే మహా బెదిరిస్తున్నావు? నా బతుకు అల్లరి చేసే లోగా నీ బతుకు వీధిన పెట్టకపోతే అప్పుడడుగు."

"నీకు అహంకారం జాస్తి. అంచేత ఏమయినా చేస్తావు. నువ్వు తింటున్నది అన్నమయితేగా!" అంటూ తిరస్కారంగా చూసి అవతలికి వెళ్ళిపోయింది పద్మావతి.

అది చూసి పళ్ళు పటపటా కొరికాడు పూర్ణానందం. "నీ దుంప తెంపకపోతే నా పేరు పూర్ణానందం కాదు" అంటూ మీసం మెలివేసి అవతలకి వెళిపోయాడు.

"ఏమిటి అది నీగదిలోంచి వస్తోంది?" అంటూ కామేశ్వరి అడ్డుకునేసరికి నవనాగలూ స్తంభించినంత పని అయిపోయింది పూర్ణానందానికి.

పూర్ణానందం మాట్లాడకపోయేసరికి మరింత అనుమానం కలిగిన కామేశ్వరి "ఏమిటయ్యా బెల్లం కొట్టిన రాయిలా మాట్లాడవు?" అని అడిగింది.

"అబ్బే! ఏం లేదు: దాని కొడుకును ఏలాగైనా పాస్ చేయించమని అడుగుతుంటేను." అంటూ నసిగాడు.

"ఇదుగో: అది అడిగితే అడిగిందినువ్వు మాత్రం బోడి ఔదార్యం చూపించకు. ఆ వెధవ చదవకపోతే ఒచ్చిన నష్టం లేదు. నాలుగేళ్ళు పోతే పాలేరుగా వేసుకోవచ్చు." అంటూ భర్తకి ఖండితంగా చెప్పేసరికి "అలాగే! అలాగే" అంటూ జారుకున్నాడు పూర్ణానందం.

4

పద్మావతి పనిలోకి వస్తూనే వుంది కాని ఆమె మనసు మాత్రం మరో చోట ఎక్కడైనా పని కుదుర్చుకుని ఈ యింటిని వదలి పోవాలని ఆరాటంగా వుంది. ఆ రోజు మాటామాటా అనుకున్నాక పూర్ణానందం ఏదో ఒక రోజున ఏదో అపకారం చేయక పోడని గ్రహించింది.

ఆ రోజు తల్లి కోసం వచ్చాడు శ్రీకాంత్:

పూర్ణానందం ఇంట్లో, పకోడీలు తింటున్నాడు. పక్కనే కూర్చుని రామకృష్ణ ఆరగిస్తున్నాడు. సరిగ్గా అప్పుడే వచ్చా


శ్రీకాంత్ : దబ్బపండులా నిగనిగలాడు తున్నాడు శ్రీకాంత్ బట్టలు పేదరికాన్నే చాటుతున్నా మట్టిలో మాణిక్యంలా వున్నాడు. ఏం పెట్టి పెంచుతోందోగాని వీడు మాత్రం దున్నలా వున్నాడు. పాలు పెరుగు, నెయ్యి ఇన్నింటి మధ్య పెంచుతున్నా తన బిడ్డ అర్భకంగానే వున్నాడు." అంటూ మట మట లాడిపోయింది.

"ఏడో నెల్లో పుడితేయేం : నిక్షేపంలా వున్నాడు నీ కొడుకు" కామేశ్వరి మాట పూర్తి కాకుండానే గయ్యిమంది పద్మ.

"మీకు మా పిల్లాడి మీదే వుంటాయేం కళ్ళు : వాడికేముందని తినడానికి! మీలా డబ్బుందా! పాడివుందా! పాలు మీగడలతో పెంచుకురావడానికి! మీదగ్గర పని చేస్తు న్నంత మాత్రాన మీరలా హీనంగా మాట్లా డాలని వుందా ?" అంటూ అందుకునేసరికి కామేశ్వరి పెద్ద అవమానంగా భావించింది.

"నువ్వు అనడంలా! నా కొడుకే అవీ ఇవీ అంటున్నాడని!" అంటూ తారాజువ్వలా లేచింది కామేశ్వరి.

"ఎందుకమ్మా ఇక్కడ పని చేస్తావు?"



అని అడిగాడు శ్రీకాంత్ అభిమానంగా.

"నువ్వురానాయనా! మనం వెళ్ళి పోదాం."

"పోతేపో! నీ లాంటివాళ్ళు లక్షమంది. నీ గర్వం అణిగితే నువ్వే మాకాళ్ళ దగ్గరకే వస్తావు."

"ఛీ! మీ కాళ్ళదగ్గరకి రావడానికి మేం కుక్కలమా ?" రోషంగా అడిగాడు శ్రీకాంత్!

"పిట్ట కూతపట్టింది. మ్రూళ్ళారా వాడి మాటలు."

"చూస్తూనే వున్నాను."

"అలాగే చూస్తూవుండు." వెటకారంగా అని "పదమ్మా! ఈ పిచ్చి కుక్కతో మనకేమిటి ?" అన్నాడు శ్రీకాంత్.

ఆ మాట వింటూ రుద్రుడిలా మండి పోతూ "ఏమిట్రా కూశావు! మేం కుక్కలమా ?" అంటూ కాలరు పట్టు కొని ఈ లెంపా ఆ లెంపా వాయించాడు పూర్ణానందం.

అది చూసి భగ్గున మండిపడింది పద్మావతి.

ప్రెసిడెంట్ చేతిలోంచి విసురుగా కొడుకుని విడిపించి "అనవసరంగా వాడిని కొట్టావు. ఆ ఫలితం నువ్వు అనుభవించక పోవు" అంటూ పిల్లాడి నెత్తుకుని విసవిసా వెళ్ళిపోయింది.

చుట్టూ గుమిగూడిన వారందరిముందూ అదొక పెద్ద అవమానంగా భావించిన పూర్ణానందం "నా కంటే ముందే నువ్వు అనుభవిస్తావు" అంటూ విసురుగా గదిలోకి వెళ్ళిపోయాడు.

అదంతా చిలవలు పలవలతో సగం మందికి చాటించింది కామేశ్వరి. దాంతో రకరకాల వ్యాఖ్యానాలు బయలుదేరాయి.

"దీనిదుంపతెగ! ఏదో పెద్దవాడు ఓ దెబ్బవేస్తే ఏం పోయింది పిల్లాడికి! దానికి ప్రెసిడెంటుగారిని పట్టుకుని మాటా మాటా అటుందా? అని కొందరు.

"పోయేకాలం వచ్చింది దానికి! ఏదో ఇంత తిండి పెట్టి ఓ కంట చూస్తుంటే ఇలా ఎదురుతిరిగింది! ఏం బాగుపడ తుంది?" అంటూ మరికొందరు వ్యాఖ్యా నించారు.

మొత్తంమీద పూరంతా పూర్ణానందాన్నే సమర్థించారుగాని పద్మావతిని ఓదార్చినవారు

సానుభూతిగా మాట్లాడినవారు ఎవరూ లేక పోయారు.

పూర్ణానందం నైచ్యం తెలిసిన పంతులు ఇదంతా పూర్ణానందం తప్పేనని గ్రహించినా అతనికి చెప్పడానికి, పద్మని సమర్థించ డానికి దమ్ములు లేవు.

మనసులో దుష్టబుద్ధి కలగకుండానే వుండాలిగాని కలిగితే ఇంక చెప్పనక్కర్లేదు. అందునా పెత్తందారులైతే ఆ పట్టిన పగ నోరూవాయిలేని పేదలైతే అందునా అబల అయితే వేరే చెప్పాల్సినదేమీలేదు. మర్నాడు పనిలోకి రాలేదు పద్మావతి. ఇంక రాదని గ్రహించి మరింత మండిపోయాడు పూర్ణా నందం కామేశ్వరీలు.

ఈపూట్లో ఇక్కడ ఏపనిచూసుకుంటూ బ్రతకాలా అని చాప మీద పడుకొని ఆలో చిస్తూ కళ్లనీళ్లు పెట్టుకుంటున్న పద్మావతి పాకలోకి వచ్చాడు పూర్ణానందం.

"ఏం! పడుకున్నావు?" అన్నాడు వంకరగా నవ్వుతూ.

"మీరు ఇక్కడికెందుకు వచ్చారు?" అంది లేచి కూర్చుని.

"నిన్ను చూసిపోదామని."

"చూశారుగా! ఇంకవెళ్ళండి."

"పనిలోకి వస్తావా? రావా?"

"రాను — మరొకర్ని చూసుకోండి."

"రాక ఏంతింటావు?" హేళనగా అడిగాడు.

"ఏదో తింటాను. మీ కనవసరం."

"అంతేలే! నువ్వేంచేస్తే ఎవడికి కావాలి? పని చేసుకుంటే ఏంకావాలి? పది మందికి శరీరాన్నమ్ముకుంటే ఏంకావాలి" అని అడిగాడు వ్యంగ్యంగా!

"అంతే! నీకంతకంటే గొప్పఆలోచనలు రావులే!"

పూర్ణానందం వికటంగా నవ్వుతూనే వెళ్ళిపోయాడు.

తెల్లవారే సరికి గుమ్మం ముందు పోలీసులు నిలబడే సరికి కొయ్యబారి పోయింది పద్మావతి. పోలీసుల్ని చూసి ఆవాడకట్టులో జనం సగం మంది పోగయ్యారు ఏమిటేమిటంటూ. ముందు కనిపించక పోయినా వెనక పూర్ణానందం నిలబడేసరికి ఇదేదో తనమీద కక్షగట్టే అని వెంటనే గ్రహించింది పద్మావతి.

"మా యింట్లో మా ఆవిడ చంద్ర హారం కనిపించడంలా: స్నానం చేస్తూ అక్కడే నీళ్ల బకెట్ పక్కన పెట్టి మర్చి పోయిందట. ఇదే ఆ తర్వాత రెండు సార్లు తిరిగింది. పైగా నిన్నట్నించి పని మాను కుంది అనుమానం వచ్చే వచ్చాము." అంటూ పూర్ణానందం బయట వివరిస్తున్నాడు.

"వెతకండి పాక" అన్నాడు యస్. ఐ.

ఆట్టే శ్రమపడకుండానే దీపం పక్క చిన్న గిన్నెలో కనిపించింది హారం. అదిరాత్రి ప్రెసిడెంట్ కావాలని తన యింటికి వచ్చి నేరుగా అందులో వదిలాడని వెంటనే గ్రహించింది పద్మావతి.

"అయ్యో: అయ్యో: అదేం పోయే కాలం. తిన్న ఇంటికి వాసాలు లెక్క పెట్టి నట్టు కామేశ్వరమ్మ చంద్రహారం ఎత్తు కొస్తావా?" అంటూ ఒక్కొక్కరే బుగ్గ నొక్కుకున్నారు అమ్మలక్కలు.

"ఊ: వస్తువు దొరికిందిగా: అరెస్టు చేయండి" గంభీరంగా అన్నాడు యస్. ఐ.

తల్లికి అరదండాలు తగిలిస్తుంటే తమెని పట్టుకుని బావురుమని ఏడ్చాడు శ్రీకాంత్: కన్నబిడ్డని, ప్రస్తుత తన పరిస్థితిని తలచుకుని ఒక్కసారే ఏడ్చింది పద్మావతి. ఆదుఃఖాగ్ని కీలల మధ్య తీవంగా చూసింది పద్మావతి పూర్ణానందం వంక. నీళ్ళు కారుతున్న కళ్ళకి మసకగా కనిపిస్తున్నా ఆ చూపు మాత్రం మహాగ్ని కణంలా వుంది. ఆ చూపుకే గనక శక్తి వుంటే పూర్ణానందం అక్కడికక్కడే మాడి మసి అయ్యేవాడు. పాపం ఆ నిర్భాగ్యురాలికి ఆశక్తి లేదు కనుక నిక్షేపంలా వున్నాడు ప్రెసిడెంటు.

"పాతిక కాసుల బంగారం" అంటూ అమాయకత్వం వెలిబుచ్చుతున్నాడు.

"దాన్ని ఇంట్లో మనిషిలా చూశామండీ: విశ్వాసఘాతకురాలు. ఇంతపని చేసింది." అంటూ అందరి సానుభూతీ పొందుతుంటే భగభగా మండిపోయింది పద్మావతి మనసు. తల్లిమీద దొంగతనం కట్టడం చూసేసరికి శ్రీకాంత్ చిన్నారి మనసు కుతకుతా వుడికి పోయింది.

కాని ఆ నిస్సహాయులిద్దరూ ఏం చేయగలరు! చెప్పినా వినేదెవరు! విని అర్థం చేసుకునే ఓపిక ఎవడికుంది? ఎవడి మట్టుకు వాడికే భయం. ప్రెసిడెంటుగారికి వ్యతిరేకంగా మాట్లాడితే ఏం కొంప అంటుకుంటుందోనని ప్రతివాళ్ళకీ హడలే!


పద్మావతిని జీప్‌లో ఎక్కించారు. శ్రీకాంత్ తల్లికోసం చేసే ఆర్తనాదం వింటూ చెమ్మగిల్లిన కళ్ళని తుడుచుకుంటూ దూరంగా నిలబడ్డాడు పంతులు.

"రారా! వెధవ! ఏందుకేడుస్తావు! మా యింట్లో వుండు" అంటూ చేయి పట్టుకుని లాగాడు పూర్ణానందం.

"రాను, రాను" అంటూ గింజుకున్నాడు శ్రీకాంత్.

"ఆ తల్లికున్న పొగరులో ఏడికిప్పుడే సగం వుంది. ఇంక వీడేం పైకి వస్తాడు?" అంటూ కొందరు ఆగ్రహించారు.

"మరే! ఏదో వాడి తల్లి దొంగ అయినా తన యింట్లో దొంగతనం చేసినా మనసులో



ధర్మపథం

స్వభావపరివర్తన

మానవుల స్వభావం వివిధ రీతులుగా ఉంటుంది. ఒకరు అనుకూలంగా ఉంటే మరొకరు ప్రతికూలంగా ఉంటారు. ఒకరు మెత్తని స్వభావంతో ఉంటే మరొకరి హృదయం కఠినంగా ఉంటుంది. ఒకే కుటుంబంలోనే విభిన్న స్వభావాలు కానవస్తాయి. భార్యాభర్తల్లోనే వ్యత్యాసం కానవస్తుంది. భార్యను గాఢంగా ప్రేమించేభర్త ఉంటే భార్య అతనికి అనుకూలంగా ఉండదు. భార్య వింతో అనుకూలంగా ఉన్నా భర్త ప్రవర్తన విపరీతంగా ఉంటుంది. ఇది చాలాచోట్ల కానవస్తుంది.

సంసార శకటం సరిగా నడవాలంటే భార్యాభర్తలిద్దరూ సరిసమానంగా నడిచి దానిని ఈడ్చుకొని పోవాలి. ఒకరుముందుకూ, మరొకరు వెనకకూ లాగకూడదు. వృషభాలు సమానంగా నడవాలనే ఉద్దేశంతోనే బండి కాడి వాటి మెడలపై బంధించబడ తుంది. వివాహ సమయంలో కాడిని పెండ్లితంతులో ప్రవేశ పెట్టడంలో ఉద్దేశం యిదే.! భార్యలేక పోతే కొన్ని విహిత కృత్యాలు చెయ్యడానికి అర్హతలేదని ధర్మశాస్త్రవేత్తలు నిర్ణయించారు

భార్య ప్రతికూలంగా ఉన్నా, ఆమెధూర్త స్వభావాన్ని మార్చడానికి ప్రయత్నించాలిగాని, విడిచి పెట్టడం భావ్యంకాదు. దీనికి ఉదాహరణలు మన పురాణాల్లో లభిస్తాయి.

సుశర్మ అనే బ్రాహ్మణుని భార్య కురూపిణి స్వభావం దూర్తం. అతని కోరికకు వ్యతిరేకంగానే ప్రవర్తించేది. అతడు గొప్ప మంత్రవేత్త. అతనివల్ల రక్షస్సులకు చాలా హింస కలిగేది ఆ బ్రాహ్మణుని భార్యను అపహరిస్తే, అతని మంత్ర పటుత్వం తగ్గిపోయి తమకు బాధలు తప్పుతాయని ఒక రాక్షసుడు ఆమెను అపహరించి ఒక అడవిలో పడవేసినాడు. భార్య లేనందున అతని మంత్రశక్తి తగ్గిపోయింది. తమ రాజుని ప్రార్థించి, అతనిమూలంగా ఆ విప్రుడు తిరిగి తన భార్యను సంపాదించుకున్నాడు ఆమె ప్రవర్తనను సహించి, తిరిగి సంపాదించినందున — ఆమె స్వభావంలో మార్పు కలిగింది. ఇందులో అతని మంత్ర శక్తికూడా పనిచేసింది. ఆ బ్రాహ్మణుడు ఉపేక్షిస్తే భార్యభర్తలిద్దరికీ చిక్కే! వారి జీవితం ఎలా ఉండేదో!

ఇలాగే — ఉత్తానపాదుని పుత్రుడు ఉత్తముడు తన భార్యాపై గాఢానురాగంతో ఉన్నా, ఆమె భర్తమాట వినేదికాదు. అతనికి విసుగెత్తి చివరకు ఆమెను అడవిలో విడిచి పెట్టాడు. ఒకప్పుడారాజు అడవికి వెళ్ళినప్పుడు—అక్కడ ఒక ఆశ్రమంలోఉన్న త్రికాలజ్ఞముని ఇతనిని గౌరవంతో చూచినా అర్ఘ్యం ఇవ్వలేదు. ఇతడు చాలా చిన్నబుచ్చుకొన్నాడు. ఆ ముని త్రికాలజ్ఞుడు కాబట్టి రాజుభార్యను పరిత్యజించినట్లు గ్రహించాడు. తన్ను అనాదరించిన సంగతి ప్రశ్నింపగా ఆ ముని, భార్యను విడిచిన వానికి అర్ఘ్యం గ్రహించే అర్హతలేదన్నాడు. ఆమె స్వభావాన్ని మార్చడానికి యత్నించాలిగాని విడువకూడదన్నాడు. రాజు యత్నించి, ఆమెను తెప్పించి, మనఃపరివర్తన కల్గించి అర్హతను సంపాదించాడు.

— బులుసు వెంకటరమణయ్య

ప్రెసిడెంట్ గారి అబ్బాయి

పెట్టుకొక్క పాపం పుణ్యాత్ముడు కనుక పిల్లాడిని చేరదీస్తున్నాడు. ఛీ! అష్ట దరిద్రుడు వీడి బుద్ధులన్నీ ఇలా తగలడ్డాయి కనక తండ్రెవడో తెలియకుండా పోయాడు" అంటూ మరికొందరు దుమ్మెత్తి పోసారు.

ఇవన్నీ శ్రీకాంత్ లేత మనసులో హత్తుకుపోయాయి పూర్తిగా!

రాను రానంటున్న పిల్లాడిని బలవంతంగా ప్రెసిడెంటు గారింటికి తోలారు. పూర్ణానందం అంతకంటే ఇదిగా బరబరా ఈడ్చుకునే పోయాడు శ్రీకాంత్‌ని.

"ఎందుకీ వెధవ?" అని అడిగింది కామేశ్వరి మండిపడ తూ

"ఏదోపోనీద్దూ! తినిపారేసిన ఎంగిలి పడేసినా చాలు." అన్నాడు పూర్ణానందం విసురుగా.

ఆ మాట స్పష్టంగా విన్న శ్రీకాంత్ హృదయం భగ్నమంది.

శ్రీకాంత్ అంటే స్వతహాగా కళ్ళల్లో నిప్పుల పోసుకునే కామేశ్వరి మిగిలిన విషయాల్లో భర్త మాట చచ్చినా వినక పోయినా ఈ విషయంలో మటుకు అక్షరాలా పతివ్రతాపతలి అయిపోయింది.

అలాగే నాలుగు మెతుకులు కొడుకు వదిలేసింది పడేస్తే "నాకు అక్కరేదు" అంటూ ఆకు నెట్టిపారేశాడు శ్రీకాంత్.

అది చూసి ఈడ్చి ఓ దెబ్బ వేసింది కామేశ్వరి.

"ఎందుకమ్మా! పెట్టేదానిని కాస్త మంచి అన్నం పెట్టరాదా?" అని అన్నాడు రామకృష్ణ.

"నీకెందుకు నువ్వు నోరుమూసుకు -పోరా అవతలికి!" అంటూ కసిరింది కొడుకుని.

"వాడు పనివాడు. పెదవెధవ. వాడలాగే తినాలిగాని నువ్వు ఈవతలికి రాబాబూ" అంటూ లాక్కుపోతున్న వాళ్ళని చూసి కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు శ్రీకాంత్.

అతనొక్కడూ దొడ్లో గొడ్లపాక దగ్గర కూర్చుని తల్లిని తలచుకుని వెక్కి వెక్కి ఏడ్చాడు. కడుపులో ఆకలి మండిపోతోంది. తన తల్లి వుంటే తను నాడినా తనకి మాత్రం కడుపునిండా పెట్టేది. అమ్మ దొంగతనం చేయదు. చేయలేదు. చేయకుండానే అబద్ధం ఆడి జైలుకి పంపారు." అనుకుంటూ ఎంతోసేపు కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు. లోపల ప్రెసిడెంటుగారింటిలోంచి ఆఏడే కొత్తగా పెట్టుకున్న రేడియోలోంచి "నమోనమో బాపూ మాకు న్యాయ..." అంటూ పాట వినిపిస్తోంది లీలగా. అవన్నీ ఆ లేతమనసుకుపట్టలేదు. అలాసాయంత్రం నాలుగింటి వరకూ కూర్చున్నాక ఓ నిద్ర తీసి లేచిన కామేశ్వరి "ఒరేయ్ కాంత్ గాడా! జాజిపూలు కోసుకురారా" అంటూ పళ్లెం ఇచ్చింది.

మౌనంగా కోసి పెట్టాడు. "ఆ గేదలకి చిట్టు, తవుడు కలిపి నీళ్ళు పెట్టు" అంటూ మళ్ళీ పురమాయించింది.

"నాలుగు కట్టెపుల్లలు పేళ్ళు విరిచి అక్కడ పెట్టు."

ఇలా ఏదో ఒక పని చెప్పి చేయించుకుంటూనే వుంది. కాని కాంత్ మనసు మాత్రం మండిపోతూన్న సంగతి గమనించ లేదు. అన్నంలేదు బడికి వెళ్ళలేదు. ఇంక ఇక్కడ ఉండలేను." అని అనుకున్నాడు. బాగాచీకటి పడింది. లోపల తన తెలివికి తనే

దించుకుంటూ భోజనం చేస్తున్నాడు పూర్ణానందం.

ఇంకజరగబోయే కార్యక్రమం తనకి తెలుసు కనుక ఎవరికీ చెప్పకుండా పంతులు ఇంటికి వచ్చేశాడు శ్రీకాంత్!

"మేస్టారు! నేనా యింట్లో వుండలేనండీ." అంటూ బావురుమని ఏడ్చాడు అయన రెండు కాళ్ళూ పట్టుకుని.

పంతులు హృదయం కరిగిపోయింది. అసలు అన్యాయంగా పద్మావతి జైలుకు వెడుతుంటేనే ఆయన మనసు బాధగా ఆక్రోశించింది నిస్సహాయంగా చూడటం మినహా మరేమీ చేయలేక పోయాడు. పూర్ణానందం ఎంత దుష్టుడో అప్పుడు తనకి తెలిసినంత బాగా ఆ వూళ్ళో ఎవరికీ తెలియదు. తెలిసివుంటే పద్మావతి అరెస్టు జరిగివుండేది కాదు. ప్రతి వారూ పద్మావతిని ఆడిపోసుకుంటుంటే బలం అతని వైపు వుందని తెలిసి, తన కుటుంబం సంగతి గుర్తుంచుకుని నోరెత్తలేక పోయినా అంతరాత్మ అనేది ఒకటి వుంది. అది నీతి, నిజాయితీలు, ధర్మ పరిరక్షణ అంటూ హెచ్చరిస్తూ వుంటుంది. అధర్మం అని ఏ మూలనించో ఆక్రోశించే మనసుకు జవాబు చెప్పుకోగలగాలి. ఏదన్నా ఒక్క ఉపకారమైనా తను చేయగలిగితే కొంత వరకూ తనకి మనశ్శాంతి. లోపల భార్యా బిడ్డలు భోజనాలు చేస్తుంటే "మాట్లాడవద్ద"ని సంజ్ఞ చేసి "బస్‌దగ్గర వుండు" అని గొణిగి అతన్ని పంపేసి, లోపలికి వెళ్ళి "నేను పని మీద బెజవాడ వెడుతున్నాను. మళ్ళీ రెండు రోజుల్లో వస్తాను. ఎవరన్నా వచ్చి అడిగితే జ్వరం తగిలి లేవలేదు అని బయట వాళ్ళని బయటనించే పంపేయి. మరీ ఎవరన్నా చూస్తామంటే పెద్దాసుపత్రిలో చూపించుకోవడానికి బెజవాడ వెళ్ళానని చెప్పు." అంటూ దణ్ణెం మీద పంచె, చొక్కా, పంచెలో కుక్కుకుని భార్యకో అయిదురూపాయలిచ్చి తన జేబులో ఓ పాతిక వుంచుకుని బయటకి వచ్చాడు.

ఆ వీధిలో కరెంటు లేదు. అలాంటివన్నీ ప్రెసిడెంటుగారి వీధుల వరకే పరిమితం. అదీ ఒకందుకు మేలే అనుకుంటూ తలకి కండువాకట్టుకొని చక చకా బస్ దగ్గరకు వచ్చాడు. అప్పుడే విజయవాడ వెళ్లే లాస్టు బస్ బయలుదేరుతోంది. చటుక్కున ఎక్కేశారు ఇద్దరూ. బస్ ఊరు పొలిమేర దాటిన తర్వాత మనసు కుదుటపడింది పంతులికి.

5

అరెస్టయి జైల్లోకి నెట్టబడిన పద్మావతి హృదయఘోష వర్ణించలేనిది. తనబిడ్డ ఏమయ్యాడు ఎలావున్నాడు! వాడి భవిష్యత్తేమిటి? తల్లి దొంగ అని ముద్ర వేస్తే వాడి జీవితం ఎన్ని కడగండ్లపాలవుతుంది!

భగవాన్! ఎందుకు నా కిలాంటి పరీక్ష కల్పించావు. అసలే పేదదాన్ని. ఏ అండదండలూ లేక ఒంటరి బ్రతుకు ఈడుస్తున్న నాకు ఇలాంటి అభాండాలు ప్రసాదించావే! ఇలా అమాయకుల జీవితాలతో బడబానలాన్ని సృష్టించడమే నీ వినోదమా? అదే నిజమైతే నిన్ను మించిన కఠినచిత్తుడు మరి వుండరు. నువ్వేదో కరుణా సముద్రుడివి, దయాంతరంగుడవనీ అనే మాటలన్నీ అబద్ధమే! నీ లీలలన్నీ చూపించడానికి మేమే కనిపించామా?" అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది. ఆ కన్నీళ్ళ మధ్య తన కుటుంబమంతా గుర్తు వచ్చింది.

ప్రతి మనిషి ధర్మార్థ కామ మోక్షాలన్నింటినీ జీవితంలో సమంగా అనుభవించాలి. మొదటి మూడూ మనిషి మనుగడలో పూర్తిగా లభిస్తే మనస్సు పరిపక్వం చెంది పరిపూర్ణుడై మోక్షంతో పరలోక గమనానికి అర్హుడవుతాడు. ఇందులో మొదటివి పూర్తిగా కొట్టిపారేసి ఏదో మోక్షం కోసం తాపత్రయపడటం విజ్ఞతకిందకి రాదు. పైగా అది మూర్ఖత్వానికి దారితీస్తుంది.

సరిగ్గా అలాంటి కోవలోకి చెందినవాడే తన తండ్రి కృష్ణశర్మ. నియోగి బ్రాహ్మణ వంశంలో పుట్టాడు తన తండ్రి ఆ రోజుల్లో అతను ఏడో ఏట గాయత్రి మంత్రాన్ని తండ్రి ఉపనయనంతో ఉపదేశించినది అత్యంత నిష్ఠగా చేయ సాగాడు.

కొడుకు భక్తి తత్పరతకి తండ్రి ఉబ్బిపోయాడు. సాక్షాత్తు ప్రహ్లాదుడే తన కడుపున పుట్టాడని చెప్పుకునేవాడు.

సంస్కృతం నేర్పించాడు. జ్యోతిశ్శాస్త్రం నేర్చుకున్నాడు. విద్యలో అఖండుడనిపించుకున్నా అతనికి ధనంమీదకి మనసుపుట్టక తన తెలివి అంతా తలపులు చేరవేసుకని దేవుని పటం ముందు కూర్చుని మంత్రజపానికే వినియోగించ సాగాడు "ఇరవై ఏళ్ళు వచ్చాయి పెళ్ళి చేయండి" అందితల్లి.

"వద్దు" అన్నాడు కృష్ణశర్మ

"నాకు ఒక్కగానొక్క బిడ్డవి. మన వంశం పెరగద్దా!" అంటూ భోరున ఏడ్చింది కామాక్షమ్మ.

తల్లి కన్నీటికి కరిగిపోయి పెళ్ళికి ఒప్పుకున్నాడు కష్ణశర్మ. ఆ ప్పైనెల్లోనే అనసూయ నిచ్చి పెళ్ళి చేశారు.

అప్పటికి అనసూయ వయస్సు పన్నెండేళ్ళు. పెళ్ళయిన ఏడాదికి పెద్ద మనిషయింది.

అరిసెల బంతి, అట్ల బంతి అన్నీ ఘనంగా చేసి శోభన ముహూర్తం పెట్టుకుని ఇంటికి వచ్చారు.

గదిలోకి వెళ్ళడం, భార్యతో కలవడం, ఈ కాముకత్వం అంతా పాపంకిందే పరిగణించుకున్నాడు కృష్ణశర్మ.

అంచేత వద్దని, ఆర్భాటాలు ఏవీ చేయద్దని తల్లిని హెచ్చరించినా "పెళ్ళి చేసుకొన్నదెందుకు? పిల్లలకోసం కాదా! వాళ్ళులేకపోతే మన ఇంటిపేరు నిలిచేదెలా!" అంటూ బలవంతంగానే అమ్మాయితో బాటు అబ్బాయిని కూడా నెట్టారు గదిలోకి.

"నేను చేసేపూజలేమిటి? ఈ పన్నేమిటి?" అనుకున్నాడు భార్య వీపుద చెయ్యివేసి.

కాని వయసు చేసే అల్లరి ఏమూలో కలిగినట్టుంది. కాసేపు అవి అన్నీ అవతలకి నెట్టి భార్యని దగ్గరకు తీసుకున్నాడు.

తెల్లారి దీపారాధన చేస్తూ "రాత్రి స్త్రీ సాంగత్యంలో పడిపోయానేం ఖర్మ?" అంటూ, నానా బాధాపడ్డాడు.

చివరకి మహర్షులు కూడా భార్యలతో సంగమించి ఒకరిద్దరు బిడ్డల్ని కన్నారని గుర్తు చేసుకుని "తనుకూడా ఒక బిడ్డకి తండ్రి అయ్యేవరకూ భార్యతో గడిపి ఆ తర్వాత విసర్జిస్తే సరిపోతుంది." అని నిర్ణయించుకుని ధైర్యం తెచ్చుకున్నాడు.

మరి ఆరు నెలలకల్లా అనసూయ గర్భవతి అయింది. అంతా సంతోషించారు. అందరికంటే ఎక్కువగా కృష్ణశర్మ ఆనందించాడు.

(ఇంకా వుంది)



గణపతిరావు నిద్రలేచాడు అంటే లేవ్వడూ లేవడా... పడుకునే వుంటాడా.. ఏదైనా జబ్బు అతన్ని పీడించి పిప్పిచేస్తోందా? లాంటి సందేహాలు తమ తమ తలలెత్తుతున్నాయి. కానీ అవేమీ కావు. రోజూకంటే పెందలాడే లేవడం, పిల్లి ముఖం చూడడం గుండెదడ పట్టుకోవడానికి కారణం. ఇదివరకిలాగే ఎన్నోసార్లు పిల్లి ముఖం చూసి ఆ రోజు రోజంతా నానా అవస్థా పడ్డాడు 'ఏదో ఒక వెధవపని జరగకుండా వుండదా రోజున' అనేది అతని నమ్మకం

పిల్లి 'మ్యావ్' అని గణపతిరావుని వింతో ముద్దుగ పిలిచింది. అంత ఆప్యాయంగా తనని పిలిచిందెవరబ్బా అని సంతోషంతో రగ్గు తొలగించి చూస్తే పిల్లి ప్రత్యక్షం. ఇక యిప్పుడుంటుంది దీని మహాత్మ్యం... 'ఎంత విషమ పరిస్థితి కల్పించావ్ భగవాన్' అనుకున్నాడు.

వంట గదిలోంచి రాజ్యం విసుగు బులెట్‌లా దూసుకొచ్చి గణపతి చెవికి తాకింది అదే— ''కాఫీ ఎన్నిసార్లు వెచ్చబెట్టాలో...'' అనడం.

ఇంకా అలాగే కాసేపు పడుకనే వుంటే యింట్లో కురుక్షేత్ర సంగ్రామం సంభవించవచ్చునని పిల్లిద్వారా తెలుసుకున్నాడైన గణపతిరావు చటుక్కునలేచి, అంత టూత్ పేస్ట్ ముద్ద అలా సున్నుండలా నోట్లో వేసుకుని బ్రష్షుని కాసేపు నోట్లోనే 'క్యాబరే' చేయించాడు

ట్రాజెడీ కింగ్ పోజులో కాఫీ త్రాగుతున్న గణపతిరావుతో రాజ్యం—

''ఏమండీ మన పెద్ద వెధవ పక్కలో ఇంకా మూత్రం చేస్తున్నాడండీ''

గణపతిరావు నుదుటి మీద ముడత లేర్పడ్డాయి.

''చిన్నాడికి పచ్చ విరోచనాలేమోనని అనుమానంగా వుందండి నిన్నవెళ్ళి మందు తెమ్మంటే తేలేదు కదా'' సాధింపు గణపతిరావుని బాధిస్తోంది.

''వెధవది కాఫీ త్రాగేటప్పుడే చెప్పాలా. అసలు నీకు బుద్ధుందేంటి నేను అక్కడ క్యూలో నిలబడి మందులే తేవాలా...యిటు ఆఫీసుకి టైముకే తగలడనా... ఏం చేయమంటావే... నువ్వు ఆ మాత్రం తీసుకురాలేవు. వీలాగో వంటయ్యాక చేసేదేముంది. ఈ ప్రక్కావిడతోటి, ఆ ప్రక్కా



ఉపయోగించుటకు ముందు ★ ఉపయోగించిన తర్వాత ★ ఉపయోగించుటకు ముందు

అనారోగ్యులు అభాగ్యులు

మీకు విశాలమైన ఛాతీ, దృఢమైన శరీరం మంచి తూనిక గలదా? లేకుంటే వెంటనే 'జీవన్‌టోన్' ఉపయోగించుట మంచిది. మీరు ఒక పౌండు జీవన్‌టోన్ కొన్నారంటే మీ శరీరం దృఢమై, తూనిక అధిక మగుటకు మేము గ్యారంటీ ఇవ్వగలము.

ఆరోగ్యమే భాగ్యము

నిజమే ఆరోగ్యమే భాగ్యము. ఆరోగ్యం బాగా వున్నట్లయితే డబ్బును సంపాదించడం అసాధ్యమేమీ కాదు! లేకుంటే.... జీవన్‌టోన్ సాధారణమైన వ్యక్తులకు వచ్చే వ్యాధులను ఇట్టే బాగుచేయగలదు. మీరు మీ వయసుకన్న అధిక వయసుగలవారిలా గోచరిస్తున్నారా? అలాగైతే వెంటనే ఉపయోగించడం ప్రారంభించండి 'జీవన్‌టోన్'. మీరు తగినంత ఆరోగ్యం, దృఢకాయం, తూనిక సమకూరిన వెంటనే జీవన్‌టోన్ ఉపయోగించుట ఆపుచేయాలి. కాగా దేహానికి బలం సమకూర్చడానికి, తూనిక అధికరించడానికి జీవన్‌టోన్‌లో కొన్ని విశేషమైన మూలికలను చేర్చబడి యున్నవి. కాని ఇందులో జంతువుల క్రొవ్వు చేర్చబడి యుండలేదు.

స్పెషల్ జీవన్‌టోన్ పెద్ద శీసాలు అన్నిచోట్ల సులభంగా లభించగలవు. (వ్యాయామం అవసరంలేదు.) ఒకవేళ ఇంతకుముందు అలవాటు వున్నట్లయితే కొనసాగించవచ్చు. వెల : **454** గ్రాములు (1 పౌండు రు. **18/-**)

సెల్‌బాయిల్ మరియు సెల్ఫో పౌడర్ : వయసుకు వచ్చినవారికి మాత్రమే వెల : రు. **24-00** (ఉభయులకు)

స్కిన్ పీక్సు : మొటిమలను తొలగించి మీ ముఖమును సుందరముగా తేజోవంతముగా నుంచును. వెల : రు. **20-00**

క్రింది చోట్లయందు లభించగలవు :

వరంగల్ : ఆయుర్వేద రసాయనశాల జె. పి ఎన్ రోడ్డు ఆయుర్వేద మెడిసిన్ ఆయుర్వేదఇన్‌గ్రిడియన్స్, ఎస్ వి. రోడ్డు. మచిలీపట్నం : ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజెన్సీస్, తెనాలి : గుడివాడ హనుమంతరావు & సన్స్. హైదరాబాద్ : సంపత్ & కం., పంజగుట్ట, సైరాం మెడికల్స్, కోటి, బ్యాంక్ రోడ్డు, వసంత్ మెడికల్‌స్టోర్స్, 4 4-293, బ్యాంక్‌రోడ్డు, మహేశ్ మెడికల్‌హాల్ క్లాక్ టవర్ ఎదుట, విష్ణు మెడికల్ హాల్, గుల్జార్‌హౌస్. ఇచ్ఛాపురం : జనతా మెడికల్‌స్టోర్స్ పర్లాకిమిడి : సి ధర్మనారాయణమూర్తి & సన్స్. కాశీబుగ్గ : తంగుడు నారాయణమూర్తి. టెక్కలి టి. ఎస్ ఎన్. మూర్తి. పార్వతీపురం : పద్మిని మెడికల్ స్టోర్స్. పాలకొండ : సూర్య డ్రగ్ హౌస్. శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ అండ్ సన్స్, పాలకొండ స్ట్రీట్ విజయనగరం : ఘట్టుల లింగప్రసాదరావ్ మెయిన్‌రోడ్డు. విశాఖపట్నం : నీలమ్ & కం., ఎ.వి ఎన్. కాలేజి రోడ్డు, డా జె ఎ. శాస్త్రి, సూర్యాబాగ్ జంక్షన్. రాజమండ్రి. ఈశ్వరదాస్ & కం., జైహింద్ బిల్డింగ్. గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, జిన్నా టవర్ సమీపం శ్రీ సత్యనారాయణ ఏజెన్సీస్. కాకినాడ : లక్ష్మీనారాయణ కంపెనీ. విజయవాడ : శ్రీ ధనలక్ష్మి మెడికల్‌స్టోర్స్, సూర్యా మెడికల్ స్టోర్స్, పార్కురోడ్డు అనకాపల్లి : కాసుమంచి అప్పలరాజు. మదనపల్లె : హయగ్రీవ షాప్, 10-75 నెహ్రూ స్ట్రీట్. నెల్లూరు : కె. ఎస్. రావ్ & సన్స్, ట్రంక్‌రోడ్డు సూర్యాపేట : కమర్షియల్ సూర్య నివాస్— 2 టవున్ పోలీస్‌స్టేషన్ ఎదుట సికిందరాబాద్ : జ్యోతిమెడికల్‌హాల్ 28. ఎమ్. జి. రోడ్డు, డి. జె. ఏకబ్ & కంపెనీ, సుభాష్‌రోడ్డు. జమ్మలమడుగు, శారదాస్టోర్స్, 3106 రాష్ట్రపతిరోడ్డు. కావలి : డా. మల్లేశ్వరరావ్, ఆర్.ఎమ్.పి మెసర్స్ మగుణ ఆయుర్వేద ఆలయం. రాపల్లె : రామకృష్ణ మెడికల్ అండ్ జనరల్ ఏజెన్సీస్, రైల్‌పేట తాడేపల్లిగూడెం : కల్యాణరామ ఆయుర్వేద వైద్యశాల, మామిడివారి స్ట్రీట్, పోవర్ బ్రిడ్జి సమీపం. కందుకూరు : సుబశెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్స్. తిరుపతి : తారిగొండ మెడికల్స్, 247-బి, సరోజినిరోడ్డు. అనంతపురం : డి. సోమనాథశాస్త్రి, మునిసిపల్‌కులోని. రామచంద్రపురం : రూపా మెడికల్‌స్టోర్స్, మునిసిపల్ మార్కెట్టు, సుభాష్ రోడ్డు. అవంతపురం : కో—ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీ లిడ్, రైల్వేస్టేషన్ సమీపం. పులివెందుల : శ్యామల మెడికల్ స్టోర్స్, మెయిన్‌బజార్. హిందూపురం : కె. ఆర్ భాస్కరయ్య & సన్స్, మెయిన్ బజార్. బాలాజీ మెడికల్ సెంటర్, మెయిన్‌బజార్. ఆదోని : కమలాపూర్ గోవిందశెట్టి, ఆర్. ఎమ్. సి. కమలాపూర్ నాగయ్యశెట్టి & సన్స్, కొత్తగూడెం : నరేంద్రుల శంకరయ్య & సన్స్ ధర్మవరం : శ్రీ వంజుండేశ్వర మెడికల్‌స్టోర్స్, మెయిన్‌బజార్. గుంతకల్లు : గోపాల్ మెడికల్‌స్టోర్స్. జంగారెడ్డిగూడెం : జీడి వెంకటరావ్. రాయదుర్గం : శ్రీ లక్ష్మీవెంకటేశ్ మెడికల్‌స్టోర్స్ తాడిపత్రి : కృష్ణ మెడికల్స్, మెయిన్‌రోడ్డు. గోరంట్ల : వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, హిందుపురం పోస్ట్. కర్నూలు . శ్రీ రామకృష్ణ మెడికల్‌హాల్, 52/19 బాస్టియన్‌రోడ్డు. గుత్తి : డి. ఆర్ రాజశెట్టి & సన్స్, మెయిన్ బజార్. పామిడి : ఎస్. సి. చిన్నప్పశెట్టి. కడప-1 : శ్రీ సాయిరామ్ ఆయుర్వేదిక్ మెడికల్స్, 13/348 మనిరావ్ స్ట్రీట్. గిద్దలూరు : ఎమ్ సాంబయ్యశాస్త్రి అండ్ సన్స్. అన్ని మెడికల్‌స్టోర్స్ అండ్ బుక్ సెల్లర్స్

అత్యధిక విక్రయందార్లు : మెసర్స్. బాలాజి కెమికల్ వర్క్స్, ఎ. పి. ఐ. ఇ. 5 నం రోడ్డు, బాలనగర్, హైదరాబాద్—37 ఫోన్ : 269490

పైపేర్కొనబడిన తయారీలు మీ వూరియందు లభించనట్లయితే దయచేసి రు 5 00 మాకు పంపిన మీకు వి. పి పి ద్వారా పంపగలము.

మెసర్స్ : జీవన్‌టోన్ ప్రోడక్ట్స్, 17/1. కెంగల్ బిడ్డి రోడు అలసూరు బెంగుళూరు 560 018

వారఫలం

6 4 1979 శుక్రవారం మొదలు
12 4 1979 గురువారం వరకు

మేషం:– స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృషభం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. పెద్దవారి సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదాపడతాయి. ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు — దైవకార్యాలు నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం: ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కర్కటకం. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాసవస్తువులు కొంటారు.

సింహం:– మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. శ్రమ కలుగుతుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య: మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

తుల: అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

వృశ్చికం: వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి

ధనుస్సు: ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. ఆందోళనకు గురికాగలరు. వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — అనవసరమైన వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖర్లో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు ప్రయాస కలుగుతుంది.

కుంభం: మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. రావలసిన డబ్బు అందుతుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం.— నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. పోటీవారితో వాదప్రతివాదాలు తగవు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు – కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

—మహేష్

ఇంతోటి కబురు చెప్పడమేనా ఈ వేళ వాడికి కొనిపెట్టి మందు తెచ్చుకో''

రాజ్యం ముఖం మాడిపోయింది ముందు రోజున చేసిన పేగోణీలా.

''అవును నేనేం చదువుకోలేదనేగా...'' అంటూ ఆగిపోయిన సాధింపుకు కంటి మ్యాటీ యిచ్చింది.

'అసలివన్నీ మామూలే కానీ ఈ రోజు యింత పెండలాడే స్టార్ట్ కావడానికి కారణం గణపతిరావు పిల్లిముఖం చూడడం.

వినాయకుడు అంటే గణపతి, వాహనం ఎలుక ఆయనకెంతో ప్రియమైనది కూడా. ఎలుకకి శత్రువు పిల్లికదా అందుకే నేమో గణపతిరావుకి అది శత్రువై కూర్చుంది

గణపతిరావు స్నానం ముగించి, భోజనానికి కూర్చున్నాడు. ఆఫీసుకని వెళ్ళబోతుండ

మార్జాల మహిమ

''ఏమండోయ్ బుల్లాబ్బి మీద అలిగి యింటికి ఎప్పుడో తిరిగి తిరిగి వస్తారేమో. ఈ రోజే మా తమ్ముడు జగదీష్ వచ్చేది. బొంబాయి నుంచి వస్తున్నట్లు ఉత్తరం వ్రాశాడుగా మరచి యారా యిదివరకెప్పుడో వచ్చాడు యిల్లు గుర్తుందో లేదో మీరు స్టేషనుకెళ్ళి తీసుకు రావాలి'' తమ్ముడు విషయం కనుక సూదిలో దారం ఎక్కించినట్లు చెప్పింది రాజ్యం.

బస్సులేట్టైంది ఫలితంగా ఆఫీసరు చడామడా తిట్టాడు కొట్టలేదుగా. తనూ తిట్టగలడు ఆఫీసరు కంటే ఎక్కువగా. కానీ తను ఆఫీసరు కాదుగా ఆ ఎలిజిబిలిటీ వాళ్ళకే వుంది మరి. అందుకే తిడుతున్నప్పుడు అన్నీ వినేయడం, వంచిన తల ఎత్తకుండానే నవ్వేయడం అలవాటు కానీ ఈ రోజు ''ఏమిటలా నవ్వుతావు. పిచ్చోడిలా. పేకెట్ సీరియస్'' అని గట్టిగా అరిచాడు.

ఎప్పుడూ అనకుండా ఈ రోజు అలా అన్నాడేమిటబ్బా అంటూ పెన్ని నోటికి అనుకుంటూ ఆలోచించేసరికి పిల్లి మెదడులో మెదిలింది.'

ఆఫీసరు గదికి విడాకులిచ్చేసి తన సీటు వైపుకి రాబోతుండగా ఎదురు సీటు టైపిస్ట్ మాలతి కిలకిలమంది.

ఎందుకో తెలియకపోయినా తనూ నవ్వాడు ఆమెతోపాటు. ఆమె నవ్వు ఎక్కువయ్యేసరికి, నవ్వుకి కారణమడిగి పిచ్చితో... లీకైన పెన్ను పెదాలపై చేసిన నీలిరంగు ముద్రల్ని కర్ఛీఫ్‌తో మాయంచేయబోయి

విసలుద్దై టాయిలెట్ రూమ్ వైపుకి నడిచాడు.

రాజ్యం మాట ప్రకారం పర్మిషన్ తీసుకుని బయలుదేరి వచ్చేశాడు.

చీకటిపడింది...ఏనిమిదైంది. తొమ్మిదింటికే జగదీష్ వచ్చేది. అందుకే ఏడింటికల్లా గణపతిరావు కడుపులో నాలుగు మెతుకులు వేసుకోవడం, బయలుదేరేముందు 'మేమూ వస్తాం' అంటూ చుట్టుముట్టిన పిల్లల సైన్యాన్ని విదిలించి, విజయుడై బయటపడేసరికి కొద్దిగా ఆలస్యం అయింది.

జేబులో ముప్పై రూపాయలుంచుకున్నాడు.

బస్సెక్కిన గణపతిరావు టిక్కెట్టు కోసం పదిరూపాయల నోటు యిచ్చాడు కంగారులో చిల్లరడబ్బులు తెచ్చుకోవడం మరిచిపోయి.

"చదువుకున్నవారిలా కనిపిస్తున్నారు. మీరిలా పావలా యివ్వటానికి బదులు పది రూపాయల నోటిస్తే చిల్లరెలాగసార్" గట్టిగా విసుగు ముఖంపెట్టి మరీ అన్నాడు.

గణపతిరావుకి నవ్వుతున్న పిల్లిముఖం కనబడింది.

కండక్టరు అయిదు రూపాయలిచ్చేసి, నాలుగుమ్మిప్పావలా 'డ్యూ' అని టిక్కెట్టు వెనుకవ్రాసి బస్సుదిగేటప్పుడు తీసుకోమన్నాడు.

బస్సుదిగి స్టేషన్‌లోకి నడిచాడు. అటూ–యిటూ తిరిగి 'బాంబేఎక్స్ ప్రెస్' వచ్చిందాని వాళ్ళని వీళ్ళనీ అడిగాడు. అంతా హడావిడిగా వుండటంచేత ఎవ్వరూ పట్టించుకోలేదు.

'ఎంక్వైరీ' అన్న బోర్డు దగ్గర కేడిటే తలుపేసుంది. ఇంతలో రక్కున జ్ఞాపకమొచ్చింది. తను బస్సులో 'డ్యూ' తీసుకోలేదన్న సంగతి. టిక్కెట్టు ముక్క నలిపి ఎక్కడో పడేశాడు. అతడో క్రిందికి చూశాడు. బీడీ ముక్కలు... సిగరెట్ ముక్కలు.

ఒకతను పెద్దమనిషిలా కనిపించాడు గణపతిరావు కంటికి. ఆ పెద్దమనిషి వెనకాల ఓ ఆడమనిషి, ఆమెతోబాటు ఒకతను వడుస్తున్నారు. తండ్రి–కూతురు–అల్లుడూ అయివుంటారని గ్రహించిన గణపతిరావు వారికి దగ్గరగా నడిచాడు.

పైటను నిండుగా కప్పుకుని హిందూ సంప్రదాయాన్ని గుర్తుకుతెస్తున్న ఆవిడతో పెద్దమనిషి "జాగ్రత్త సుశీల ... అదిగో చూడు వెనకాలే ఎవడో వస్తున్నాడు. ఇలాగే వచ్చి నగలు, పర్సులు కొట్టేస్తుంటారు" అని మెల్లిగా అన్నా వినిపించుకున్న గణపతిరావుకి ఒళ్ళు మండిపోయింది. 'ఇదంతా పిల్లిశకునం కాకపోతే మరేమిటి' అనుకున్నాడు.

వాచీ చూసుకున్నాడు పదయింది. విసిగెత్తిన గణపతిరావు బయటకొచ్చాడు. రెండడుగులు వేశాడు. ఇంతలో ఓ వ్యక్తి–పొడుగ్గావున్నాడు, నీలంచొక్కా వేసుకున్నాడు, కళ్ళెరగా వుండటం, గడ్డం మీసాలు కలిపేసుండడం ప్రత్యేకలక్షణాలు... ఇకపోతే అతగాడి చేతిలో ఏర్–బ్యాగ్‌లాంటిదేదో వుంది. ఓ సారి గణపతిరావుకేసి చూశాడు. అంతే పెద్దవాళ్ళకు చెప్పకుండా 'విడల్స్పిక్చర్' కెళ్ళిన కుర్రాడికి కలిగే దానికంటే ఎక్కువ భయమే వేసింది.

అలాగే ముందుకు నడిచిన గణపతిరావు వెనక్కి తిరిగాడు. వాడలాగే చూడడం అప్పుడే తనకు పుట్టిన కోపానికి కారణమైంది. అంతేకాదు కొంపదీసి వాడు తనని అమ్మాయనుకోవడం లేదుకదా– ఇది గణపతి బుర్రలోని సందేహం.

మళ్ళీచూశాడు... క్షణాల్లో మార్పుంది కానీ ఆ భారీవిగ్రహపు చూపుల్లో ఏ మాత్రం తేడాలేదు.

ఈ వేళ ప్రొద్దుట్నుంచీ అన్నీ తన తలతిప్పే సంఘటనలే. ఖర్మకాలి వీడు నాలుగుతికి జేబులో పాతిక వూడగొట్టడు కదా అనుకుని ఆటోస్టాండు వైపునడిచి, "ఖైరతాబాద్ వస్తావా" అనడిగితే 'అయిదు రూపాలు ఎక్స్ట్రా' అని తాళరెత్తాడు ఆటోవాడు. వూడిపోయిన గుండె పెట్టుకుని యివతలకి వచ్చేశాడు.

బస్టాండుకు నడిచాడు...అతనూ వెనకే వస్తున్నాడు.

క్షణక్షణానికి గణపతిరావులో కలుగుతున్న 'భయం' రోజురోజుకీ పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలా వుంది.

బస్టాండులో నిలబడ్డ తనలాంటివాళ్ళే ఒకడ్ని 'బస్సు వచ్చిందా' అని అడిగితే 'లాస్ట్‌బస్ లెవన్ థర్టీకి ఒకటుంది' అన్నాడు తూలుతు. అంటే తనింకా అలా అక్కడ గంట నుంచోవాలి...

జేబులో మావగారు పెట్టిన పర్సుంది... అందులో పాతిక వుంది ... చేతికి అప్పుడూ అప్పుడూ తిరిగే వాచీ వుంది.

నెమ్మదిగా అడుగులేస్తూ వింత వింతగా చూస్తూ అనుసరిస్తూనే వున్నాడు ఆ లంబు.

వాడ్నిసారి చూడగానే గణపతిరావు ముఖం తనింట్లో ఏప్పుడూ తోమని తిల్లు యిత్తడి చెంబులా తయారయింది.

అక్కడ నిలబడడం ఆరోగ్యానికి కూడా అంతమంచిది కాదని వడివడిగా అడుగు లేశాడు.

పాతబస్తీ. సన్నిమండి ప్రాంతాల్లోమొన్న మొన్నటిదాకా జరిగిన అల్లర్లు మరెన్నో విధాలుగా ఆలోచించడానికి కారణమవుతున్నాయి.

'రవీంద్ర భారతి' దాకా వచ్చేశాడు. ఎలాగ అంటే వెనక్కి చూడకుండా అటు–

ఆశాజీవి

—డాక్టర్ దాశరథి

ప్రతి మామిడి పూయదు
ప్రతి కోయిలా కూయదు
ప్రతి లేఖిని వ్రాయదు
అయినా వస్తుంది నవ వర్షం|

నాకు కావలసింది నవవర్షం
నేను కోరుకునేది జన హర్షం
నాకు ఉత్తేజం కలిగించేది భవిష్యం
అందుకే వర్తమానాన్ని ఆదరిస్తాను

సుగంధ వాయువులు కావ్యాల్లో!
దుర్గంధ పవనాలు పట్నాల్లో?
ప్రణయాలు భావకవుల హృదయాల్లో!
ప్రణయాలు ప్రపంచప్రజల పయనాల్లో

నేను చేదు వేపపువ్వు మ్రింగగలను
నేటి విషమయ ప్రపంచంలో ఉండగలను
ఇదంతా ఇష్టంవుండి కాదు సుమా!
భవిష్యత్తు బాగుంటుందని నమ్మగలను

మార్జాల మహిమ

యిటూ, కార్లూ అవీ వెళుతున్నాయి. గానీ తనలా నడిచిమాత్రం యివ్వరూ వెళ్ళటం లేదు.

వెనక్కి చూశాడు...

ఈ సారీ ఆ లంబు వచ్చాడు.

అంతే గణపతిరావుగుండె, అస్తమానం వూడే తన పసుపుచొక్కా గుండీలా వూడి పట్టయింది.

ఏందుకావచ్చు... ?

"చుట్టుప్రక్కలెవరూ లేరు. యిక నీ పని క్లోజ్" అనా. ముందుకంటే నడకలో వేగం హెచ్చింది.

"అమ్మా. వీడు పెద్ద ప్లాన్‌లోనే వున్నాడు. యిలాగే యింటిదాకావచ్చి యిల్లు మొత్తం వూడ్చేయాలన్నది ప్లానేమో" అనుకుని ఓ పథకం ఆలోచించాడు.

ఇంచుమించు యింటిని సమీపించినా, చటుక్కున వేరే సందులోకి తిరిగిపోయాడు.

ఇప్పుడు వాడు వెనక రావటంలేదు.

తానేసిన ప్లాన్‌కి తనే ఏంతో సంతోషించాడు.

పావుగంట పేపు ఆ సందులోనే కుక్కలరుస్తున్నా తచ్చాడి యింటికెళ్ళాడు.

లైటింకా వెలుగుతూనే వుంది. ఇంట్లో రాజ్యమింకా పడుకోలేనట్టుంది. అపును మరి తమ్ముడొస్తున్నాడని వుండదు... అనుకుని తలుపు తట్టాడు. గడియలేకుండా దగ్గరగా వేసినట్టుంది. తల పొచ్చేసింది.

"ఏవరో వచ్చినట్టున్నారు" ఏవరిదో మగగొంతు.


ఇదేమిటి తనులేని సమయంలో తన భార్య... ప్రక్కింటి కాలేజీ క్లర్కు రాదు చంద్రమా ? ఎదురింటి రాజారావా, ఎందుకంటే ఏప్పుడూ తన భార్యకేసి అదోలా చూస్తుంటాడు... ఛఛ. అనుమానం రాకూడదు. వాళ్ళలాంటివాళ్ళయితే మాత్రం తన భార్య అలాంటిది కాదు.

గణపతిరావుకి గుండె కొట్టుకోవడం క్షణమాగింది. వాడే ... యిక్కడి కొచ్చాడేమిటి...? అనుకుంటుండగానే.

"వీడేనండీ జగదీషు బావగారు చాలా ముందేవచ్చేసిండట మీరెక్కడెక్కడ తిరిగారో ఏమిటో" అసలు సంగతింకా తెలియలేనట్టుంది రాజ్యంకి.

గణపతిరావే బావని ఏప్పుడో చూసిన గుర్తుండి అడుగుదామని దగ్గరకొస్తుంటే అతను దొంగనుకుని భయపడి పరిగెత్తడం, ఇంతకుముందు చాలా కాలం క్రితం వచ్చి వుండడంతో అక్కడిదాకా వచ్చేసరికి యిల్లు తెలిగ్గా కనుక్కొగలిగాడు.

'పిల్లి మహత్యమే కదా యిదంతా' అని మనసులో అనుకుని గణపతిరావు లోపలికెళ్ళి కూజాలో మంచినీళ్ళు త్రాగాడు.




(గత సంచిక తరువాయి)
ఎఱుకురాజు నెత్తికి కత్తి తాకి వెంటనే అదృశ్య మైనది. . అంత అర్జునుడు రెచ్చిపోయి ముష్టి యుద్ధము నకు తలపడెను
2-49 263
ముష్టియుద్ధము చేయు సమయమున మెలకువలా లంఘించి ఎఱుకురాజు అర్జునుని తన బాహువులతో బంధించి గట్టిగా పీడించి స్పృహ తప్పునట్లు చేసి క్రిందపడద్రోసెను
అంత, ఎఱుకురాజుగ వచ్చిన ఈశ్వరుడు నిజరూపంబున నిల్చి
అర్జునా! లెమ్ము క్షత్రియులలో నీయట్టి శౌర్యధైర్య వంతులు లేరు నీ తపః శాస్త్ర గుణంబులకు మెచ్చితిని నీకోర్కె సఫలంబగును
శ్రీకంఠ లోకేశ లోకోద్భవ స్థాన సంహార కారీ మురారి ప్రియా చంద్రధారీ త్రిలోకైక నాథా నమస్తే నమస్తే నమః
2-50 264
అర్జునా! నీవు పూర్వజన్మంబున నరుండను దేవర్షివి. నారాయణునితో బదరీ వనంబున అనేక వత్సరములు తపంబు చేసిన మహావీర్యవంతుడవు
ఇవిగో, నీ అక్షయ శరధులు, గాండీవమును పూర్వజన్మము నందునూ ఇవి నీవే. నామాయ చే అదృశ్యమైనవి . నీకు ఇష్టమైన వరము కోరుకొనుము ఇచ్చెదను
మహాదేవా! ఏ అస్త్రమును అభిమంత్రించి ప్రయోగించిన వెంటనే అనేక శత సహస్ర సంఖ్యల శూలంబులును విషపు మొనలు గల శరంబులును పుట్టి సర్వసంహారము జరుగు నందురో అట్టి పాశుపతాస్త్రమును ప్రసాదింపుడు
అర్జునా! ఇదిగో ఆ మహాస్త్రము దీని నల్పులపై ప్రయోగించిన జగత్ సంహారము చేయగలదు జాగ్రత్త
2 51 265
అర్జునుని అభీష్టము నెరవేర్చి ఈశ్వరుడు అంతర్హితుడయ్యెను
2-52 266
అంతలో ఇంద్ర, యమ, వరుణ కుబేరాదులు వచ్చి పరమేశ్వర సాక్షాత్కారమును పొందిన అర్జునుని అభినందించి, వారుణ పాశ , దండ , కుబేరాస్త్రములు ప్రసాదించిరి అర్జునుడు వారిని పేరు పేరున ప్రస్తుతించి ప్రీతి పాత్రుడయ్యెను. . .
[ఇంకా వుంది]

జీవిత మాధుర్యం



సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

అటువైపే కమలాదేవి, నందనరావు మాట్లాడుతున్నారు వాసంతి అతిథుల భోజనం సంగతి చెప్పడానికి వంటగదివైపు వెళ్ళింది

"చక్కని జంట—ఈడూ జోడూ బాగుంది!" అని మెల్లగా పైకి అంది కమలాదేవి.

"అందుకే చెల్లెమ్మా మరి ఆలస్యం చేయక ఈ వైశాఖంలో పెండ్లి చేసేద్దాం నువ్వు 'ఊ' అను అన్ని ఏర్పాట్లూ నేను చేసేస్తాను"

"అదికాదు అన్నయ్యా—నాకు మనస్ఫూర్తిగా ఇష్టమే అబ్బాయే ఏవో సాకులు చెప్తూ కాలయాపన చేస్తున్నాడు వాడి మనస్సు తెల్సుకోవాలిగా"

"ఇంకా తెల్సుకుందికి ఏముంది చెల్లెమ్మా చూస్తున్నావుగా వాళ్ళ అనుబంధం"

"ఈకాలం పిల్లలే అంత చిన్నప్పటినుండి కలిసిమెలిసి వున్నవాళ్ళు గనుక ఆ చనువుండొచ్చు మనస్సులెలా వున్నాయో తెల్సుకోడం మంచిది అన్నయ్యా నీకు తెల్సుగా — వాడంటే నాకు ప్రాణాలు వాడికి ఏవిధంగా బాధ కల్గినా నేను సహించలేను నాకు అరుణ కోడలైతే కలిగే సంతోషం ఇంకెవ్వరు ఈ ఇంటికి వచ్చినా వుండదు ఇది నా మనస్సులోని మాట"

"అలా అన్నావు నాకు మరే చింతా లేదు అంతా సక్రమంగా అయినట్లే చెల్లెమ్మా! నువ్వు మరి త్వరగా వినోద్‌కి కళ్ళెం వెయ్యకపోతే మళ్ళీ పరుగెత్తిపోగలడు — జాగ్రత్త!"

"లేదు అన్నయ్యా — ఇప్పుడే వచ్చేడు కదా, ఆ ప్రస్తావన వెంటనే తేక ఓ పదిహేనురోజుల తరువాత నేనే అడుగుతాను"

"కమలమ్మా — నేను అలా ఫ్యాక్టరీ దగ్గరకు వెళ్లివస్తా"

"అన్నయ్యా భోజనానికి వచ్చేయిసుమా"

"సరే — అలాగే వస్తానమ్మా"

మేడమిద వినోద్ గదిలో అరుణ ఉత్సాహంగా ఏవేవో కబుర్లు చెప్పుకుపోతూంది వినోద్ చిరునవ్వుతో వింటున్నాడు.

"బావా నువ్వు లేవుగాని గత నెల ది హెవన్ హోటల్‌లో మిసెస్ దేవకి ఇచ్చిన పార్టీకి వెళ్ళేం — డాన్స్ కమ్ డిన్నర్ అఫ్‌కోర్సు నాతో అశోక్ వచ్చాడనుకో, గాని అశోక్ నీలా చురుగ్గా డాన్సు చెయ్యలేదు స్టెప్స్ స్లోగా వేస్తాడు చేసేదిలేక ఏదో మేనేజి చేసేను పార్టీలో ఓ చిన్న గమ్మత్తు జరిగింది మిసెస్ అరుంధతి కాస్త ఎక్కువ పెగ్గులు స్కాచ్ పుచ్చుకుంది ఆమె చూపు కాస్త బ్లర్ అయింది కరుణాకరంతో డాన్సు చేస్తూ అతడు తన భర్త అనుకుని, 'డార్లింగు నాథ్,' అని కరుణాకరాన్ని ముద్దుపెట్టుకుంది అందరి ముందర కరుణాకరంకు మూర్ఛ వచ్చినంత పనైంది అరుంధతి భర్తను 'మిస్టర్ లోకనాథం! కమ్ అండ్ సేవ్‌మి ప్లీజ్' అని గావుకేక పెట్టేడు అందరం తెగనవ్వుకున్నాం ఆ సమయంలో హాలు చివర్న మిస్ పంకజవల్లితో సరదాగా డాన్సు చేస్తున్న లోకనాథం గతుక్కుమని, గబగబా వచ్చి అరుంధతిని మెల్లగా కరుణాకారం నుండి విడిపించి ఆమెకు నచ్చజెప్పి మెల్లగా డైనింగు హాలులోకి తీసుకునివెళ్ళేడు నేను సుధాకర్‌తోను, కాశీనాథంతోను డాన్సు చేసేను, కాని అశోక్ ముఖం యెందుకో వాడిపోయేది. నన్ను మొనాపలైజు చేద్దామనుకుంటాడు ఎప్పుడూ — వాట్ ఈజ్ రాంగ్ విత్ హిమ్?"

"అశోక్‌నే అడగలేకపోయేవూ?"

"అడిగేననుకో — అడుగుతే, 'కన్‌సల్ట్ యువర్ హార్ట్' అన్నాడు ఏడ్వకేటు కదూ — ఎప్పుడూ కన్సల్టేషనే," అని ఫకాలున నవ్వింది

"పోని నీ హృదయాన్నే అడుగుతే ఆ సందేహం నివృత్తవునేమో"

"అడిగినా అశోక్ గురించి సమాధానం దొరకదు"

"దెన్ పూర్ ఫెలో!"

"బావా! ఆ మధ్యన మన క్లబ్బులో మిస్ హైద్రాబాదు బ్యూటీ కాంటెస్ట్ జరిగింది ఒక్క అందమే కాకుండా వేషధారణకు ప్రాధాన్యం ఇచ్చేరు నేను అయిదు పాయింట్లు తక్కువ వచ్చి సెకండు వచ్చేను. ముత్యాల వర్తకుడు భానోజీరావ్ గారి కుమార్తె ఊర్మిళ ఫస్ట్ ప్రెయిజు కొట్టేసింది నా ఉద్దేశమేమంటే కొంత రిగ్గింగ్ జరిగింది నువ్వుండి ఉంటే నేనే ఫస్టు వచ్చి ఉందును"

"దానికేంలేగాని ఊర్మిళ కూడ నోటెడ్ బ్యూటీయేకదా!"

"కాని బావా ఆమెకు పాయింట్ తక్కువ మగవాళ్ళ కళ్ళకు అంగసౌష్టవముంటే చాలు, మిగతా వివరాల్ని పట్టించుకోరు"

'పోనీలే, బెటర్ లక్ నెక్స్ట్ టైమ్"

"బావా! నువ్వొచ్చావని అందరికీ తరువాత ఫోను చేసి చెప్పేస్తా మన ఫ్రెండ్సంతా యెంతో సంతోషిస్తారు నువ్వొచ్చిన సందర్భంగా రేపు మా ఇంట్లో మంచి పార్టీ ఇస్తాను! నీకు సమ్మతమేగా?"

"రేపు కాదుగానీ తరువాత ఎప్పుడేనా వీలుని చూసుకుని ఇద్దువుగాని"

"సరే బై ది బై — మీ ఆనందనిలయం విశేషాలేమిటి? నీ లేటెస్టు క్రేజి ఎవరు?"

"నాకు ఏ క్రేజీ లేదు."

"చెప్పకోయ్ బావా — ఈ మరదలు దగ్గరా నీ కోతలు నువ్వు నన్ను పెండ్లి చేసుకుని నువ్వెంత జల్సాగా తిరిగినా నేను ఏమనుకోనులే — బట్ ఓన్లీ ఫ్లర్టేషన్సు ఎలౌడు ఎటాచ్‌మెంట్సు పనికిరావు తెలిసిందా! ఇప్పుడు చెప్పు — ఎవరా అమ్మాయి?"

"నిజం చెప్పమన్నావా?"

"నిజంకాక మరొకటుందేమిటి?"

"అయితే విను — ఆనందనిలయం అన్నది ఓ పెద్ద పాత ఇల్లు ఆ ఇంట్లోనివారు చాలా గౌరవనీయమైన కుటుంబీకులు. ఆ ఇంటిచుట్టు

జరిగిన కధ - 10 బ్రతికిచెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మహత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది వాళ్లను ఆదుకొనటానికి తోటను కౌలుకు తీసుకొని కొన్నాళ్ళు అక్కడే వుండాలనుకుంటాడు వినోదమూర్తి లోగడ ఆస్తిలో తన వాటా తీసుకొని దుర్వ్యసనాలకు లోనై, సినీతార తిలోత్తమ వ్యామోహంలో పడతాడు భూషణం తమ్ముడు చక్రవర్తి ఆస్తి అంతా హరించగా భార్య నిరాదరణతో కృశించి మరణిస్తాడు వ్యాపారంలో కలిసిరాక భూషణం అప్పులపాలవుతాడు కౌలుకి తీసుకున్న స్థలంలో కొంతమేర కూరగాయలకు కేటాయించి, మిగిలిన స్థలంలో పౌల్ట్రీ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తూంటాడు వినోదమూర్తి 'విశాలా వెజిటబుల్ ఫారం', 'సుకుమార్ ఇండస్ట్రీస్'ల ప్రారంభోత్సవ సన్నాహాలతోపాటు, వినోదమూర్తి, లావణ్యల మధ్య ప్రేమ వికసిస్తూంటుంది వారి ప్రేమ ఏ విధంగా పరిణమిస్తుందోనని భూషణం దంపతులు ఆందోళన చెందుతారు ఇరువురి కుటుంబ విషయాలూ పరస్పరం తెలుసుకున్న అనంతరం వినోద్ లావణ్యను పెండ్లి చేసుకుంటానని మాట యిస్తాడు ఈలోగా ఇంటినుండి వచ్చిన ఉత్తరాలను అందుకుంటాడు లోగడ ఇచ్చిన అప్పును తనద్వారా వసూలుచేయ ప్రయత్నించిన మదన్‌లాల్‌ను అతను మందలిస్తాడు అప్పు తీర్చి తనఖా దస్తావేజులు తీసుకొని, మేనమామ కూతురు అరుణ వ్రాసిన ఉత్తరం చూచిన లావణ్య తనని నిందించగా వినోద్ తన యింటికి వెళ్ళిపోతాడు

పెద్ద తోట, స్థలం ఉంది ఆ ఊరు చిన్నదైనా వ్యాపారానికి ప్రశస్తి పొందింది అందుచేత అక్కడ ఓ ఇండస్ట్రీ పెడ్తే బాగుంటుందని అక్కడ ఓ ఎన్సైన్ ఫౌండ్రి పెట్టేను ఆ తోటలో మరోప్రక్క ఓ వెజిటబుల్ ఫారమ్ పెట్టేను''

''ఏమిటి! పేరుపొందిన ఇండస్ట్రియలిస్టు వినోదమూర్తి వెజిటబుల్ ఫారమ్ పెట్టడమా! మిరపకాయలు కూడ ఎండిస్తావా?'' అని విరగబడి నవ్వడం మొదలెట్టింది ఇప్పుడా విషయం తలచుకుంటే వినోద్‌కి నవ్వు ఆగలేదు

''అదేమో అప్పటికి అలా బుద్ధిపుట్టింది — గాని అరుణా అందులో మంచి లాభాలున్నాయి తెలుసా ఇదంతా ఆ కుటుంబ యజమాని, నేను కలసి చేసిన వెంచెర్ తరువాత...''

''ఆ! అసలు కథ అంటే ఇంటర్వెల్ తరువాత కథకు రా, మైడియర్ బావా!''

''ఆ ఇంట్లో ఆరుగురు సభ్యులున్నారు ఇంటి యజమాని రాజభూషణం, అతని భార్య విశాలాక్షి, పెద్దకూతురు లావణ్య, పెద్దకొడుకు సుకుమార్, చిన్నకూతురు వనజ, చిన్నకొడుకు గోపీ వాళ్ళందరు నన్నెంతో గౌరవంతో, ప్రేమతో చూసుకునేవారు''

''ఎంత మాట! ఇంత చక్కనివాడు, డబ్బున్నవాడు అన్నిటికిమించి మంచివాడు వెన్నలాంటి మనసున్నవాడు, ఎక్కని ఆడపిల్లను చూస్తే కరగిపోయేవాడు దొరికితే ఇంక కావల్సిందేముంది — ప్రేమకాక''

''ఛీ ఛీ! నేనలాంటివాడ్నికాను అరుణా!''

''అదేమిటి బావా! హఠాత్తుగా నీలో ఈ మార్పేమిటి! శ్రీరాముడిలా నువ్వు పరస్త్రీలను, కన్యలను కన్నెత్తి చూడకపోతే లూసీ, రోజీ, కౌసెకి, రీనాబోస్ ఎట్సెట్రా, ఎట్సెట్రా, ఈ అరుణాదేవి మేమంతా ఏమయిపోవాలి చెప్పు? నిన్నింతగా మార్చేసిన ఆ లావణ్య ఎవరో చెప్పు? పెండ్లయిందా — వయస్సెంత? అదర్ పెర్టినెంటు డీటెయిల్సు చెప్పు''

''నీవన్నీ అపోహలు నన్నెవరూ మార్చలేదు, మార్చలేరు అందరితో సరదాగా మన సొసయిటీ, స్టేటస్ ఒప్పినంతమేరకు స్వేచ్ఛగా తిరిగి ఆడి పాడినంత మాత్రాన, నన్నో రేక్‌గా సృష్టించకు''

''ఐనో — ఐనో — అంత బాధపడిపోకు కృష్ణభగవానుడా! నాకు తెల్సు నీ లీలనన్నిటినీ ఆధ్యాత్మికంగా అర్థంచేసుకోవాలి నాకా అవుసరం వుంది గనుకనే నేనలాగ అర్థంచేసుకుంటాగాని, తమరు మిగతా సీరియల్‌ని శలవివ్వండి''

''సరే—పెద్దమ్మాయి వయస్సు ఇరవైమూడు సంవత్సరాలు, చిన్నమ్మాయి పదిహేను, సుకుమార్ ఇరవైఒకటి, గోపీకి పదకొండు ఇవి వాళ్ళ వయస్సు వివరాలు వాళ్ళెవ్వరికి పెండ్లి కాలేదు లావణ్య ఇంటర్ పాసయింది, ఇంట్లో చదివి ప్రయివేటుగా బి ఎ పరీక్షకు వెళ్దామనుకొంటూంది సుకుమార్ బి కామ్ పాసయేడు లావణ్య అందంగానే వుంటుంది — అంతే కథ,'' అని వినోద్ నవ్వేసేడు

కాని అంత చిలిపి అరుణ తీక్షణంగ వినోద్ ముఖంలోకి చూస్తూంది వినోద్ గుండెలో ఏదో దడ పుట్టింది కొంపతీసి అరుణ తనను మనస్ఫూర్తిగా ప్రేమించడంలేదుకదా! ఏదో సరదాగా ఆడి, పాడి జల్సాగా గడిపే మనిషను కున్నాడు ఇన్నాళ్ళూ ఇంతకుముందు తను ఎందరో అమ్మాయిలతో డాన్సు చేసినా, ఫ్లర్ట్ చేసినా పట్టించుకోని అరుణ హృదయాంతరాళంలో తనయందు ప్రగాఢమైన మమకారం కల్గిందా?

వినోద్ తన మనస్సులోని కలవరాన్ని కప్పిపుచ్చడానికి ఓసారి తేలికగా నవ్వేసి — ''ఏమిటి మరదలా అంత నిశితంగా చూస్తున్నావు పోలీసు వాడు దొంగను చూసినట్లుగా,'' అని అడిగేడు

''కరెక్టుగా చెప్పేవు — అంతేనా కథ, ఇంకా ఏమైనా సశేషం యుండిపోయిందా? మళ్ళీ ఎప్పుడు ఆనందనిలయంకు వెళ్తావు?''

''నేను వెళ్ళవల్సిన అవుసరంలేదు అక్కడ పనులు వాళ్ళే చూసుకుంటారు,'' అని గంభీరంగా చెప్పేడు అలా అంటున్నప్పుడు అతడి ముఖంలో చిరుకోపం అరుణ గమనించింది తేలికగా ఊపిరి తీసుకుంది





"నీకోటి నాకోటి" ఫోటో శివన్నారాయణ

"నిజం! అయామ్ వెరీ హేపీ టు హియర్ ఇట్," అని అరుణ యిసుపంటి సంతోష స్థితికి వచ్చింది

ఇంతలో చాలా తొందరగా కాస్త బొద్దుగా వున్న ఓ ఎక్కని యువకుడు ఆ గదిలోకి వచ్చేడు

"అరుణా! అదిగో మన అశోక్ వచ్చేడు"

"హలో వినోద్! ఎప్పుడు రావడం, కులాసాయేనా, ఏమిటి విశేషాలు? ఇన్నాళ్ళుండి పోయేవేమి? హలో అరుణా! నువ్వెప్పుడొచ్చావు?" అని అంత తొందరగా వినోద్ చేతిని, అరుణ చేతిని అందుకొని షేక్‌హేండిచ్చి ఎదురుగావున్న సోఫాలో కూర్చున్నాడు

వినోద్‌గాని, అరుణగాని అశోక్ ప్రశ్నలకు జవాబివ్వలేదు అశోక్ చాలా మంచివాడు, ఎరడ మనిషి కాస్త అమాయకుడులా వుంటాడుగాని చాలా నిశితంగా గమనిస్తాడు, ఆలోచిస్తాడు

"అశోక్! నేను వచ్చేనని నీకెవ్వరు చెప్పేసేరు నేనింకా నీకు ఫోను చేద్దామను కుంటున్నాను."

"ఇందాక మన సమాచార్ వాసంతి ఫోను చేసి చెప్పింది నేను మా అమ్మకు, మా నాన్నను, నా తమ్ముడికి, ఆఖరికి నా రూపాకి చెప్పేసేను వేదాంతిలా ముఖం పెట్టి- 'నాకు తెల్సు ఎప్పటికేనా కొంపకు చేరుతాడని,' అని బౌబౌ మని రూపో తోక ఆడించేడు"

అందరూ కులాసాగా నవ్వుకున్నారు

"అశోక్! ఏమిటి నీమీద అరుణ కంప్లయింటు చేసింది నేను లేనప్పుడు అరుణకు వాడిగార్డుగా వుండమంటే కోర్టు కేసులంటూ ఎప్పుడప్పుడు తప్పించుకుని తిరిగేవాడివట సరైన సంరక్షణ ఇవ్వలేదట, డాన్సు బాగా చెయ్యలేదట"

అశోక్ చాల బాధపడుతున్నట్లు ముఖం పెట్టేడు

జీవిత మాధుర్యం

"ఇది చాలా అన్యాయం! నా పెంపుడుకుక్క కూడా నేను ఈ అరుణాదేవి వెంటపడి తిరిగినట్లు తిరగలేదు. నువ్వు కోరినట్లు ఈవిడను నీడలా వెంటాడేను ఇక సంరక్షణ అంటావా యెలా రక్షించేది చెప్పు ఈ అరుణాదేవి ఇలా నా చేతుల్లో వుండేది ఆహా! అని పరవశించి కళ్ళు మూతలుపడేసరికి నా చేతుల్లోంచి జారిపోయి, ఆ మేజర్ రామమూర్తితోనో, లేక ఆ ఇండస్ట్రియలిస్టు సుధాకర్‌తోనో డాన్సు చేస్తుండేది ఈవిడ్ని అంటిపెట్టుకునివుండడం ఇంపాజిబుల్! నువ్వు లేనప్పుడు ఒక్కసారైనా తెలుగు సినిమాలోలా హెల్పు, హెల్పు అని గావుకేక పెట్టుంటే, అప్పుడు నా చేతిబలం చూపి ఆ మేజర్‌నో, ఆ సుధాకర్‌నో కొట్టేసి ఈ అరుణాదేవిని ఆమె కారులో నా కారు పనిచెయ్యడం లేదు - సంరక్షితమైన స్థలానికి చేర్చివుందును కాని అలా జరగలేదే! కావాలనే ఈ అమ్మాయి ఆ పెద్దపులుల గుహలోకి వెళ్ళేది ఇక డాన్సంటావా నా మెడపట్టుకుని వేలాడుతుంటే ఆ బరువుకు నేనెలా స్టెప్పులేసేది చెప్పు"

"ఛీ! పో — అన్నీ అబద్ధాలే," అని అరుణ అనగానే ముగ్గురూ విరగబడి నవ్వుకున్నారు

"వినోద్ - ఇతడి మాటల్ని నమ్మకు, వట్టి మోసగాడు నాతో డాన్సుకు వచ్చేవాడా, కాని చూపులన్నీ ఆ కౌసెలిమీదో, ఆ జ్యోత్స్నమీదో వుండేవి"

"అరుణా! ఒట్టు నా చూపులన్నీ ఎప్పుడూ నీమీదే," అని అశోక్ చాలా సీరియస్‌గా ముఖం పెట్టేసరికి మళ్ళీ అందరూ పెద్దగా నవ్వుకున్నారు

అప్పుడు ఆ గదిలోకి వాసంతి వచ్చింది

"ఏం వదినా! ఎప్పుడూ మగవాళ్ళ మధ్యన కూర్చుని పగలబడి నవ్వడమేనా లేక నీ తోటి స్త్రీని అయిన నాతో కబుర్లాడడం ఏమైనా వుందా?" అని లేని గంభీరతను నటించి అడిగింది

"అదీ పాయింట్," అన్నాడు అశోక్

"సారీ మేడమ్! నా తప్పు ఒప్పుకుంటున్నాను వాసంతిదేవి! పదండి మీ గదిలో కూర్చుని మన స్త్రీల ముచ్చటలు చెప్పుకుందాం," అని వాసంతి వెంట అరుణ వెళ్ళింది

"ఏం వినోద్ ఇంత హఠాత్తుగా వచ్చేసేవు ఏ ఉత్తరం లేక," అని మామూలు ధోరణిలో అడిగేడు అశోక్

"అక్కడ పనులయిపోయేయి ఇంతలో ఇంటి ఉత్తరంలో అమ్మ త్వరగా వచ్చేయమని మరీ మరీ వ్రాసింది — అందుకే వచ్చేసేను"

అశోక్ ఓ క్షణం శ్రద్ధగా వినోద్ ముఖంలోకి చూసేడు — "అంతేనా?" అన్నాడు వినోద్ నవ్వేసేడు — "నీ లాయరుబుద్ధి పోనిచ్చుకున్నావు కాదు"

"ఏమీ లేకపోతే ఆనందమే — గాని ఏదో అలా అలా వీచిన గాలివార్త ఏమంటే నువ్వక్కడ ఏదో గాలంలో చిక్కుకున్నావని"

'మరెవ్వరు అయ్యుండరు — మన మామయ్య నందనరావుగారే చెప్పుంటారు అది పూర్తిగా గాలివార్త కాదుగాని నేను చిక్కుకోలేదు గాలం వేసింది నేనే — చిక్కింది అనుకున్నాగాని గాలాన్ని కొరికి పారిపోయింది చేప"

"అబ్బా! అయితే ఇదేదో రష్యన్ నవలలా సీరియస్ విషయమే నువ్వు నవ్వుతున్నావుగాని ఇందాకటనుంచి నిన్ను గమనిస్తూనే ఉన్నాను నా జోక్సుకి నీవద్దనుండి సరైన రెస్పాన్సులేదు నువ్వు మామూలు స్థితిలో ఉంటే ఈపాటికి నన్ను, అరుణను ఆడించేవాడివి ఏమా కథ? ఆ ఎదుటి పార్టీ అంటే ఆ అమ్మాయిమీద ఏదైనా బ్రీచ్ ఆఫ్ లవ్ కేసు పడేయమన్నావా చెప్పు"

ఇప్పుడు నిజంగా వినోద్‌కి నవ్వు వచ్చింది

"ఈ విధంగా అయితే నీ ప్రాక్టీసు చాలా ఎక్కువైపోతుంది అరుణ నామీద బ్రీచ్ ఆఫ్ ట్రస్టు నీద్వారా పడేయించేస్తానంటుంది నువ్వేమో ఇప్పుడు ఆ అమ్మాయిమీద మరో బ్రీచ్ కేసు పడేస్తానంటున్నావు నేనూ నీమీద ఓ కేసు పడేద్దామనుకుంటున్నాను"

"ఏమిటది?"

"బ్రీచ్ ఆఫ్ ఫెయిత్ అరుణవెంట తిరగమంటే, అరుణను ప్రేమించడం మొదలెట్టేవా — అరుణని నాకు కాకుండా చేస్తున్నావా?"

ఈసారి నవ్వడం అశోక్ వంతయింది

"నో ఛైస్ — అరుణ ఘటికురాలు నా అనుమానం యేమంటే అరుణ నిన్ను నిజంగానే ప్రేమిస్తుందని అలా జాలీగా గడిపినా ఆమె దృష్టంతా నీమీదే నాకేమీ హోపుందనిఅనుకోను."

"అలా నిరుత్సాహపడిపోకు — స్వయంవరం ఫలితాలు వచ్చేవరకు వేచివుండు"

"మనం దారిమళ్ళి మాట్లాడుతున్నాం — అసలు సంగతి చెప్పు యద్దనపూడివారి సీరియల్‌లా మంచి సస్పెన్సులో వదిలేయకు ఆ అమ్మాయి సంగతి చెప్పు."

[30వ పేజీ చూడండి]



ఆహా! జీవితం పరవశభరితం
ఆంప్రోతో మజా చేయండి
పుష్టికై మీరు కలవరపడ నవసరం లేదు.
ఆంప్రో గ్లూకోజ్ బిస్కట్లు మీకు కావలసినంత
ఉత్సాహాన్నిస్తాయి. పాలు, గోధుమ, పంచదార,
గ్లూకోజ్‌లతో తయారు చేసిన ఆంప్రోలో
శక్తి పుష్టి వున్నాయి.
ampro
ఆంప్రో®
గ్లూకోజ్ బిస్కట్లు
ప్రతి స్నాక్‌లో పరిపూర్ణమైన స్నాక్
ampro® GLUCOSE BISCUITS

జి. వి. జి. పేజీ

** మరపురాని ఉగాది **



'కొత్త అల్లుడు'లో కృష్ణ

శారద

జనవరి ఫస్ట్ ... నసీర్‌హుసేన్ నిర్మించే "జబర్దస్త్" హిందీ సినిమాస్కోప్ చిత్రంలో నటించడానికి బొంబాయికి వెళ్ళినప్పుడు జరిగిన తమాషా ... ఆయన అంతకుమునుపు నిర్మించిన "హమ్ కిసీసే కమ్ నహీన్" చిత్రం తాలూకు గ్రామఫోన్ రికార్డులు విశేషంగా అమ్ముడు పోయినందున ఆ గ్రామఫోన్ కంపెనీవారు ఆయనకు 'గోల్డన్' డిస్క్ బహూకరించే కార్యక్రమానికి నన్నుకూడా ఆహ్వానించారు. ఆ సాయంత్రం వెళ్ళాను. దిలీప్ కుమార్, ఆయన భార్య సైరాభానూతో వచ్చారు ఆహూతులతో ఆ హాలు కిటకిటలాడిపోతోంది. ఒకసారి సైరాభాను తన హేండ్‌బాగ్‌ను ఒక టేబుల్‌మీద వుంచి, ఎవరితోనో మాట్లాడ్డానికి పక్క గదిలోకి వెళ్ళింది. నేనా బాగ్‌ను చూసి దిలీప్‌తో "దిలీప్‌సాబ్, ఆమె ఆ బాగ్‌ను అక్కడలా వదిలేసి వెళ్ళిపోయిందేమిటి?" అన్నాను. "చాలా అజాగ్రత్త మనిషి. ఇలాగే ఎన్నో వస్తువులు పోగొట్టుకుంది," అన్నారాయన. "చిన్న తమాషా చేయనా ?" అంటూ ఆ బాగ్‌ను తీసి, ఆ టేబుల్ సొరుగులోనే దాచాను. కాస్సేపటికి సైరా తిరిగివచ్చేసరికి ఆమె హేండ్‌బాగ్ ఏదని అడిగారు దిలీప్. "అరే! ఏమైంది ?" అంటూ గాభరాగా ఆమె నలువైపులా వెతకసాగింది. చివరికి ఆమె అవస్థ చూడలేక ఆ టేబుల్ సొరుగులోంచి ఆమె బాగ్‌ను తీసిచ్చాను. ఆమె నవ్వుతూ, "యూ నాటీ గర్ల్ ! నన్ను సంవత్సరాది నాడు ఏడ్పిస్తావా ? ఇలాగే నిన్ను సంవత్సరాదినాడే అల్లరిచేస్తాను చూడు !" అంది. "మాకు న్యూ ఇయర్ డే – ఉగాది, మార్చి 28 న. అప్పుడు నేను మద్రాసులో వుంటాను. నన్నెలా అల్లరి చేస్తారు ?" అన్నాను. "ఎలాగంటే – గ్రీటింగ్స్ పంపి," అన్నారామె చిలిపిగా నవ్వుతూ.

రామకృష్ణ

కొంతకాలంగా కాస్త తీరుబడిగా వున్న నాకు ఓ ఉగాది ఉదయం ఎ. వి. ఎం. సంస్థ నుంచి కబురొచ్చింది. వారి "నోము" చిత్రంలో ఆనాడే బుక్ అయ్యాను. ఆ సాయంత్రమే షూటింగ్ కూడా ప్రారంభమైంది. ఆ చిత్రంలో నా నట జీవితంలో కొత్త మలుపు ప్రారంభమైనదనే చెప్పాలి. ఈ ఉగాదినాడు కూడా మరో తమిళ చిత్ర నిర్మాణ సంస్థ – సేలం మాడరన్ థియేటర్స్ వారు తెలుగు, తమిళ్ల భాషల్లో ప్రారంభించే చిత్రంలో నటించబోతున్నాను. ఇటీవలే విడుదలైన వారి తమిళ చిత్రంలో నేనే హీరోని. ఇది కూడా తెలుగులో తయారౌతుంది.



కాంతారావు, గీత

ఇది కాక — సేలం పళనివేల్ ఫిలిమ్స్ వారు తమిళ ఉగాదినాడు ప్రారంభించే "కోడుగళిల్లాద కోలమ్" (గీతల్లేని ముగ్గు), వడపళని పిక్చర్స్ "అగ్నిపరీక్ష" తమిళ చిత్రంలో లత సరసన హీరోగా నటించబోతున్నాను. మొత్తంమీద ప్రతి ఉగాదినాడు ఏదో ఒక కొత్త చిత్రంలో నటిస్తూనేవున్నాను. అందుచేత, 'ఉగాది' అందరికీ పెద్ద పండుగ అయితే, నాకు మరింత పెద్ద పండుగ.

కె. విజయ

ఉగాదినాడు 'భద్రకాళి' చిత్రం షూటింగ్... ఇంటి నుంచి వేపపచ్చడి తయారుచేసుకువెళ్ళి, సెట్‌లో అందరికీ పంచుతున్నాను. హఠాత్తుగా నా చీర కొంగుమీద బల్లి కనిపించి, ఒక్క గావుకేక పెట్టాను. చేతిలోని గిన్నె జారి కిందపడిపోయింది. తీరా చూస్తే, అది ప్లాస్టిక్ బల్లి. దానినలా నా చీరకొంగుకు తగిలించిందెవరో తెలుసాండీ? మురళీమోహన్‌గారు

మురళీమోహన్

కె. విజయనేకాదు; ఆ తర్వాత సెట్‌కు వచ్చిన జయప్రదను కూడా ఆ ప్లాస్టిక్ బల్లితో భయపెట్టాను. అసలా 'భద్రకాళి' చిత్రం హీరో కూడా, హీరోయిన్ పిరికితనాన్ని పోగొట్టేందుకు అలా ప్లాస్టిక్ బల్లిని ఉపయోగిస్తాడన్నమాట. కాని, ఆనాడు జయప్రద ఎంతగా భయపడ్డారంటే— ఆ తర్వాత అరగంట వరకు వెక్కివెక్కి ఏడుస్తూనే వుండిపోయారు.

జయప్రద

ప్లాస్టిక్ బల్లి మాత్రమేనా? ఆ సాయంత్రమే నిజమైన పామును చేతుల్లో పట్టుకొని, అదే చిత్రం షూటింగ్‌లో పాల్గొనవలసివచ్చింది. ఆ పామును భయంతో ఎంత గట్టిగా పట్టుకొని నిలుచున్నానంటే — ఆ షాట్ అయ్యాక దాన్ని విసిరి అవతల పారేశాను. అది ఓ వంక మైకంగా పడిపోయింది. మరోవంక నేను స్పృహతప్పి పడిపోయాను.

చంద్రమోహన్

నా చిన్నప్పుడు ... మా స్వగ్రామంలోకెల్లా ఒకే ఒక వేపచెట్టు మా పెదనాన్నగారింట్లో వుండేది. ఆయన తోటలో వెలగచెట్లు, ఇతర చెట్లు కూడా వుండేవి. చెట్ల నుంచి పూతగాని, కాయలుగాని వాటంతటవి రాలి కింద పడాల్సిందే గాని, ఆయన కోయనిచ్చేవారు కాదు ... ఆరోజు ఉగాది ... పచ్చడికి వేపపువ్వు కావాలి. పెదనాన్ననడిగితే ఇవ్వరు. కుర్రతనంకదా — నేనే వెళ్ళి, ఆయనకు తెలీకుండా వేపచెట్టు ఎక్కి కోద్దామనుకున్నాను. మెల్లగా ఆయనింటికి వెళ్ళాను. ఆయన కనిపించలేదు. గబగబా వేపచెట్టు ఎక్కేశాను. పూతను కోస్తూండగా ఆయన హఠాత్తుగా వచ్చేశారు. నాకు ముచ్చెమటలు పోయసాగాయి. "చెట్టుమీద నువ్వట్రా వెధవా! కిందికి రా నీ తోలు ఒలిపించేస్తా ... దిగు!" అంటూ బెత్తం పుచ్చుకున్నారు. కోపంలో ఆయన దుర్వాసుడు. కిందికి దిగానో — నా ఒళ్ళు హూనమవడం తథ్యం. గజగజ వణికిపోతూ, చెట్టుమీదే వుండిపోయాను. చెట్టు కింద నుంచి ఆయన కూడా కదలలేదు. ఇలా ఇంకా ఎంతసేపు? నాలో ఓపిక నశించిపోతోంది. ఇటు అటు చూశాను. ఆ వేపచెట్టు పక్కనే ఓ వెలగచెట్టు వుంటే — దానిమీదికి దూకాను. ఆయనకూడా ఆ చెట్టు కిందికి చేరుకున్నారు బెత్తంతో. కాని, నేను దూకిన ఆ ఊపుకు ఆ వెలగచెట్టులోంచి ఓ వెలక్కాయ తపీమని ఆయన బట్టతలమీద పడింది. అంతే. ఆయన అలాగే స్పృహతప్పి పడిపోయారు. బ్రతుకుజీవుడా అనుకుంటూ — నేను గబగబా చెట్టు దిగి, చల్లగా మా ఇంటికి జారుకున్నాను. ఆ తర్వాత కొన్ని మాసాలవరకు ఆయనకు కనిపించలేదు. ప్రతి ఉగాదికీ నాకీ విషయం గుర్తుకొచ్చినప్పుడల్లా నాలో నేను నవ్వుకుంటూంటాను.

మాధవి

నాలుగేళ్ళ క్రితం — అంటే, నా 13వ ఏట ఉగాదిని ఎన్నటికీ మరువలేను. ఆరోజు ఉదయం పూజ అయ్యాక మా మమ్మీ నాకు ఉగాది పచ్చడి పెట్టింది. పులుపు, చేదు లేకుండా చాలా తియ్యగా వుంది. ఇంత తియ్యగా వుందేమిటని అడిగాను. బెల్లం కాస్త ఎక్కువ పడిందేమో అంది మమ్మీ. ఆ తియ్యదనానికి తగ్గట్టే ఆ పండుగనాడు ఒక తీపి తీపివార్త — నేను భరతనాట్యం (డిప్లొమా)లో ఫస్ట్‌క్లాస్‌లో పాసయినట్లు! అసలు నాకు క్లాస్ వస్తుందని అనుకోలేదు — అదే సమయానికి స్కూల్ ఎగ్జామినేషన్స్ వుండడంవల్ల. అందుచేత, మమ్మీకి వెంటనే థాంక్స్ చెప్పాను "నువ్వు ఉగాది పచ్చడిలో తీపి ఎక్కువగా వేయడంవల్లనే ఇంతటి శుభవార్త వచ్చింది," అంటూ. కాని, ఇప్పుడు అంత తీపిగా వున్న ఉగాది పచ్చడిని పుచ్చుకోగలనా? ఆర్టిస్టునికదా? నిషిద్ధం! *

హిందీ తారల వివాహాలు

కబీర్ బేడీకి ఫిబ్రవరి 1న సుశాన్ హమ్ఫ్రే అనే అమెరికన్ ఫాషన్ డిజైనర్‌తో లాస్ ఏంజెల్స్ (యు. ఎస్. ఎ.) లో వివాహం జరిగింది.

ఋషికపూర్‌ను వివాహమాడదలచిన నీతుసింగ్ మార్చి 31 నుంచి జూన్ 30 లోగా తను నటిస్తున్న చిత్రాల షూటింగ్‌లను పూర్తిచేయవలసిందిగా నిర్మాతలను కోరింది. ఆ గడువు తర్వాత తాను షూటింగ్‌లకు హాజరు కాలేనని నిక్కచ్చిగా చెప్పేసింది.

రాజేంద్రకుమార్ నిర్మించే "లవ్ స్టోరీ" చిత్రంలో అతని కొడుకు కుమార్‌గౌరవ్ హీరో. గౌరవ్‌కూ, రాజ్‌కపూర్ కనిష్ఠ పుత్రిక రీనాకు త్వరలో పెళ్ళి జరగబోతోంది. గౌరవ్ లోగడ రాజ్‌కపూర్ వద్ద సహాయ దర్శకుడుగా పనిచేశాడు. రాజ్‌కపూర్, రాజేంద్రకుమార్ "సంగం"లో కలిసి నటించిన విషయం పాఠకులకు విదితమే.

[29వ పేజీ చూడండి]

'ఐ లవ్ యూ'లో సువర్ణ



సినిమా వి·



హరిజన్'లో ఒక దృశ్యం

రాయల్ సంస్థలో బ్యూటీ క్వీన్

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత శ్రీ ఏ వి సుబ్బారావును రాయల్ మనిషిగా, రాయల్ మనిషిగా పేర్కొనాలి ఎప్పుడూ నవ్వుముఖంతో స్వాగతం పలకడం ఆయనకు అలవాటు

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌కు ప్రజలలో ఒక ప్రత్యేకస్థానం ఏర్పడడానికి కారణం వుంది అదేమిటంటే – ఆ సంస్థ సంసారపక్షంగా వుండే చిత్రాలను నిర్మించడం అలవాటుగా పెట్టుకుంది

పి ఏ పి నిర్మించిన "మనుషులు మమతలు" చిత్రం తెలుగు తెరకు ఒక బ్యూటీ క్వీన్‌ను పరిచయం చేసింది ఆమె అయిదేండ్ల రాజయోగాన్ని అనుభవించింది

సినిమా రంగం నుంచి ఆమె కొన్నేండ్లు తనకు తానుగా తప్పుకుంది

ఇప్పుడామె రంగుల రంగంలో అడుగుపెట్టింది ఆమె పున ప్రవేశం నిర్మాతలకు ఆనందాన్ని కలిగించింది ప్రస్తుతం ఆమె ఎనిమిది తమిళ చిత్రాలలో కథానాయికగా నటిస్తున్నది

మరో విశేషం ఏమిటంటే తెలుగుతెరకు తనను పరిచయంచేసిన మాతృ సంస్థ (పి ఏ పి)లో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది

తొలి తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ ప్రత్యగాత్మ, ఆమె మొదటి చిత్రానికి నాయకుడుగా పని చేసిన శ్రీ అక్కినేని మళ్లీ నటిస్తున్న ఆమె తెలుగు చిత్రానికి అవే శాఖలను నిర్వహించడం గమనార్హం

ఇంతకీ పున ప్రవేశం చేసిన ఆ బ్యూటీ క్వీన్ ఎవరో తెలిసిందా! కుమారి జయలలిత

'ప్రెసిడెంట్ పేరమ్మ'లో క



కెప్టెన్ కృష్ణతో కవిత విహారయాత్ర

ఎవ్‌మేరీన్లు ... లో ... కెప్టెన్ కృష్ణ"తో కాసేపు హాయిగా చల్లగాలిలో విహరించాలని ఆశపడింది పరువాల చిన్నది కవిత ... బోట్ క్లబ్‌ను, గ్లాస్ హౌస్‌ను వేదికగా ఎంపిక చేసుకుంది తన హృదయేశ్వరుడితో మనసువిప్పి మాట్లాడింది పాట రూపంలో త ప్రేమను వెల్లడించింది కవిత తేతమనస్సును అర్థం చేసుకున్న కృష్ణ ఆమెను ప్రేమ సామ్రాజ్యంలోకి తీసుకెళ్ళారు కృష్ణ, కవితల ఈ విహారయాత్రను నేత్రపర్వంగా సెల్యులాయిడ్‌పై మలచారు దర్శకుడు శ్రీ కె యస్ ఆర్ దాస్, కెమెరామన్ శ్రీ దేవరాజ్

మార్చి షెడ్యూలుతో చిత్రం పూర్తి

మార్చి 1 నుంచి 15 వరకు సముద్ర ప్రాంతంలో ఎవ్‌మేరీన్, షిప్‌లలో జరిగే షెడ్యూలుతో "కెప్టెన్ కృష్ణ" చిత్రం పూర్తవుతుందని నిర్మాత శ్రీ డి రాజశేఖరరెడ్డి చెప్పారు ఘరానా పనులు చేసి పట్టంచేత నేరస్థుడిగా పరిగణింపబడిన "కెప్టెన్ కృష్ణ" ధైర్య సాహసాల్ని, సాహసకృత్యాల్ని అతి చాకచక్యంగా షూట్ చేస్తున్నారు శ్రీ కె యస్ ఆర్ దాస్ మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, నాగభూషణం, ప్రసాద్‌బాబు, సిహెచ్ కృష్ణమూర్తి, ఆనంద మోహన్, సురేష్, రాజేశ్వరీ, ముఖ్య పాత్రలను పోషిస్తున్న "కెప్టెన్ కృష్ణ" వర్ణ చిత్రానికి శ్రీ ముళ్లపూడి కథ, మాటలను, శ్రీ బాలసుబ్రమణ్యం సంగీతాన్ని, శ్రీ దేవరాజ్ కెమెరాను, శ్రీ చలం కళను, శ్రీ వెంకటేశ్వరరావు కూర్పును, శ్రీ బంద్రెడ్డి నరసింహారావు సహకార దర్శకత్వమును, శ్రీ శర్మ ప్రొడక్షన్ను, శ్రీ శ్యామసుందరరావు స్టిల్స్‌ను సమకూరుస్తున్నారు

శేషాలు

కృష్ణ నటనలో కొత్తదనం

"కొత్త కాపురం" చిత్రాన్ని నిర్మించిన శ్రీ వెంకటరత్నం (ప్రసన్నలక్ష్మి పిక్చర్స్) కృష్ణ గారితో "ముత్తయిదువు" వర్ణ చిత్రాన్ని నిర్మించారు

ఇటీవల ఓ రోజున, నిర్మాత వెంకటరత్నం గారు, తమ చిత్రాన్ని ఆత్మీయులకు, సద్విమర్శకులకు చూపించారు

చిత్రం ఆద్యంతం రసవంతంగా, గంభీరంగా, కరుణరసభరితంగా అనిపించేవిధంగా, దర్శకుడు శ్రీ త్రిలోక్‌చందర్ దర్శక కథనం వుంది

హీరోగా కృష్ణ ప్రతి సన్నివేశానికి కొత్త నటనతో జీవం పోశారు గంభీరత మూర్తీభవించిన త్యాగశీలుడుగా, అభ్యుదయవాదిగా కృష్ణ నటన "ముత్తయిదువు" చిత్రానికి హైలైట్ అని చెప్పాలి కథలో టెంపో హాస్యం, శృంగారం, కరుణరసం మొదలైనవి వుండడంవల్లయితేనేమి, త్రిలోక్‌చందర్ ప్రతిభవల్లయితేనేమి 'ముత్తయిదువు' వర్ణ చిత్రం, అందరిని ఆకర్షించగలదు అనిపించింది

టినటుల ప్రౌఢవం

"ముత్తయిదువు" చిత్రంలో జయచిత్ర జయలక్ష్మి, బాలయ్య, రంగనాథ్, నాగభూషణం, రమాప్రభ, జయమాలిని పాత్రోచితంగా నటించారు

వినోదాన్ని శ్రీ పద్మనాభం ఎంతో చక్కగా, జనాన్ని గిలిగింతలుపెట్టే విధంగా పోషించారు

రాబోయే రంగుల చిత్రాలలో ముత్తయిదువు' చిత్రానికి ప్రేక్షకులు ప్రత్యేక స్థానం యివ్వగలరని ఈ కలం నమ్ముతూంది

ఈ వర్ణ చిత్రానికి అప్పలచార్య మాటలను, మహదేవన్ సంగీతాన్ని సమకూర్చారు దర్శకుడు శ్రీ త్రిలోక్‌చందర్‌కు, బ్రహ్మానందరావు (కో-డైరెక్షన్), కృష్ణమోహన్ (అసోషియేట్) ఎంతో సహకరించారు తతిమ్మ సాంకేతిక శాఖలను విశ్వనాథ్ రాయ్, సుంగూరి వెంకటరత్నం, కందస్వామి నిర్వహించారు

"కొత్తకాపురం, ముత్తయిదువు" చిత్రాలను కృష్ణగారితో నిర్మించిన ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ నిర్మాత, తన తదుపరి చిత్రాన్ని కూడా కృష్ణతోనే నిర్మించడానికి నిర్ణయించి ఒక నవల కోసం ప్రయత్నిస్తున్నారు

ముఖ్యపాత్రలలో లక్ష్మీకాంత్

శ్రీ భావనారాయణ నిర్మించిన "కన్నెవయసు"లో చిత్ర నాయకుడుగా శ్రీ లక్ష్మీకాంత్ చక్కగా చేశాడు కొందరికి బాగా చేసినా రావలసినన్ని అవకాశాలు రావేమో, మరి

ఒకతో కాలంకోసం కాచివుంటే ప్రతిభ వున్న వ్యక్తి తప్పక రాణిస్తాడు అలా రాణిస్తున్న నటుడుగా లక్ష్మీకాంత్‌ను పేర్కొనవచ్చు

ప్రస్తుతం లక్ష్మీకాంత్‌కు చేతినిండా పని దొరికింది ఎనిమిది చిత్రాలలో ముఖ్యపాత్రలను పోషిస్తున్నాడు

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి "నరుడా! ఏమి నీ కోరిక", సురేంద్ర ఆర్ట్ పిక్చర్స్ "ఎవడబ్బ సొమ్ము", గోపీకృష్ణ ఇంటర్నేషనల్ వారి "కుక్కకాటుకు చెప్పుదెబ్బ", శారదా చిత్ర వారి "అగ్నిసంస్కారం", నవయుగ చిత్ర మందిర్ వారి "యువతరం", హేమ ఆర్ట్స్ "చెయ్యెత్తి జైకొట్టు" చిత్రాలు గాక గీతా ఆర్ట్స్, సింహపురి ఆర్ట్ క్రియేషన్స్ నిర్మించే చిత్రాలు

శ్రీ లక్ష్మీకాంత్‌కు ఒక మంచి నటుడుకు వలసిన అన్ని అర్హతలు వున్నాయి (ఒక్క హైటు తప్ప) పొట్టివాడు అవడంవల్ల కథానాయకుడుగా పనికిరాకపోవచ్చునేమోగాని ఒక ఉత్తమ పాత్రను పోషించగల నటుడుగా లక్ష్మీకాంత్‌కు అవకాశాలు వస్తూనేవుంటాయి

1979 లో లక్ష్మీకాంత్ సినిమా జీవనం ఆశాజనకంగా, ఆరోగ్యవంతంగా వుండాలని' ఈ కలం ఆశిస్తూంది



'చెయ్యెత్తి జై కొట్టు'లో
కృష్ణంరాజు, జయమాలిని

వి. చలం, రాజబాబు





'ముద్దుల కొడుకు'లో మురళీమోహన్, నాగేశ్వరరావు

సినిమా

కేరళలో అక్కినేనితో యుద్ధం మ్మాయిలు

జగపతి ఆర్ట్ పిక్చర్స్ రంగులలో నిర్మిస్తున్న ''ముద్దుల కొడుకు'' చిత్ర నిర్మాణం... ఫిబ్రవరి షెడ్యూలుతో (ఇన్‌డోర్) పూర్తయినట్టు తెలిసింది.

మార్చి 1 నుంచి పక్షం రోజులు జరిగే కేరళ షెడ్యూలులో, శ్రీ అక్కినేని... జయసుధ, శ్రీ నాగేశ్వరరావు... శ్రీదేవి పాల్గొనే మూడు శృంగార గీతాల చిత్రీకరణ పూర్తయితే ... ఏప్రిల్‌కు చిత్రాన్ని విడుదలచేసే వుద్దేశ్యం, దర్శక... నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్‌కు వుంది.

''ముద్దుల కొడుకు'' వర్ణ చిత్రాన్ని నవరసాల కథ – పేర్కొనాలి. ఎందుకంటే ... అన్ని తరగతులను ఆకర్షించే పట్లు కథలో వున్నాయి. రాజశ్రీ వ్రాసిన యీ కథకు, సత్యానంద్ మాటలను, మహదేవన్ సంగీతాన్ని సమకూర్చారు.

''ముద్దుల కొడుకు''గా శ్రీ అక్కినేని అత్యుత్తమ నటనను ప్రదర్శిస్తున్న యీ చిత్రంలో జయసుధ, శ్రీదేవి, మురళీమోహన్, గుమ్మడి, మాడా, జయమాలిని ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు.

అక్కినేని చిత్రానికి దాసరి దర్శకత్వం

శ్రీ అక్కినేని మే ... జూన్ మాసాలను ''విశ్రాంతి'' కోసం కేటాయించారు. ఆ గ్యాపులో అన్నపూర్ణా స్టుడియోస్ బ్యానరులో ఓ రంగుల చిత్రాన్ని నిర్మించడానికి నిర్ణయించారు.

ప్రముఖ రచయిత్రి మాదిరెడ్డి సులోచన వ్రాసిన ఓ నవలకు శ్రీ దాసరి మాటలు చిత్రానువాదం సమకూర్చి... దర్శకత్వం నిర్వహిస్తారు.

ఈ నవలా చిత్రంలో మురళీమోహన్... జయసుధ ప్రధాన పాత్రధారులు. నిర్మాతగా అక్కినేనిగారి జ్యేష్ఠ కుమారుడు చిరంజీవి వెంకటనారాయణ వ్యవహరిస్తారు.



'అందడు ఆగడు'లో లత

స్త్రీ పాత్రలకు ప్రాముఖ్యం వున్న చిత్రాలు

తెలుగు చిత్ర నిర్మాణంలో మళ్లీ మంచి కథలు వస్తున్నాయి అని చెప్పడానికి రెండు చిత్రాలను వుదహరించవచ్చు. నటుడు శ్రీ ప్రభాకరరెడ్డి తీస్తున్న "కార్తీక దీపం", విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ నిర్మిస్తున్న "బంగారు చెల్లెలు".

కథలో పటుత్వం వుండి ... స్త్రీ ప్రేక్షకులను ఆకట్టుకునే సన్నివేశ బలం వుంటే ... ఆ చిత్రాలకు కనకవర్షం తథ్యము అని ఎన్నో చిత్రాలు నిరూపించాయి. (శారద...జీవనజ్యోతి... మల్లెపూవు...రాధాకృష్ణ) అలాంటి ఆకర్షణీయమైన పట్లు "కార్తీకదీపం...బంగారు చెల్లెలు" చిత్రాలలో వున్నాయి గనుక... మనసున్న మన ప్రేక్షకుల ఆదరణ ఆశీర్వాదాలు వాటికి లభిస్తాయి.

– శ్రీనివాస్ ★

జి ఏ జి. పేజీ

[25వ పేజీ తరువాయి

"బంగారు చెల్లెలు"లో బండి తప్పిన ఏడుపు

పట్టుచీర, ఒంటినిండా నగలు, చంకన పెట్టెతో ఓ అందమైన యువతి ప్లాట్‌ఫామ్‌మీద నిలబడి ఆరున్నొక్క రాగంలో ఆలపిస్తూండగా రైల్వే కానిస్టేబుల్ వీరభద్రయ్య చూసి, "ఏయ్, ఎవరమ్మా నువ్వు? బట్టల షాపులో బొమ్మలా నుంచుని రాగాలెడుతుండావ్! ఏటయింది? ఏటమ్మా, ఏడుపు తప్ప మాటలు రావేటి?" అని ఎంత అడిగినా ఏడుపు తప్ప ఆమె నోట మాట రాలేదు ఇంతలో అటువచ్చిన పాయింట్స్‌మన్ అప్పలసామి, "ఏటి వీరభద్రయ్యా? యేడుస్తోంది యెవరీమె? అర్థమయింది కత ఆడకూతురికి అన్యాయం సేసి, వదుల్చుకోవాలని సూత్తున్నావ, దుర్మార్గుడా!" అన్నాడు

"నన్నెవరూ వదిలేయలేదు నేను రైలు వదిలేసి దిగిపోయాను," అందామె చివరికి.

"వదిలేసింది రైలునేగాని, మొగుడ్ని కాదుగా? యేడవటం దేనికి?" అన్నాడు అప్పలసామి.

"నేను దిగాల్సిన వూరు యిదికాదు. సామాలకోట," అందామె.

"అంటే, సామర్లకోట. అంతేగా?"


"యింట్లో అయ్య అమ్మలమీద అలిగినాను. మా అక్కగారి వూరు సిలకలపూడి పోవాలని రైలెక్కాను. యిక్కడ బండి ఆగినాది. సిలక అరచిన శబ్దం యినిపించి, సిలకలపూడి అని దిగిపోయినాను."

"అయితే, కాకి అరిస్తే కాకినాడ... కోడి కూస్తే కోడిపూడికింద లెక్కేనేటి? నువ్వు దిగాల్సిన సిలకలపూడి యింకా తొమ్మిది టేషన్ లవతలుంది," అని వీరభద్రయ్య అనేసరికి "ఓరి నాయనో!" అంటూ ఆమె మళ్ళీ ఏడుపు లంకించుకుంది. "ఆవవమ్మా! మేమేదో గిల్లి యేడిపిస్తున్నట్టుగా యేడుపేటి? నీకు రేపటి వరకు రైలు లేదు. యేటిసేత్తావ్?" అని వీరభద్రయ్య అన్నాడో లేదో "నేనేటి చేద్దునో బగమంతుడా!" అంది.

"యినస్పెక్టరు గారు కుటుంబంతో వూరెళుతూ ఆళ్ళ యింటికి తాళం యేసి, యెళ్లారు. ఆ తాళంచెవి నా దగ్గరుంది. పదమ్మా," అన్నాడు వీరయ్య.

షాట్ ఓకే అయ్యాక "ఆ తర్వాత ఆ ఇన్‌స్పెక్టర్ ఇల్లంతా ఖాళీ... ఆ అమ్మాయి మాయం..." అంటూ తర్వాత సంఘటనను నాకు తెలియజేశారు డైరెక్టర్ బోయిన సుబ్బారావు. పై షాట్‌లో జయమాలిని, సారథి, కూడా పాల్గొన్నారు.

టి. త్రివిక్రమరావు నిర్మించే విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ "బంగారు చెల్లెలు" వర్ణ చిత్రంలో శోభన్‌బాబు, జయసుధ, మురళీమోహన్, శ్రీదేవి ప్రధాన పాత్రధారులు. సత్యానంద్ సంభాషణలు, మహదేవన్ సంగీతం, వి. ఎస్ ఆర్. స్వామి ఛాయ ఇతర ఆకర్షణలు. నిర్వహణ : టి. ప్రద్యుమ్నరావు.



'విజయ'లో విజయలలిత

సునీల్ గవాస్కర్ హీరోగా

క్రికెట్ బాక్‌గ్రవుండ్ గల ఒక మిస్టరీ థ్రిల్లర్‌లో నటించవలసిందిగా బెస్ట్ ఓపనింగ్ బాట్స్‌మన్ సునీల్ గవాస్కర్‌ను నిర్మాతలు రాజ్ ఎన్. సిప్పీ, ఎ. వి. మోహన్ కోరారు. అత్యధిక ప్రతిఫలం ముట్టజెప్తామని ఆశ పెట్టారు కూడా. రీనారాయ్ నాయికగా బుక్ అయింది. క్రికెట్ షెడ్యూల్స్‌తో చాలా బిజీగా ఉన్న గవాస్కర్ ఎప్పుడు వాళ్ళకు కాల్‌షీట్లు ఇస్తాడో తెలీదు. గవాస్కర్ నటించిన "ఖోయే సే హమ్ తుమ్" హిందీ చిత్రం, "సావ్లి ప్రేమాచ్చి" (ప్రేమ ఛాయ) అనే మరాఠీ చిత్రం త్వరలో విడుదల కానున్నాయి. ✪

'నిమజ్జనం'లో బోసుబాబు, శారద



"మరోలాగనుకోకు తమ్ముడూ—మరొకప్పుడు చెప్తాను ఇప్పుడు మూడ్ లేదు"

"ఓకె — సాయంత్రం క్లబ్బుకు వస్తావు కదూ. మరి వెళ్తా"

"ఉండవయ్యా నాతో భోజనంచేసి వెళ్దువుగాని"

"సారి అన్నయ్యా — నేనిప్పుడు కోర్టుకు వెళ్లాలి శలవురోజున తప్పక నీతో భోజనం చేస్తాను బైబై"

14

ఆ మరునాడు వినోదమూర్తి కంపెనీ ఆఫీసుకు వెళ్లాడు అతని ఆఫీసు పెద్దది ఎనభైమంది గుమస్తాలు పని చేస్తున్నారు నాలుగు సెక్షన్లున్నాయి ఒక్కొక్క సెక్షనుకి ఒక్కొక్క మేనేజరు, ఇద్దరేసి హెడ్‌గుమస్తాలు మొత్తం ఆ కంపెనీ అంతటికి ఓ జనరల్ మేనేజరు, ఓ డెప్యూటీ జనరల్ మేనేజరు వినోదమూర్తి జనరల్ మేనేజరుగా, నందనరావు డెప్యూటీ జనరల్ మేనేజరుగా, అశోక్ లీగల్ అడ్వయిజరుగా పని చేస్తున్నారు వినోద్ ఇండస్ట్రీస్ అనే పేరుతో ఆ కంపెనీ వ్యవహరిస్తూంది ఆ సంస్థ క్రింద హైదరాబాదులో రెండు ఫౌండ్రీలు, కర్నూలులో ఒక ఫౌండ్రీ, విజయవాడలో ఒక ఫౌండ్రీ వున్నాయి

ఆ ఫౌండ్రీలలో రకరకాలైన స్టీలు పార్టులు, అవిధమైన మెషీను పార్టులు తయారవుతాయి ఆటోమొబైల్ ఇండస్ట్రీస్‌కి, టెక్స్‌టయిల్ ఇండస్ట్రీస్‌కి కావలసిన పరికరాలు, విడిభాగాలు, నీటి పంపుసెట్లు తయారై ఇండియాలో అన్ని పట్టణాలకు విక్రయానికి పంపబడతాయి ఇవిగాక ఆర్డర్లుమీద ఏరకమైన కాస్టింగ్సుగాని, డిజైన్సుగాని ఏవిధమైన లోహంతోనైనా పోతపోసి ఫినిష్‌చేసి ఇస్తారు ఇనుముతో ఫాబ్రికేషన్సు తయారుచేస్తారు ఈ ఖార్ఖానాలలో పనివాళ్లకు మంచి జీతాలు బోనస్ ఇస్తారు ప్రతి ఫౌండ్రీకి ఓ వర్క్సు మేనేజరు ఓ చిన్న ఆఫీసు, గుమస్తాలు, ఓ ఆఫీసు మేనేజరు వున్నారు వీరుగాక ఫౌండ్రీలలో పని జేసే వర్కర్సు, టెక్నీషియన్సు

ఈ ఖార్ఖానాల నుండి వచ్చిన లెక్కలన్నింటినీ హైదరాబాదులోని మెయిన్ ఆఫీసులో ఏకీకరిస్తారు పనులకు సంబంధించిన ఆర్డర్లు పుచ్చుకోడం తయారైన వస్తువులను సరఫరా చేయడం మెయిన్ ఆఫీసే చేస్తుంది మొత్తం కోటిరూపాయలతో నడుస్తున్న ఈ వినోద్ ఇండస్ట్రీస్‌లో నూటికి ఏభైశాతం వాటా వినోదమూర్తిది నందనరావుది ఇరవైశాతం, అశోక్ తండ్రి కేశవరావుది పదిశాతం, కర్నూలులోని డాక్టరు గోపీనాథశర్మది పదిశాతం, విజయవాడలోని భూస్వామి నారాయణరెడ్డిది పదిశాతం వాటాలున్నాయి

మొదట ఆ ఇండస్ట్రీస్‌ని వినోదమూర్తి తండ్రిగారైన కామేశంగారు తన ప్రియ కుమారుడైన వినోద్ పేర హైదరాబాదులో స్థాపించేరు అప్పుడు వాటాదార్లుగా అతని బావమరిది నందనరావు, తోటల్లుడు కేశవరావు వుండేవారు ఆ ఇండస్ట్రీస్ అభివృద్ధి చెందుతున్న

జీవిత మాధుర్యం

[22వ పేజీ తరువాయి]

దశలో, ఆరేళ్ళక్రితం, ఆయన గతించేరు అతనికున్న సగం షేర్లు కొడుకు వినోదమూర్తికి ప్రాప్తించేయి ఆ దశలో నందనరావు ఆదుకుని మరో ఇద్దర్ని భాగస్వాములుగా తీసుకొని ఆ కంపెనీని అభివృద్ధిపరచేడు ఆ సంస్థ కామేశంగారి తదనంతరంకూడ వినోద్ ఇండస్ట్రీస్ పేరుతోనే వర్ధిల్లుతూంది

వినోదమూర్తి ఫిజిక్సులో ఎమ్. ఎస్ సి ఫస్టుక్లాసులో పేసయేడు తన సంస్థకు సంబంధించిన ఇంజనీరింగు, మెటలర్జికల్ పుస్తకాలను చాలా చదివి అనుభవపూర్వకంగా కూడ మంచి విజ్ఞానాన్ని సంపాదించేడు తన మేనమామ నందనరావు ద్వారా వ్యాపారదక్షతను నేర్చుకున్నాడు మేనమామ సహాయం వుండనే వుంది వినోద్ స్వంత వాడకానికి ఓ పెద్ద షవర్లెట్, ఓ చిన్నకారు ఫియెట్ వున్నాయి

ఇదికాక కంపెనీ అవుసరానికి ఓ ఎంబాసిడరు కారు, ఓ వాన్ వున్నాయి వినోద్‌కి అప్పుడప్పుడు అజ్ఞాతంగా తిరగడానికి ఓ మోటారుసైకిలుంది

వినోద్‌కి అన్ని సంపదలున్నాయి — గాని అప్పుడప్పుడు ఈ హోదాతోను ఈ సంపదలతోను, ఈ కంపెనీ వ్యవహారాలతోను విసుగు చెందేది ఎక్కడకు వెళ్తున్నదీ ఎవ్వరికీ చెప్పకుండా తనకి మేనమామకు మాత్రం అలా విహారయాత్రకు పోతున్నాడని చెప్పి తన చెక్కుబుక్కును, మోటారుసైకిల్ను మాత్రం తీసుకుని నెల్లాళ్ళో, రెండునెలలో అలా తిరిగి ఏవో స్థలాల్ని సందర్శించి వచ్చేవాడు కారు ఆర్భాటం వుంటే తన స్వేచ్ఛకు అంతరాయంగా వుంటుందని అలా చేసేవాడు ఇదో సరదా అతడికి ఎక్కడికి వెళ్లినా తనెవరో వివరంగా చెప్పేవాడుకాదు చెప్పాల్సిన అవసరము కూడ అతడికి పడలేదు

వినోద్ ఆరునెలలు ఏదో పర్యటనలో వుండిపోయేడని తెలియగానే ఆఫీసులో ఏవేవో ఊహాగానాలు మొదలయ్యేయి కొందరు నందనరావుగార్ని అనుమానించేరు — మేనమామే వినోద్‌ని ఏదో నెపంపైన పంపించేసి మెల్లగా కంపెనీని తన హస్తగతం చేసుకున్నాడని మరికొందరు హైదరాబాదులోని మరో సొసైటీ యువతిని తీసుకుని హనీమూన్‌కి వెళ్ళేడని అనుకొన్నారు కంపెనీ వ్యవహారాలలో పార్ట్‌నర్‌తో ఏ కారణంచేతో తగాదావచ్చి తను కొన్నాళ్లు తప్పుకోదల్చేడని — ఇలా కొందరు అనుకోజొచ్చేరు

అందరికి వినోద్ అంటే ఎంతో అభిమానం అందుచేత వినోద్ తిరిగివచ్చేడని తెలియగానే బంధువర్గంతోబాటు ఆ కంపెనీలో పనిచేసే ఉద్యోగులందరూ చాలా సంతోషించేరు ఆ ఆనందంలో ఆ సాయంత్రం ఆఫీసు గార్డెన్సులో స్టాపు తరపున వినోద్‌కి పెద్ద పార్టీ ఇచ్చేరు ఆ పార్టీలో మాట్లాడుతూ వినోద్ ఇలా చెప్పేడు—

"డియర్ ఫ్రెండ్స్ — నేను సుమారు ఆరు నెలలు దూరంగా మరో ఊరులో గడపవలసి వచ్చింది దానికి కారణం బలమైనదే మీలో కొందరు ఏవేవో కారణాలను ఊహించుకొని ఉంటారు కాని అసలు కారణాన్ని తెల్సుకొని ఉండరు నా పర్యటనలో ఓ ఊరు చేరేను ఊరి చివరనున్న ఆ భవనంలోకి ఓ నిశిరాత్రి గాలివానలో త్రోవ వెతుక్కుంటూ తల దాచుకుందుకు వెళ్ళేను మర్నాడు చూసేసరికి ఆ భవనంచుట్టూ ఓ పెద్ద పాడుపడిన తోటుంది ఆ ఇంటి యజమాని వ్యాపారస్తుడే నాకో మంచి ఊహ కల్గింది ఆ తోటలో ఓ ఫౌండ్రి నిర్మించ దల్చేను ఆ ఇంటి యజమానిని భాగస్వామిగా చేసుకుని విజయవాడనుండి మన ఫోర్‌మన్ సుబ్బయ్యను, పనివాళ్ళను పిలిపించి ఆ ఊరులోని కుర్రాళ్ళకు శిక్షణ ఇప్పించి అక్కడ ఓ చిన్న ఫౌండ్రీని నడుపుతున్నాను ఆ ఫౌండ్రి బాగానే పనిచేస్తూంది అసలు ఈ విషయం మీకు చెప్పవల్సిన అవుసరం యెందుకు కల్గిందంటే మీలో కొందరికి ఏమైనా అపోహలు కల్గిఉంటే వాటిని పోగొడ్దామని

నేను లేని కాలంలో మా మేనమామ నందనరావుగారు చాల చక్కగా మన కంపెనీ వ్యవహారాలన్నిటినీ చూసుకున్నారు వారికి నా కృతజ్ఞతాభివందనాలు ఈ ఆరు నెలలు మీరుకూడా చాల సక్రమంగా ప్రవర్తించి మన కంపెనీ పనులన్నీ చాలా చాకచక్యంతో, నమ్మకంతో చేసినందుకు కంపెనీ తరపున నా కృతజ్ఞతలు తెల్పుతున్నాను మీరు నా రాకను ఇంత సంతోషంతో ఆహ్వానించడం నాకెంతో ఆనందంగా ఉంది ఈ సందర్భంగా మీరిచ్చిన పార్టీకి నా ధన్యవాదాలు విష్ యు ఆల్ హేపీనెస్ "

ఆ రోజంతా ఆఫీసులోనే వినోద్ గడిపేడు తనులేని సమయంలో వచ్చిన ఆర్డర్లు, ఏ ఏ కొత్త కొనుగోలుదార్లు తమ సంస్థతో పని పెట్టుకున్నది తెల్సుకున్నాడు మేనమామ నందనరావుతో ఆనాడంతా కంపెనీ వ్యవహారాల గురించే మాట్లాడేడు

ఆ మరునాడు హైదరాబాదులోని మౌలాలీలో ఉన్న ఫౌండ్రీని చూసివచ్చేడు ఇంటికి తిరిగి వచ్చేసరికి సాయంత్రం ఏడయింది ఆ వారమంతా హైదరాబాదులోని రెండు ఫౌండ్రీలను, కర్నూలులోని ఫౌండ్రీని చూసి అక్కడ వ్యవహారాల్ని అక్కడి మేనేజర్లతో చర్చించి వచ్చేసరికి సరిపోయింది

అరుణ వినోద్‌ని క్లబ్బుకు తీసుకునివెళ్లి అక్కడ భామలందర్కి ఆనందం కలుగజేద్దామని



dCA GL 54/TL/Rev

వేసుకున్న ఎథకమంతా తారుమారయింది ఆ వారంలో ఎప్పుడు ఫోనుచేసినా ప్రొద్దున్న ఎనిమిదిగంటలకే ఏదో ఫౌం(డ్రీకి వెళ్లిపోయేడని జవాబు వచ్చేది ఫౌం(డ్రీకి ఫోనుచేస్తే —

''అరుణా సారీ! నేను ప్రస్తుతం చాలా బిజీగా వున్నాను — నాకు తీరుబాటు కాగానే నేనే నీకు ఫోను చేస్తాను,'' అని చెప్పి ఫోను పెట్టేసేవాడు

అరుణకు వినోద్ ప్రవర్తన ఏమీ

జీవిత మాధుర్యం

అర్థంకాలేదు ఇన్నాళ్ళ తరువాత వచ్చేడు ఎప్పుడు చూసినా కంపెనీ వ్యవహారాలంటాడు, గాని సరదాగా తనని క్లబ్బుకో సినీమాకో తీసుకునివెళ్లడంలేదు పోనీ ఇంట్లోనైనా కులాసాగా కబుర్లు చెప్తాడంటే అసలు ఇంట్లోనే వుండటంలేదు ఆనాడు ఆదివారం మధ్యాహ్నం నాలుగుగంటలకు వినోద్ ఇంటికి అరుణ కాస్త కోపంతో వెళ్లింది ఆసరికి



వినోద్ కాఫీ త్రాగడానికి డైనింగుటేబిలు వద్ద కూర్చున్నాడు

''హల్లో అరుణా! రా, రా — చాలారోజులకు మళ్లీ నీ దర్శనం అయింది ''

''సిగ్గు లేకపోతే సరి నువ్వన్న మాట నేననాల్సింది ఎన్నాళ్ళిలా తప్పించుకుని తిరుగుతావు ?''

''సారి అరుణా! కోపగించుకోకు ముందు కాస్త ఫలహారంచెయ్యి,'' అని మరో ప్లేటులో రెండు కట్‌లెట్‌లు, టొమాటోసాస్ వేసేడు

''నాకేమీ వద్దు — మా ఇంట్లో తినే వచ్చేను ''

''అదేమిటి అరుణా — మా ఇల్లు నీ ఇల్లు అంటున్నావు—ఫరవాలేదు రెండు కట్లెట్లు తిను ఏమి అయిపోదులే — జస్టు టు కీప్ మికంపెని ''

గుమస్తునే తినడం మొదలెట్టింది

''నీకోసం ఎన్నిసార్లు ఫోనుచేసేనో తెలుసా మన ఫ్రెండ్సు అందరిదగ్గరా ఫూల్‌నయ్యేను రోజూ అందరూ — 'ఏమిటి అరుణా వినోద్‌ని తీసుకుని రాలేదేమి — మీ ఇద్దరూ ఏమైనా పోట్లాడుకున్నారా ?' అని అడుగుతున్నారు నీకేం పురుషుడివి నేను వాళ్ళ వ్యాఖ్యానాల్ని వినలేక ఛస్తున్నాను ఇంతకీ నా ప్రెస్టేజి ఏంకావాలి ? నువ్వొచ్చిననాడే క్లబ్బులో అందరికీ చెప్పేసేను గర్వంగా, నిన్ను మరునాడే క్లబ్బుకు తెస్తున్నానని ఛీ! నిన్ను మరి నమ్మను ''

''నా మాట విను అరుణా! నేను యీ ఆరు నెలలు ఇక్కడ లేనుకదా — మరి అన్ని వ్యవహారాలూ ఏ స్థితిలో వున్నాయో చూసుకుంటు న్నాను నా బాధ్యత నేను నిర్వర్తించుకోవద్దూ ''

''సిగ్గులేకపోతేసరి ఈ ఆరు నెలలు నువ్వు చేసిన పనేమిటో మరి ఈ ఆరు నెలలు నువ్వు ఖుషీగా తిరిగి, నీ సరదాలు తీరేక తీరికగా వచ్చి ఇప్పుడు పెద్దమనిషిలా మాట్లాడకు, నాకు మరీ చికాకు కల్గుతుంది ''

''నేను ఈ ఆరు నెలలూ జల్సాగా తిరిగేనంటే నాకు పిచ్చెత్తుతుంది నేను ఏ పని చేసినా వ్యాపారదృష్టితోనే చేస్తాను నేను ఆ ఊరులో మరో ఫౌం(డ్రీ పెట్టేనంటే నమ్మవుకదా ఘన వ్యాపారాన్ని అభివృద్ధిపరచేను ''

''నాకు తెల్సులేవోయ్ బావా నీ వ్యాపారమంతా! డోన్ట్ టెల్ మి ది ఓల్డ్ టేల్సు అవన్నీ వదిలేసేయ్ ఇప్పటి సంగతి చెప్పు ''


''ఏమిటి చెప్పాలి ?''

''ఈ సాయంత్రం నాతో క్లబ్బుకు వస్తావా లేదా ?''

''చూడు అరుణాదేవీ! — నువ్వెక్కడికి తీసుకొనివెళ్తే అక్కడకు రావడానికి నేను సిద్ధం లీడ్ మి బై ది కాలర్ ''

''అబ్బో! ఎంత వినయం!'' అని ఆనందంతో చేత్తో మెల్లగా వినోద్ చెంపమీద చెయ్యివేసింది వినోద్ సరదాగా నవ్వుకున్నాడు మేడ దిగుతున్న కమలాదేవి ఈ దృశ్యాన్ని చూసి తృప్తిగా నిట్టూర్చింది

'ఏమయింది, మళ్ళీ తగవులాడుకుంటు


సాటిలేని టీపొడి
బ్రూక్ బాండ్
3 రోజెస్
విశిష్టమైన నాణ్యత,
సరియైన వెలకి. చిక్కటి
మంచి డికాక్షన్
యిస్తుంది. మరియు
కప్పుల టీ.
3 రోజెస్. యిదివరలో
మీరెప్పుడూ యిలాంటిది
రుచి చూసి ఉండరు.
Brooke Bond
3 ROSES
DUST TEA
SPECIAL QUALITY
నాణ్యతలో అగ్రత
సరియైన వెల

న్నారు ?'' అని చిరునవ్వుతో కమలాదేవి ప్రశ్నించింది

''మరేమి కాదు అత్తయ్యా మీ ముద్దుల కొడుకు నాతో క్లబ్బుకు రావడానికి మురిపిస్తున్నాడు ''

''వాడు కంపెనీ విషయాల్ని చూసుకోవాలిగా—వస్తాడు ఎలాగా తరువాత నీ కొంగు పట్టుకునే తిరుగుతాడు ''

''ఫో అత్తయ్యా! మీ కొడుకు అంత మంచివాడు కాడులే ''

''ఏం అరుణా నీమీద పరువునష్టం కేసు పడేయమన్నావా చెప్పు ?''

''నీ తరఫున లాయరు ఎవరు బావా ? ఆ బడుద్దాయి అశోక్‌యేనా ?''

''ఏయ్ అరుణా! అశోక్ బావను బడుద్దాయి అనొచ్చునా--అతడు వింటే ఎంత బాధపడ్తాడు!''

''సారీ అత్తయ్యా! అశోక్ బావను ఏమీ అనములే బావా! నేను సాయంత్రం ఆరుగంట లయేసరికి వస్తాను, నువ్వు రడీగా ఉండాలి ''

''సరే మంచి దుస్తులు వేసుకుని, పౌడరు రాసుకుని ముస్తాబై నీకోసం ఎదురుచూస్తుంటాలే,'' అని నవ్వుతూ వినోద్ అనేసరికి, కమలాదేవికి నవ్వు ఆగలేదు

''అదేమిటి అరుణా నువ్వు వచ్చి బావను తీసుకునివెళ్లడమేమిటి! బావే వచ్చి సాయంత్రం నిన్ను తీసుకుని వెళ్లడం సబబుకదా ''

''బావ మాట ఈమధ్యన నమ్మలేనిదిగావుంది అందుకే ఎక్కడ జారిపోతాడో ఏమోనని నా తాపత్రయం ''

''వినోద్ – అరుణను అల్లరి చేయకు నీకోసం ఈ ఆరునెలలు ఎంత ఆరాటపడిందో నీకు తెలియదు దానికి సంతోషం కల్గించడం నీ విధి ''

''సరే నేను నా కారును తీసుకుని సాయంత్రం ఆరుగంటలకు మీ ఇంటికి వచ్చి నిన్ను పికప్ చేస్తాను ముందు క్లబ్బుకు వెళ్దాం అమ్మా! ఇవాళ మేము క్లబ్బులోనే డిన్నర్ తీసుకుంటాము.''

వినోద్ ఆ సాయంత్రం డార్క్ ఐరన్ గ్రే రంగులోని టెర్రీవూల్ సూటు వేసుకుని చక్కగా తల దువ్వుకుని చవర్‌లెట్ కారును తీసుకుని మేనమామ ఇంటికి వెళ్ళేడు అతడు వెళ్ళేసరికి అరుణ ముస్తాబు పూర్తికాలేదు బావకు సారీ చెప్పి ఓ పావుగంట కూర్చోబెట్టి ముస్తాబు పూర్తిచేసుకుని వచ్చింది అరుణ చక్కని గులాబి రంగు షిఫాను సిల్కుచీరలో చూడముచ్చటగా వుంది

''ఈ చీర బాగుందా బావా ?''

''చాలా బాగుంది నువ్వు కట్టుకోగానే ఆ చీరకే కొత్త అందాలు వచ్చేయి ''

''అబ్బో – అతిశయోక్తులు !''

''బాగుంది నీవరస మెచ్చుకోకపోతేకండ్లున్నా చూడలేనివాణ్ణంటావు. చూసి మెచ్చుకుంటే అతిశయోక్తి అంటావు ఎలా వేగేది నేను ''

అరుణ నవ్వుతూ – ''కరకరలాడే ట్టు వేగాలి అప్పుడే నమలడానికి బాగుంటావు నువ్వు. వినోద్! కాఫీ త్రాగుదామా ?''

''ఇప్పటికే ఆలస్యమయింది కాఫీ త్రాగుతూ కూర్చుంటే మరీ ఆలస్యం అవదూ—పద పోదాం ''

''అవును బావా—క్లబ్బులో తీసుకుందాంఎద ''

ఇద్దరూ పడవలాంటి ఆ చవర్‌లెట్ కారులో బంజారాహిల్సులో నున్న 'స్వీటు హోర్ట్సు' క్లబ్బుకి బయలుదేరేరు వినోద్ డ్రైవ్ చేస్తుంటే ఆ ప్రక్కన విలాసంగా కూర్చున్న అరుణకు చాలా ఆనందంగా వుంది వాళ్లు క్లబ్బుకు చేరేసరికి సభ్యులు చాలామంది వచ్చేరు ఆనాటి సాయంత్రం క్లబ్బుకు వెళ్తున్నట్లు వినోద్ ముందుగానే ఫోనులో అశోక్‌కి తెలియజేసేడు వినోద్, అరుణ చేరేసరికి అశోక్ ఇంకా రాలేదు

వినోద్ దర్జాగా నడుస్తూ చిరునవ్వులు చిందిస్తూ క్లబ్బు హాలులోకి ప్రవేశించగానే అతడి స్నేహితులు మేజర్ రామమూర్తి, సుధాకర్, కాశీనాథం, జోత్స్న కౌసెల్లి, సంధ్య, రోజీ, రీనాబోస్ అతడ్ని చుట్టుముట్టేరు. రోజీ అమాంతంగా వినోద్‌మీద పడి హాయిగా ఒక్కసారి హగ్‌చేసి వదిలింది వాళ్ళందరు వేసిన ప్రశ్నలకు తాపీగా సమాధానాలిచ్చేడు ప్రశ్నల పరంపరలకు తట్టుకోలేని స్థితిలో అరుణాదేవి ముందుకువచ్చి కొందర్ని సమాధానపర్చింది ఇంతలో క్లబ్బు సెక్రటరి సారధి వినోద్‌ని చూస్తే ఆనందంతో ముందుకు వచ్చి వినోద్ హాండు షేక్‌చేసి అందరికీ ఎనౌన్సు చేసేడు— [ఇంకా వుంది]


అమ్మా! నాబూటు ఎంత బాగా మెరుస్తుందో చూడు.
టింకూ లాంటి బాబు మీకూ వుంటే
రీగల్ కావలసిందేమరి! ఇండియాలో అత్యధిక
శక్తి గల డిటర్జెంట్ బట్టల సబ్బు.
టింకూ లాంటి పిల్లలు ఉంటే బట్టలు ఉతికే పని అధికం. అందుకు 'రీగల్' మాత్రమే సరయిన డిటర్జెంట్ సబ్బు.
'రీగల్'కుగల అధిక తెల్లదనాన్నిచ్చే శక్తి ఎంతటి మురికినైనా తొలగించి, మీ బట్టలను తళతళలాడే తెలుపుతోను,
వెలుగుతోను మెరిసేలా చేస్తుంది. లోనికి చొచ్చుకొనిపోయి మురికిని తరిమివేయగల–శక్తివంతమైన–నురుగునిచ్చేది
'రీగల్.' ఇతర డిటర్జెంట్ సబ్బులన్నిటికన్న ఎక్కువ ఉతుకులు ఇచ్చే 'రీగల్,' మీకు ఎంతో పొదుపు చేస్తుంది.
'రీగల్'ను మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా చేసుకోండి.
Regal
DETERGENT CAKE
Rediffusion D/766e/TL/R

కోటిగాడు

సీరియల్

కె. రామలక్ష్మి

(గత సంచిక తరువాయి)

కాలికి రెక్కలు మొలిచినట్టు పరుగెత్తిన కోటిగాడి కాళ్ళు బడి దగ్గిర ఆగిపోయాయి. నెమ్మదిగా బడి అరుగుమీద కూలబడ్డాడు! బాబా లేడు. టీచరమ్మ యింకా లేవనట్టుంది. అనుకుంటూ వుండగానే తలుపులు తెరిచింది ఇందిర.

"అరె! అక్కడే కూర్చుండి పోయావేం! రా కోటీ" పిలిచింది. "తేలికగా ఉందా ఒంట్లో" అంటున్న ఇందిర మాటలకి భోరున ఏడుస్తూ కుప్పకూలి పోయాడు కోటిగాడు.

"ఏమైంది? ఏమైందిరా?" వాడి నుండి అసలు విషయం రాబట్టాలని ఇందిర ఇంకా తాపత్రయ పడుతూండగానే.

"నే చెప్తా బేటీ! ఎంత దారుణం చేశాడా కరణంబాబు" అంటూ అప్పుడే ఉదయపు నమాజ్ పూర్తి చేసుకుని వెంకన్న గొడవ తెలుసుకొచ్చిన అహమ్మద్ బాబా అన్నాడు. బొమ్మలా కూర్చుని వింది ఇందిర. కోటిగాడు వెక్కడం తప్పించి కొంతసేపు ప్రశాంతంగా వున్న బడిలో మరేం వినబడలేదు.

"కోటీ! లే— కళ్ళు తుడుచుకో. ధైర్యంగా ఉండి దారి ఆలోచించవలసినప్పుడా ఇలా పిరికివాడిలా ఏడవడం?" వాడి ముఖాన్ని బలవంతంగా పైకిఎత్తింది.

"టీచరమ్మా" అన్నాడు మినహా వాడికింకేం తోచలేదు.

"లే— మనం బయలుదేరి వెళదాం. అంతకి ముందు మీ అమ్మ నిక్కడికి తీసుకురా. నేను మాట్లాడాలి. సరేనా?" అడిగింది.

"నా బాబుకోసం ఏదేనా చేస్తావమ్మ గోరూ! చూడండెంత అన్యాయమో" మళ్ళీ వాడి కళ్ళు వర్షించడం ప్రారంభించాయి.

"కోటీ! నీకు నిజం తెలుసని యిప్పుడొక్క పోలిగాడికే కాదు, కరణం బాబుకి కూడా తెలుసు. అవునా? చినబాబుకి కూడా తెలిసిందంటే— నీకు ప్రమాదం తప్పదు. అందేత నువ్వు— పైకి గొడవ చేయకూడదు— పద— అమ్మని తీసుకురా" వాడికి ధైర్యం చెప్పి పంపించింది ఇందిర. కోటిగాడు కాస్త దూరం కాగానే "బాబా! నేను కోటీని పోలీసు స్టేషనుకి తీసుకువెళ్ళి స్టేట్‌మెంట్ ఇప్పిస్తాను తిరిగి వాడిక్కడికి రాడు. నే వచ్చేదాకా జాగ్రత్తగా చూసుకోవాలి" అంది ఇందిర.

"నాకేం ఫరవాలేదు— బేటా బాగుపడాలి. వాడు కోరుకున్నవన్నీ జరగాలి. వాడి బాబుకి న్యాయం జరగాలి. అంతే బేటీ! కానీ బేటీ! నువ్వు జాగ్రత్తగా వుండాలమ్మా! ఆడకూతురువి..." అనుమానంగా అన్నాడు బాబా!

ఇందిర పేలవంగా నవ్వేసింది. ఆ నవ్వు వెనక నిర్లక్ష్యమే కాదు— విషాదం కూడా గూడు కట్టుకొంది.

"బాబా! ఆడది శీలాన్ని ప్రాణంగా చూసుకుంటుంది. దాన్ని కాపాడుకోడం కోసం ప్రాణత్యాగాన్నయినా చేస్తుంది కానీ నమ్మకానికి మోసపోయి, శీలాన్ని పోగొట్టుకున్న ఆడదాన్ని ఎవరూ హర్షించరు బాబా. అయితే, తేలికగా, చెడిపోయింది అనేస్తారు. ఆడదంటే చాలు, ఆమె శీలం మీదే దెబ్బ తియ్యాలని చూస్తారు.


కానీ ఈ వూళ్ళో నా కలాంటి పరాభవం జరగదు. లే బాబా... జరగదు. నువ్వేం భయపడకు" బాబాకి ధైర్యం చెప్పింది.


"బేటీ! ఎప్పటికేనా ఈ వూరు కన్ను తెరుస్తుందంటావా ఈ అన్యాయానికి?"

"తప్పకుండా బాబా! పడివున్నంతకాలం ఏవూరేనా మన్నుతిన్న పాములాగ పడి ఉంటుంది. మత్తుజల్లిన మనిషిలాగా పడి వుంటుంది కానీ, దానికీ ఎప్పుడో ములుకులాగా మనస్సు కలుక్కుమంటుంది. అప్పుడే అది ఆలోచించడం ప్రారంభిస్తుంది అప్పుడే— అది ఒళ్ళు విరుచుకుని నిద్ర ఒదుల్చుకుని మేలుకోడానికి ప్రయత్నాలు చేస్తుంది మళ్ళీ నిద్ర పోనివ్వకుండా మేలుకొలుపు అవసరం— నువ్వే చూస్తావుగా!" ఇందిర పెదవులమీద చిగురిస్తున్న ఆశలా సన్నని నవ్వు వెలిగింది.

"వెంకన్నకి జరిగిన అన్యాయం ఇంకెవరికీ జరగదని ఏమిటి గ్యారంటీ? అలా జరగలేదని చరిత్ర చెప్పడంలేదే! అయినా ఇప్పుడీ వెంకన్నకి జరిగిన అన్యాయం, సముద్ర గర్భాన పేలిన ఆటంబాంబు లాంటిదై ఎప్పటికోనా పైకి తేలుతుంది.

జరిగినకథ 7. అగ్రహారం కరణం కూతురు మహాలక్ష్మి, వెట్టివాడి కొడుకు కోటిగాడు చిన్నతనం నుంచే కలిసిమెలిసి తిరుగుతూంటారు. ఓనాడు మహాలక్ష్మి బలవంతం మీద ఆమెకు ఎంగిలి పెడుతున్న కోటిగాడిని చావబాదుతాడు కరణం. ఆయన బావమరిది కృష్ణుడు పంతులమ్మలను వేధిస్తూంటాడు. క్రొత్తగా ఆవూరికి పంతులమ్మగా వచ్చిన ఇందిరను కృష్ణ బలవంతం చేయబోగా, కోటిగాడు పరోక్షంగా కాపాడుతాడు. తనకు తోడుగా ఉండటానికి బాబాను పంపిన కోటిగాడిని, బడిలో చేరి చదువుకోమంటుంది ఇందిర. ఊరి పెద్దల నిరంకుశత్వానికి బలి కాకుండా హరిజనవాడలోని పిల్లలకు చదువు చెప్పడానికే ఇందిర నిశ్చయించుకుంటుంది. పోలిగాడితో కలిసి కొందరు ఒకణ్ని చెరువులో పడవేయటం చూసిన కోటిశు ఆ సంగతి తల్లితో చెప్తాడు. ఆ సంఘటన గురించి, ఇందిర ప్రవర్తన గురించి తనలో తాను మధన పడుతుంటాడు గోపాలకృష్ణ. హత్యా నేరం క్రింద జైల్లో పెట్టబడిన తన తండ్రిని తనకు తెలిసిన హత్యా రహస్యం బయట పెట్టి రక్షించటమెట్లాగా అని సతమతమౌతుంటాడు కోటిగాడు


never say no
to
Nova*
Nova
Enjoy
Nova
ORANGE
& LIME
*Artificially flavoured





వీడుకో తెలుసా? ఇది చాలా మందిని కదిలించింది." అంటూ స్కూలు పనిలో పడింది ఇందిర. నిస్సత్తువగా, కృంగిన భుజాలతో వస్తున్న కొడుకుని అల్లంత దూరాన చూసి, పరుగున వాడికేసి వెళ్ళింది సూకాలు. "పోరా! యిటు రాకు! పెదబాబు చినబాబు మంతనాలాడుతున్నారురా— నాకేందో భయంగా వుందిరా కోటేశు!" బెలగావున్న తల్లి ముఖంలోకి సూటిగా చూశాడు కోటిగాడు.

తరతరాల దాస్యమే కాదు దైన్యం, దోపిడీ ఆ కళ్ళలో గూడుకట్టుకుని మెరుస్తున్నాయి.

"నీకేం భయంలేదే - నడు టీచరమ్మ రమ్మంటున్నారు" తల్లి భుజాల మీద చేయి వేశాడు

"అమ్మ బాబోయ్! ఇప్పుడా? అసలు పనే కాలేదు తాటాకులు కుట్టించమన్నారు ధాన్యం తీయించాలట ... కోటేశా! అమ్మాయిగారు పిచ్చిమనిషయ్యారా ఈ పూట!' చెప్తున్న తల్లి మాటలకి అర్థం తెలిసినా తెలియకపోయినా— "మన కెందుకే వాళ్ళ సంగతి! పద" కసిగా అన్నాడు కోటిగాడు

"ఒరే కోటిగా! రారా! నీతో చాలా పనుందిరా!" అప్పుడే బయటికి వస్తూ కేకేశారు చినబాబు కోటిగాడి పిడికిళ్ళు బిగుసుకున్నాయి కళ్ళు నిప్పులు కురుస్తున్నాయి

"నా కోపిగ్గా లేదండి—" అన్నాడు.

"అరె టపిక్కెటా చచ్చినోడా పనివెయ్యడానికి! పద ఆ తాటిమట్టలు మండువాలోకి లాగించెయ్" కోటిగాడి కండల బిగుసుకుంటున్నాయ్ వాడికి అమాంతం చినబాబు మీద కురికి గొంతు పిసకాలని వుంది. — —

"కోటేశా! పదరా బాబూ!" బతిమాలుతూ చేయిపట్టి లాగింది తల్లి

"కోటి! నాకాయ కోసిపెట్టనా?" అని బతిమాలే అమ్మాయిగారికీ తల్లికీ అమాయకత్వంలో తేడా కనిపించలేదు వాడికి.

"పదపో" అంటూ ఆకులకేసి నడిచాడు

ఇల్లంతా ఒకటే హడావిడిగా వుంది

కోటిగాడికి తల్లికీ క్షణం తెరిపి కల్లేసరికి. పొద్దు నడినెత్తికి దాటేస్తుంది. ఇద్దరూ అడ్డదారిన పడి స్కూలు చేరారు.

అప్పటికే మధ్యాహ్నం భోజనానికి పిల్లల్ని పంపి తిండికూర్చుంది ఇందిర - బాబాకి రొట్టెలు యిచ్చింది.

"రా మాకాలూ! తిండి తిన్నావా?" అడిగింది

"లేదమ్మగోరూ! అమ్మాయిగారు పెద్ద మనిషైనారండి. హడావుడిగా వుందండి. వచ్చినే సమయం చిక్క లేదండి" అంది మాకాలు. ఈవేళ దాని ముఖం వాడి పోయింది. ఎన్ని కష్టాలు, ఎన్నినిష్ఠూరాలు పడ్డా మొగుడు ఉన్నాడని దాని ధైర్యం— ఆ ధైర్యం కాస్తా సడలిపోయేసరికి అది దిగాలుపడి పోయింది. ఇందిర అడ్డాకులు తెచ్చి మూతలు పెట్టేసిన గిన్నెల్లోంచి మళ్ళీ వడ్డించింది

"తినండి" అంటూ పిల్చింది.

"చూడు మాకాలూ! జరిగినది చాలా ఘోరమే కాని నువ్వూ నీ కొడుకూ జాగ్రత్తగా వుండాలంటే- యీ అన్యాయాన్ని కడుపులో కాస్త దాచుకోక తప్పదు. నీ కొడుకు నిన్ను తప్పక ఆదుకుంటాడు. వాడు ప్రయోజకుడవాలంటే — నువ్వు వాడికి దూరంకాక తప్పదు" అంది ఇందిర.

"అమ్మగోరూ! మానలేడు. వీడూ లేకపోతే నేనేం అయిపోతానండమ్మగోరూ" దానికి తిండి తినబుద్ధికాలేదింక.

"నా మాట పూర్తిగా విను మాకాలూ! నీకొడుకిక్కడే వుంటే వాడిని వుండనివ్వరు. వాడిని జాగ్రత్తగా చూసే బాధ్యత నేను తీసుకుంటున్నాను. నీ కొడుకు బాగుపడాలన్నా, నీ మొగుడు తిరిగి రావాలన్నా, ఇదొక్కటే దారి. నేనిప్పుడే వాడిని తీసుకు ఊరు వెడతాను. అన్నీ ఏర్పాటు చేసి వస్తాను. బహుశః నేను తిరిగి వచ్చేసరికి నీ మొగుడు వచ్చేస్తాడు. ధైర్యంగా వుండాలి నువ్వు. నిన్ను అంతా కనిపెడు తూనే ఉంటారు. కాని నిన్ను కంటికి రెప్పలాగా కాచుకుంటూ తిరుగుతాడు బాబా! సరేనా" అడిగింది ఇందిర.

చాలా సేపటివరకూ మాకాలు ఏమీ మాట్లాడలేదు. దాని కళ్ళు మటుకు వర్షిస్తున్నాయి.

"ఒప్పుకోవే అమ్మా! నీ కెందుకు భయం?" కోటిగాడు తల్లికి ధైర్యం చెప్పాడు.

వాడి తల నిమిరింది మాకాలు. కాని ఏం మాట్లాడలేదు. మాకాలు మనస్సులో ఏవేవో దృశ్యాలు మెదులుతున్నాయి. వాటి జ్ఞాపకాలా మెకే ఆనందాన్ని కల్గించడంలేదు. ఉన్న పొలం పీక్కుని అప్పుకింద జమకట్టి మిగిలిన దానికి వెట్టివాళ్ళని చేసేసుకున్న భూకామందులూ, వారి సంతతి— తమ కళ్ళ ముందే మెరుపుల్లాగా పెరిగిపోతున్న వారి సిరిసంపదలు— ఆవేం జ్ఞాపకానికి రావడం లేదు మాకాలుకి. తన వెంకన్న మామని రక్షించమంటే, కరణంగారన్న మాటలు జ్ఞాపకానికొస్తున్నాయి. రెక్కలు విప్పిన పక్షి పిల్లలాగా వున్న తన చిన్నారి కొడుకు, రెక్కలు కత్తిరించేయమని, తమ కాళ్ళ కింద పడేసి ఉంచుకోవాలన్న వారిస్వార్థం— దాని వెనక దాగివున్నవారి భయం జ్ఞాపకానికి వస్తూంది.

"ఏటి అమ్మా! చెప్పు. నువ్వంపకపోతే నేనే పారిపోతాను" కోటిగాడు తలిని కుదిపాడు.

"కోటేశా" అంటూ వాడిని వాటేసుకుంది మాకాలు. "ఒరే కోటేశా! నువ్వు పుట్టినప్పుడు రాజవనుకున్నానురా! కాని, నాకు తెలుసు— నువ్వూ నీ బాబలాగే అవక తప్పదని - "యీ బ్రతుకు లే యింతే మాకాలూ!" అంటూ మీ బాబు వీల్లేనన్నాళ్ళూ నిన్ను ఆకోంపకి దూరంగా వుంచాలనిచూశాడు. కోటేశా నాకడుపున పుట్టిన నీకు, అమ్మగారి కడుపున పుట్టిన మాలక్ష్మికి



వింత లేదనా చూశావా? వీళ్ళు డూ అనుకునేదాన్ని నేనేం నవమాసాలు మోసి కనలేదా నిన్నని... కానీ మాలి తల్లి పురిటి నొప్పులకీ—విలువ లేదురా బాబూ! నీకాపని యీపని చెప్తుంటే, నిన్ను చీటికీ మాటికీ కొడతా ంటే, నా గుండె తరుక్కుపోయినా, నేనేం అనలేకపోయాను. ఎందుకో తెలుసా? నామీదే నీకు సొంతంలేదు — నిన్నేం రక్షించ కలను? కోటీశా! నీకు భయంగా లేకపోతే, నీవు. నిన్ను నే నాననురా. అమ్మగారితో వెళ్ళిపో. నీకీ బ్రతుకొద్దు కోటీశా! నేను, నువ్వు బ్రతికుంటే చాలనుకునే దాన్ని... కానీ, బ్రతుకుంటే చాలదురా బాబూ! మనిషిలా బతకాల... లేకపోతే - చావాల. అంతేగాని, ఆ చెర్లో తేలిన శవంలాగా అయిపోకూడదురా! అమ్మా" అంటూ కోటిగాడి చెయ్యిచాపి, "ఇంనండి! వీడిని మీరేం చేస్తారో..." దుఃఖంతో దాని గొంతుక పూడుకుపోయింది.

ఇందిర చటుక్కున లేచివెళ్ళి, కోటిగాడి చెయ్యి తనచేతిలోకి తీసుకుంది. "నూకాలూ! నీకేం భయంలేదే నా మాట మీద నమ్మకం ఉంచు నీకు వీడు కొడుకు నాకు వీడో ఛాలెంజి. లోకంలో ఎందరో కోటిగళ్ళు

కోటిగాడు

వుండొచ్చు కానీ అందరికీ నేను సాయం చెయ్యలేను. కానీ దొరికిన వాడిని, సానపట్టి వజ్రంలా తయారుచేసి, వదులుతాను. వాడె అప్పుడు లోకానికి సాయం అవుతాడు. నీకూ నాకూ వీడు నిజంగా రాజే. రాజే అవుతాడే నామాట నమ్మి నువ్వు వీలా మసలు కుంటావో ఏంచేస్తావో నాకు తెలియదు. కోటిగాడు లేడని చెప్పు. అంతే సరేనా?" ఆప్యాయంగా అడిగింది ఇందిర మూగగా తలూపింది నూకాలు.

"బాబా! నేను మూడు గంట బస్సులో వెళ్ళిపోతాను, అంది.

"నూకాలుని ఓ కంట కనిపెట్టు. వింత రెక్క కొట్టినా తేలకండి" హెచ్చరించింది.

నూకాలు ఏడుస్తూ కోటిగాడిని కౌగలించుకొంది "బాబూ! జాగత్త" అంటూ పరుగున అక్కడి నుంచి వెళ్ళిపోయింది మొగుడినీ, యిప్పుడు కొడుకునీ దూరం చేసుకుని ఈ రాక్షసుల మధ్య ఎలా బ్రతకాలి అన్నదే ఆ తల్లి బెంగ కాని, పిచ్చిది! ఎవరూ లేనప్పుడు— అంతా ఆద రించేవాళ్ళేనని గ్రహించలేక పోయింది!

"టీచరమ్మ ఊరెళ్ళిందంట" అని అంతా చెప్పుకుంటుంటే "అదేమిటండి! పంతులమ్మ చెప్పి పెట్టకుండా వెళ్ళిందట" సూరమ్మగారు రాత్రి భర్తకి తమలపాకులు యీనెలు తీసి యిస్తూ అడిగారు.

"ఆ లీ వుండి వుంటుంది లే" అన్నారు కరణంగారు.


ఇది టీచరెళ్ళిన రెండు రోజులకి తెలిసిన వార్త. నూకాలు పనికి వస్తూనే వుంది. దాని గుండెల్లో ఖాళీ— భయంగానూ లేదు. బాధగానూ లేదు నిండా మునిగిన వాళ్ళకి చలి వేయదట.

"రేపట్నుంచి కోటిగాడ్నిపాలానికంపమను. వాడి బాబుకి ఆర్నెల్లదొచ్చు" కరణంగారు చెప్పారు.

'అలాగే' అంది సూరమ్మగారు. కానీవాడు యింటికి రావడం ఆవిడకిష్టంలేదు. పెద్ద మనిషైన పిల్ల యింట్లో వుంది. దానికా— వాడితో కబుర్లాడ్డం సరదా!

"వాడిని పోనీ కౌలు కప్పగించ కూడ దండీ" సూచించింది భర్తగారికి.

"దక్కలాంటి వాడిని పంపించేస్తే మనపనో! వాడి బాబు వచ్చేదాకా వుండ నీవే" విసుక్కున్నాడుకరణంగారు— "ఈ



ఆడముండలకి తెలివితేటలు శూన్యం'' అని వారి గట్టి నమ్మకాన్ని అప్పుడప్పుడిలా నిజంచేస్తూ వుంటారు సూరమ్మగారు.

''ఏ తమ్ముడేడీ? కనబడ్డంలేదు?'',

''పూరెళ్ళి వస్తానన్నాడు మరి— అటు పూరెళ్ళాడో—ఇటు హైదరాబాదు వెళ్ళాడో, వస్తేకద తెలిసేది?'' సాగదీశారు ఆమె.

''కనీసం తమ్ముడున్నా బాగుండేది?'' అను కొన్నారు సూరమ్మగారు.

''ఒసే సూకాలూ! వాడ్ని వనితో కి పంపు'' అన్నారో శుభముహూర్తాన సూరమ్మగారు.

"ఆడాపడ్డం లేదండమ్మగోరూ! వాడి బాబు వెదుక్కుంటూ పోయాడేమో! వస్తాడని చూస్తున్నా!" కొంచెం కూడా తడపుకోకుండా చెప్పింది సూరాలు.

"బాబునా! పిచ్చిమొహం! చినబాబుని అడుగుతారా, అలా పడిపోతారా!" నవ్వుకున్నారు సూరమ్మగారు.

నిజానికి, కోటిగాడప్పుడు టీచరమ్మ పక్కన కూర్చుని వున్నాడు; డి ఇ ఓ గారి ఆఫీసులో ఇందిర వాడిని యింటికి తీసుకెళ్ళింది. పోలీసు స్టేషనుకు వెళ్ళేముందు వాడిని కూర్చోపెట్టి అన్నీ ఎలా చెప్పాలో చెప్పింది కావలసిన పేపర్లు తీసుకుని పోలీసుస్టేషనులో ఆమె అడుగెట్టేసరికి ఇనస్పెక్టరుకి కాస్త దడ పుట్టింది.

"నమస్కారం" అంటూ ముందుకు వచ్చి, "నా పేరు ఇందిర టీచర్ని వీడు కోటిగాడు. మీరు ఖైదు చేసిన వెంకన్న కొడుకు వీడి దగ్గిర చాలా ముఖ్యమైన సాక్ష్యం ఉంది. అది రికార్డు చేస్తారనీ, వెంకన్నకి జామీనుకి అవకాశం వుంటే యిచ్చి వదులుతారనీ వచ్చాం" అంది.

"రండి - కూర్చోండి" అంటూ కుర్చీ చూపెట్టాడు.

"ఒక క్షణం ఆగితే యీ స్టేట్‌మెంట్ యిస్తున్నప్పుడు వీడి తరఫున సాక్షిగా సంగమేశ్వరరావుగారు వుంటారు యీపాటికి వస్తూనే వుంటారు." ఇందిర మాట పూర్తి కాకుండానే వకీలుగారు రానేవచ్చారు.

కోటిగాడు

"టీచరమ్మా! వీరు అమ్మాయిగోరి తాతగోరు" రహస్యంగా చెప్పాడు కోటిగాడు.

"సంవాలేదు కోటీ! వీరూ మా నాన్నగారూ చాలా స్నేహితులు" ధైర్యం చెప్పింది ఇందిర.

స్టేట్‌మెంట్ తతంగం పూర్తయాక "తప్పకుండా మరి ఇంత బలమైన సాక్ష్యం ఇచ్చాక వాణ్ణి లోపలేం వుంచుతారు!" వకీలుగారు జామీనుకి పూనుకుంటూ అన్నారు. వారెంత ప్రాచీనంగా కనిపిస్తున్నారో - వారి మనస్సంత విశాలమైనది. గాంధీవాదులు. ఇనస్పెక్టర్ ముఖం చిన్నబోయింది. "మేం ఏంచేస్తాం సార్! అగ్రహారాల పెద్దల మాటకి - తిరుగుండదు. కొన్ని ఒప్పుకోక తప్పదు ఒక్కమాట! వీడిని తక్షణం వూరికి పంపకండి ఆసలు వాళ్ళని తీసుకొచ్చాకచూద్దాం. అది వాడి ఉనికికి మంచిది" సూచించాడు ఇనస్పెక్టరు.

"మీ ఇష్టం. నా యింట్లో ఉంటాడు. తోటపని కెలాగా ఒకడు కావాలి అమ్మాయి ఇందిరా! వీడిని నా కొదిలెయ్! నువ్వా అబ్బాయి సంగతి చూడు" అన్నాడు వకీలుగారు.

"సరె పెదనాన్నగారూ! నేను కాగితాలన్నీ సిద్ధం చేశాను. గెజిటెడ్ ఆఫీసర్ సంతకాలు కావాలంటే డి. ఇ. ఓ. గారి దగ్గరకెళ్ళి మిగిలిన పని పూర్తి చేస్తాను" అంది.

"వెంకన్నా! నీ కొడుకుని పదేళ్ళపాటు పనిమాట తలపెట్టనివ్వకు. వాడు చదువుకుంటాడు ఇదిగో, ఇక్కడ వేలిముద్ర వెయ్యి" ప్లీజ్ ఇనస్పెక్టర్" అంటూ ఇంకు ప్యాడ్ అడిగి అందుకుంది ఇందిర

"గుడ్! మిమ్మల్ని చూస్తుంటే మాకు సిగ్గుగావుంది మేడం మేం బలవంతాన వేయించాం వేలిముద్ర- అదీ వాళ్ళ వాడి చేతనే!" నెమ్మదిగా అన్నారు ఇనస్పెక్టరుగారు.

"అంతా రాజకీయాల మహత్యం మీరేం చేస్తారు? ఈ వేలిముద్ర వాడి జీవితానికి వెలుగుదారి ముద్ర వెంకన్నా నీ పెళ్ళాం బాగుంది. నువ్వు అయ్యగారితో వెళ్ళు. త్వరగనే ఇంటికి వెడదువుగాని కాని అయ్యగారికి చెప్పకుండా వెళకు వెర్రోతెల్తావు" నవ్వింది ఇందిర

"బాబు నే వెళ్తానయ్యా!" కోటిగాడు కంటనీరు రాగా, ఇందిర వెనక నడిచారు ఇద్దరూ రిక్షా ఎక్కి కూర్చున్నారు కంటికి కనుమరుగయే దాకా అలాగే చూస్తూ కూర్చున్నాడు వెంకన్న.


"పదరా! నా కారు చూడలేదు కాబోలు నువ్వు! అమ్మాయి చాలా గట్టిదిరా! పట్టిందంటే బింకపిశాండం పట్టు. సాధించేదాకా వదలదు వాళ్ళనాన్న, చిన్నప్పుడు ఏమనేవాడో తెలుసా, "దీనికి ఏ కాళీ, చండీ, దుర్గ పేర్లు పెట్టవలసిందిరా పొరపాటున" అనేవాడులే"

అవేం వెంకన్నకి వినబడడం లేదు కీలుబొమ్మలాగా వకీలుగారి వెంట పోలీసు స్టేషన్ దాటి బయటికి నడిచాడు. వాడికి స్వేచ్ఛ చిక్కిందన్న సంతోషం కంటే- కొడుకు దూరమై పోతున్నాడన్న బెంగ ఎక్కువగా వుంది!

"కొంప మునిగిందయ్యా హెడ్డూ! ముందు వ్యాన్ సిద్ధం చెయ్- అగ్రహారం పద..." అరిచాడు ఇనస్పెక్టర్!

"మందీ మార్బలంతో కంటే, నైసుగా ముందా పోలిగాడ్ని పట్టావాలిసార్!" సూచించాడు హెడ్డు.

"గుడ్. అదీఐడియానే...వెళ్దాం పనిమీద. ఇదేదో సవ్యంగా తోసేస్తే ఉన్న ఉద్యోగం ఊడదు." గొణుక్కున్నాడు ఇనస్పెక్టర్...



“పిగోళ్ళ ప్రాణాలు కొరుక్కు తినాలని మాకేం సరదా కాదు. కాని గొప్పోళ్ళ నమ్మక్ని బ్రతకనివ్వరే! అదీ వొచ్చిన చిక్కు” అనుకుంటూ వెంకన్న ఫైలు పైకి తీశాడు ఇనస్పెక్టర్.

* * *

డి. ఇ. ఓ. గారి ముందు సగర్వంగా కూర్చుంది ఇందిర. “అన్నీ సవ్యంగా వున్నాయి మీ సీలు వేసేస్తే పీడిని హెడా బాదులో వదిలి నేను డ్యూటీలో చేరుతాను” నవ్వుతూ అంది ఇందిర.

“అమ్మాయి! నీలాంటి టీచర్లు చాలా

కోటిగాడు

అరుదమ్మా! ఆ అగ్రహారంలో నిలదొక్కుకోడమే కాదు... చాకు లాంటి కుర్రాడికి కొత్త వెలుగు చూపుతున్నావు. నీ ధైర్యానికి మెచ్చుకోవాలి" అంటూ ఆఫీసు సీలు వేసి సంతకం చేసి, కాగితాలు ముందుకు తోశారు డి. ఇ. ఓ. గారు.

"పట్టు విడుపుగా వుంటే లాలోచీ పట్టు విడవక పోవడం పోరాటం సార్. అదే నా మోటో. ఇక ఆ వూరు ముందు పట్టుదలగా వెళ్లాను. ఇప్పుడా పట్టుదల కాదు సరికదా, ఆ వూరు వదలడానికి వీలులేని కారణం వుంది కూడా. అది తరువాత. మీ సహకారానికి నా థాంక్స్ సార్. పెద్దలు చేయూత నిస్తేనే మాలాంటి వాళ్ళం ఏదైనా ధైర్యంగా ముందడుగు వేసేది. కోటీ! సార్‌కి నమస్కరించు" అంది. కోటిగాడు నమస్కరించాడు! "గుడ్ యంగ్ బాయ్! ఈసారి యంగ్ మాన్‌గా కనిపించు. ఆల్ ది బెస్ట్!" అని భుజం తట్టారు డి. ఇ. ఓ. గారు.

ఇందిర కోటిని తీసుకుని గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కేసింది. ఆలస్యం అమృతం విషం అనాటి మాట. కాని, కోటి విషయంలో, ఆలస్యం ప్రాణాలు కావచ్చు అదే ఆమె భయం. ఊళ్లో గోపాలకృష్ణ చేయి ఏమాత్రం వున్నా చిక్కులు పెట్టక మానడని ఇందిరకు బాగా తెలుసు.

దారి పొడుగునా కోటిగాడికి స్కూలు జీవితాన్ని గురించి చెప్తూ ఉత్సాహపరుస్తూనే వుంది యిందిర. "కోటీ! ముళ్ళబాట వెంట నడిచిన వాడికి రహదారి కొట్టిన పిండి కాని, రహదారి మీద సాగి ముళ్ళబాట పడితేనే కష్టం. నువ్వు ఇప్పటిదాకా ముళ్ళబాటనే సాగవలసి వచ్చింది. కానీ ఇప్పుడు రహదారి పడుతున్నావు. నువ్వు పయనించవలసిన దూరం చాలా వుంది. గమ్యం చేరడం అనుకున్నంత సులభం కాదు కోటీ—ఓర్పు కావాలి, పట్టుదల కావాలి." బోధించింది.

స్టేషన్ నుంచి ఇందిర, తిన్నగా టాక్సీ చేసుకుని పబ్లిక్ స్కూలుకి వెళింది. హైదరాబాద్‌లో పనులన్నీ ముగించేనాటికి కోటిగాడు ఎనిమిదవ తరగతి పరీక్షకు — సిద్ధం అయ్యాడు. "నీకేం భయం లేదు" అని ధైర్యం చెప్పి హాల్లోకి పంపింది ఇందిర.

ఆదే వాడి తొలి విజయం. ఆది మొదలు కోటి వెనుదిరగలేదు, హాయిగా ప్రభుత్వం అందించే సదుపాయ ధర్మమా అంటూ పబ్లిక్ స్కూల్లో విద్యార్థిగా చేరిపోయాడు కోటి. తృప్తిగా నిట్టూర్చింది ఇందిర.

ఆమె ప్రిన్సిపాల్‌తో ప్రత్యేకంగా కోటిగాడి పరిస్థితి వివరించి చెప్పింది. తను తప్ప వాడికి ఎవరూ గార్డియన్స్ లేరనీ, ఎక్కడికి పంపవద్దనీ, ఎప్పుడైనా వచ్చినా సకేలుగారూ వస్తారని చెప్పి వీడ్కోలు పుచ్చుకుంది.

ఇన్నాళ్ళూ ఎంతో ఉత్సాహంగా ధైర్యంగా వున్న కోటిగాడికి టీచరమ్మగారు వెళ్ళిపోతున్నారనేసరికి ఒంటరితనం అనిపించి భయం వేసింది. "టీచరమ్మా" అంటూ ఆమెను గట్టిగా వాటేసుకుని గొల్లు మన్నాడు.

"ఛ.. అలా ఏడవకు కోటీ! చూడు! నీకు నున్నగా మీసాలుకూడా వస్తున్నాయి." అంటూ వాడి మీసం చూపి నవ్వింది ఇందిర.

"చక్కగా చదువుకోవాలి. అంతే ఇంకే ఆలోచనా నీకు అక్కరలేదు అమ్మనీ, నాన్ననీ నేను చూసుకుంటాను. అహమ్మద్ బాబా చూసుకుంటాడు. సత్య ప్రయోజకుడివి కావాలి. అది ముఖ్యం కోటీ! వస్తాను..." చిన్నగా వున్న గెడ్డం తట్టింది ఇందిర. కోటిని అక్కడే ఆపేశాడు గూర్ఖా. అలాగే నిలబడి పోయాడు కోటిగాడు. తనని ఒంటరి వాడినిచేసి అందరూ వెళ్ళిపోయినట్టనిపించిందా క్షణంలో. టీచరమ్మకూడా పరిగెత్తి పోదామనిపించింది. చెవులు దద్దరిల్లేలా గంట మోగడంతో అడుగులు మెల్లగా వేస్తూ వెనుదిరిగాడు కోటి. గంట ఆగకు— కోటి పరుగు అందించుకున్నాడు— తనుండే హాస్టల్ వైపు.

పరుగులు పెడుతున్న పిల్లల గుంపులో కలిసిపోయాడు కోటిగాడు. గూర్ఖా గేటు మూశాడు. సూర్యుడు అస్తమిస్తున్నాడు. ఎర్రని వెలుగు ఆకుపచ్చని చెట్లు నెత్తిన గమ్మత్తుగా మెరుస్తోంది.

చూస్తుండగానే చీకట్లు అలుముకున్నాయి. హాస్టల్ గదుల్లో ఒకటే అరా దీపాలు వెల్గడం మొదలు పెట్టాయి.

తిరుగు ప్రయాణంలో బస్సులో జోగుతూ కూర్చున్న ఇందిర మనస్సులో కూడా వెల్గులు విస్తరిస్తున్నాయి. ఆమె పెదవులపై సాధించిన దానికి నాందిగా చిన్నినవ్వు తృప్తిగా వెల్సింది.

7

కాలచక్ర భ్రమణంలో ఓ దశాబ్దమో, దశాబ్దంన్నరో చాలా తక్కువ. కానీ, ఓ దేశ చరిత్రలో అది కొంత ప్రాముఖ్యం వహించవచ్చు. అదే ఒక వ్యక్తి జీవితంలో ఎంతో చరిత్ర నడిపి వుండవచ్చు కదా!

ఆ కాలం అగ్రహారంలో చాలామార్పులని తీసుకు వచ్చిందనే చెప్పాలి. అంటే, పూరిళ్ళు మేడలై పోలేదు కానీ మేడల మీద మేడలు లేచాయి కొందరి పొలాలు కొందరి పొలాల్లో కలిసిపోనూ పోయాయి దేశంలో వచ్చిన చాలా మార్పులు అగ్రహారంలోకింకా రాలేదుగాని, అప్పుడప్పుడూ డొక్కు బస్సులకి తోడుగా ఒకటీ అరా కారు వచ్చి పోడానికి కాంట్రాక్టు రోడ్లు ఏర్పడ్డాయి. పోస్టాఫీసు వచ్చింది. ఆస్పత్రి కాస్త పెద్దదైంది. కరణంగారికి కాలు కాస్త విరిగి సరిగ్గా అతుక్కోక, చేతికి కర్ర వచ్చింది. సూరమ్మగారికి చెంపలూ నెరిశాయి అయితేనేంగాక? పూరి హరిజన వాడ మటుకు ఎక్కడ విసిరేశారో అక్కడే వుంది వాళ్ళలో నాయకుడన్నవాడు, కాస్త పూనకుని సూరాలమ్మకో గుడి కట్టించాడు - అదొక్కటే లోటైనట్టు.

పోలిగాడిని పోలీసులు పట్టుకెళ్ళి వుంటే నిజం కక్కిస్తే — భగవంతుని దయవల్ల కరణంగారి బావమరిది కొన్ని రోజులు కటకటాల వెనక కూర్చొని బయటపడ్డాడు కరణంగారి పని పాటలు చూస్తూ కాస్త బుద్ధిమంతుడైనట్టు కాలక్షేపం చేస్తున్నాడు. "ఎన్నికలొస్తే నిలబడాలన్న ఆశమటుకు చావడంలేదు గోపాలకృష్ణకి అక్కడిదాకా వచ్చేసరికి కరణీకం కంటే మినిస్టరీహోదా కాస్త బాగుంటుందేమోనన్న ఆశ కరణంగారికీ పోలేదు.


స్కూలుకి కష్టపడి గ్రాంటు పట్టి, గట్టి కొంపకి బాధ్యత పూని కట్టించిన ఘనత ఇందిరకే దక్కింది. ఎన్ని ట్రాన్స్‌ఫర్లు తెప్పించినా, గోపాలకృష్ణ ఇందిరని గెలవలేక పోయాడు ఇన్ని సంవత్సరాలలో, చిత్రం ఏమిటంటే, కోటిగాడిని బాగుచేసిన పాపానికి సూరమ్మగారు మటుకు ఇందిరని క్షమించలేదు! దీనితో తన తండ్రి కూడా చేయికలిపి ద్రోహం చేసినందుకు ఆమె మరీ బాధపడి పోయారు. "ఏరాతమ్ముడా ఆలా గాజులుతొడిగించుకూర్చున్నావు!" అంటూ తమ్ముడ్ని చాలాసార్లు ఏడ్వేపాచేశారావిడ.

ఈ కాలంలోనే ఏలెత్తి వింగిలాకుమీద కాలేసినట్టు — అతి జాగ్రత్తగా వెతికి మహాలక్ష్మికి పెళ్ళి చేశారు. బంగారు తీగె లాంటి మహాలక్ష్మితో చలాకీతనం పోయింది కోటిగాడు కళ్ళపడడం మానేశాక; చాలాసార్లు నిలదీసి సూరాలుని అడిగింది— నిజంగా వాడు పారిపోయాడా— అని. కానీ టీచరమ్మ చెప్పినట్టు అన్నీ సవ్యంగా ముగిసేదాకా బయట పడలేదు సూరాలు. కృష్ణుడు మామయ్య ఆడే మోటు సరసాలు జుగుప్స కల్గిస్తున్నా తల్లితో చెప్పుకోలేని యిరుకున పడిన మహాలక్ష్మికి పెళ్ళి అనేసరికి, ఎంతో దిగులు ముంచుకొచ్చింది. పెళ్ళి మాట విని, ఆమె, తనూ కోటీ తిరిగినచోట్లు కలబోసి తిరిగింది. ఎక్కడ కూర్చున్నది, అక్కడే కూలబడి ఏదో తెలియని ఆలోచనలో పడిపోయేది. స్కూల్లో చేరి కోటిగాడు చదువుకుంటున్నాడని తెలిసినప్పుడు ఓ పక్క సంతోషమైంది మహాలక్ష్మికి. ఓ పక్క నేస్తగాడు దూరమైపోయినట్టు బాధపడింది. జరిగిన సంగతులలో తనతండ్రీ మామయ్యా చేసిన అన్యాయాలు తెలిసినప్పుడు వారిపట్ల తిరస్కార భావం ఏర్పడింది మహాలక్ష్మికి. ఇదేం మనుషులు? వీళ్ళు టీచరమ్మ బావాల ముందు తల ఎలా ఎత్తి తిరగగల్గుతున్నారు? అనుకునేది. వాళ్ళు చేసిన పనులకి తను సిగ్గుతో కుంగిపోయేది. తనవల్ల కోటిగాడు తిన్న తన్నులు, పడిన మాటలు జ్ఞాపకం వస్తే కంటనీటి పొర కమ్మేది "వయసొచ్చిన పిల్లవి" అంటూ యిక ఒడపిలకి మగాళ్ళతో పోడం ధ్యాస తప్పించి వేరే ధ్యాస వుండదన్నట్టు మాట్లాడే అమ్మ అంటే కూడా మనస్సులో అసహ్యం గూడుకట్టుకుంది మహాలక్ష్మికి. టీచరమ్మకి ఉత్తరం వచ్చినప్పుడల్లా ఏదో వంకని స్కూలుకి పరుగెత్తేది—మహాలక్ష్మి—కోటిగాడి వార్తలు తెలుసా యని. బాబా నవ్వుకునేవాడు. "బేటీ" అంటూ స్కూలు ఫోటోలు చూసి "మన కోటిగాడేనా?" అని వింత పడేది మహాలక్ష్మి వాడు చదువులోనే కాదు, ఆటల్లో కూడా ఫస్టు తెలుసా? ఎంతో గర్వంగాచెప్పే టీచరమ్మని చూసి "నాకు యిలాంటి అమ్మ ఉండి వుంటే". అనుకునేది మహాలక్ష్మి. "అమ్మా" అంటూ కోటిగాడు తల్లికి రాసిన ఉత్తరాలు "నేను చదివి చెప్తా" నంటూ లాక్కొని చదివి ఆనందించేది. అందులో కాని వాడు "అమ్మాయిగారెలా వున్నారు? నన్ను పూర్తిగా మరిచిపోయి వుంటారు" అని ఉంటే, మహా మురిసిపోయేది.

"నేను అడిగానని రాయండి టీచర్" అనేది.

కోటిగాడు డిగ్రీ పుచ్చుకుని ఫోటో పంపడం, మహాలక్ష్మి అత్తగారింటికి తరలి పోవడం ఒకరోజే జరిగాయి. వాడు భారత దర్శన్ యాత్రకు వెళ్ళాడు. నిజానికి వాడి మనసు పూరుకోసం తహ తహ లాడుతూంది. కాని లక్ష్యం యింకా చేరలేదు తను. అదే వాడిని నిలదీస్తూంది

(ఇంకా వుంది)



28 భాషల్లో 'రూట్స్'

అలెక్స్‌హేలీ అనే నీగ్రో రచయిత పన్నెండు సంవత్సరాలు కష్టపడి, శ్రమపడి ఆరొందల పేజీల నవలను వ్రాసి, దానికి "రూట్స్" అని పేరు పెట్టాడట. ఈనవల 28 భాషల్లోనే అనువదించబడి అశేష ప్రజాదరణ పొంది కొన్ని కోట్ల రూపాయలు (ఒక డబ్బు లెక్కలో, గడించిందట. ఈ కథను యథాతథంగా ఓ సినిమాగా తీస్తే అది పదిగంటల కాలం చూసేలా వచ్చిందట. దీన్ని ఎనిమిది భాగాలుగా విభజించి టి. వి. లో అమెరికా చూపితే 30దేశాల వారు చూసి తన్మయత్వం చెందారట.

పురుషులు పాలిచ్చే అవకాశం !

పురుషులకు కూడా స్త్రీలకు వలెనే పాలిండ్లు రావడానికి నూటికినూరుశాతం అవకాశమున్నదనీ, వారు తమ పిల్లలకు ఎంచక్కా పాలివ్వగలరనీ అమెరికన్ శాస్త్రజ్ఞులు అంటున్నారట. ఒక రకమైన మందు ఇంజక్షను ద్వారా పురుషుని శరీరంలోకి ఎక్కిస్తే, వక్షోజాలు పుటకరించి, పొంగి, పాలతో నిండి పోతాయని వారంటున్నారట. పాలివ్వడంతో పాటు కనడం కూడా పురుషులే చేస్తే ఇక పురుషులనే స్త్రీలని అనవచ్చుకదా!

అనంతపురంలో మెదడు వాపు !

భయంకరమైన మెదడు వాపు వ్యాధి అనంతపురం ప్రాకిందట. ఇప్పటికి 23 మందిని ఆసుపత్రిలో చేర్చుకుంటే అప్పటికే యిద్దరు చనిపోయారట. గురదతో కూడి జ్వరంరావడం, తల నొప్పి, వీపునొప్పి వుండడం, జ్వరం పరసరా పెరిగి పోవడం వంటి లక్షణాలు వుంటాయట. ఈమెదడు వాపువ్యాధి నుంచి బ్రతికిబయటపడ్డం కష్టమట.

హాలా హలాన్ని సృష్టించిన ఆలుమగలకలహం

విశాఖపట్నానికి 50 కిలో మీటర్ల దూరంలో వున్న నల్లబిల్లి గ్రామవాసి అప్పారావు భార్యభర్తతో పోట్లాడి పుట్టింటికి వెళ్ళి, మగడు ఎంత బ్రతిమాలినా, తిరిగిరానని భీష్మించుకు కూర్చుందట. దాంతో అప్పారావుకు వెర్రెత్తి, పటకాకత్తితో తన భార్యను, మామగారిని, అడ్డొచ్చిన యిద్దరు బంధువులను చంపేసి, తానూ మెడమీద అదే కత్తితో పొడుచుకుని, విశాఖపట్టణం కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో చేర్చబడ్డాడట.

ఈత మానేస్తే చావు !

అట్లాంటిక్ మహాసముద్రంలో వుండే చేపలలో మాక్రేల్ అనే చేపలు జీవితం అవి యీదుతూ వున్నంతకాలమే బ్రతుకుతాయట. వాటి జీవితం అవి యీదడం మీదనే ఆధారపడి వుంటుందట.

అడ్డం తిరిగిన దొంగ !

పశ్చిమజర్మనీకి చెందిన కొలన్ నగరంలో ఆల్ఫ్రెడ్ ష్మిడ్ అనే బందిపోటు దొంగ 62 సంవత్సరాల వయస్సున్న గెర్‌హార్డ్ క్లెయిన్ అనే అతని యింట్లో జొరబడడంతోనే ఆ వృద్ధుడు చేతులు రెండూ జోడించి "బాబూ ఇరవై వేల పౌనులు నా వద్ద వున్నాయి. ఇంద తీసుకో" అని నైవేద్యం పెట్టాడట. ఆనకాతన్ని పోలీసులు పట్టి బంధిస్తే కోర్టులో తాను దొంగతనం చెయ్యలేదనీ, ఆ వృద్ధుడే తనకై తాను ఆడబ్బు బహూకరించాడని వాదించాడట. కోర్టు ఒప్పుకుని ఇంట్లో జబర్దస్తీగా తుపాకితో చొరబడినందుకు రెండేళ్ళ శిక్ష విధించి, ఆడబ్బు మాత్రం అతనికే చెందుతుందన్నదట. స్వభాషా.

పట్టెమంచం తెచ్చిన తంటా !

మహారాష్ట్రకు చెందిన సాంగ్లీ అనే వూరిలో రఘునాథ్ అనే అతను పెళ్ళిచేసుకుని ఆ పెళ్ళిలో మామగారు తనకు యిస్తానన్న పట్టెమంచంయివ్వలేదని రోజూ తన పద్నాలుగేళ్ళ భార్యను సతాయించి, ఆ రోజు సతాయింపుతో సంతృప్తి చెందక ఆమె మీద కిరసనాయిలు పోసి నిప్పంటించి చంపేశాడట.

నిద్రలో ప్రమాదం

మిర్యాలగూడాకు చెందిన పూసలపాడు గ్రామవాసి లింగయ్య అనే అతను రెండెడ్ల బండిలో నిద్ర పోతూ బండిని తోలుతూ వుండగా బండిలోంచి జారికిందపడి, ఈ బండిక్రిందేపడి నలిగి చనిపోయాడట మార్చి ఒకటో తారీఖున.

రంగు రంగుల హోలీ :

కొన్ని అపూర్వమైన సంఘటనలు, కొన్ని దేశాలు మానవుల మనస్సులోని విద్వేషాలను, విభేదాలను పోగొట్టి వినోదానందాలతో విలసిల్లేట్టు చేస్తాయి. అలాంటిది హోలీ పండుగ. మానవులు ఒక్కటిగా చేసే ఇలాంటి పండుగలు లేకపోతే మనం మరింత గొంతులు కొరుక్కునే రక్కసులవుతామో అని నాకు భయమేస్తూంటుంది అప్పుడప్పుడు ఆ భయం

రంగులాడుదాము రంగహోళి
చెమ్మకేళిరే హోళీ,
ఉంగరాల జుట్టుమీద హోళి
చెమ్మకేళిరే హోళీ,
రంగు పోసి పోతాను హోళీ
చెమ్మకేళిరే హోళీ,
బొంగరాల బండ్లమీద హోళీ
రంగు పోసి పోతాను హోళీ

అని శ్యామ ఖేళిరే హోళీ-అనే హిందీ వాక్యం అపభ్రంశమైన చెమ్మకేళిరే హోళీ అనే పల్లవితో జంట నగరాలలో పాటక జనం పాడే పాటలు,

హోళీ పండుగ వచ్చినాదే
రాజమ్మా రాజమ్మో
హోళీఆట ఆడుదామె
రాజమ్మా రాజమ్మో
రంగులుదెస్తి రవిక దెస్తి
రాజమ్మా రాజమ్మో
మేలైన చీర దెస్తి మంచి నగలు దెస్తి
రాజమ్మా రాజమ్మో
హోళీ ఆట ఆడదామే
రాజమ్మా రాజమ్మో

అని కొంచెం శృంగారం ముదిరిన కోటిగాడు అంటే,

మానాన్న వచ్చి జూచే
రాజయ్యా రాజయ్యో
నాకూ నీకూ ఒక్కటే దండన
రాజయ్యా రాజయ్యో
రంగులొద్దు రైకలొద్దు
రాజయ్యా రాజయ్యో
మేలైన చీర లొద్దు
రాజయ్యా రాజయ్యో

అంటూ వన్నెలాడి నాన్న భయం చూపుతూ పెద్దబుద్ధి ఉసిగొలిపే పాటలు, హోళీ పట్టీలతో అత్తవారింటికి పోతున్న కొత్త పెళ్లికొడుకుల సంతోష సంభ్రమ ధ్వనులూ వింటూంటే కొంత తగ్గుతుంది. ఈ హోళీని ఫాల్గుణోత్సవమనే పేరుతో విచ్చలవిడిగా రంగులాడే గాథాసప్తశతిలోని దృశ్యాలు కనులకట్టి కొంత ఊరట కలుగుతుంది. నాయకులు కూడా ఈ పండుగను సామరస్యాభివృద్ధికి వినియోగించుకోడం మరింత సంతోషకరమవుతుంది. ఆబాలవృద్ధం ఆపండిత పామరం రంజకమైన ఈ వసంతోత్సవం, హోళీ కన్నుల పండువుగా, వీనుల విందుగా జంట

హైదరాబాదు నోట్‌బుక్

నగరాలలో జరిగింది. స్త్రీలు, పురుషులు, పిన్నలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ, బుక్కాలు కొట్టుకుంటూ, చివరకు కందెన వంటివి ముఖాలకు పులుముకుంటూ వినోదం కలిగించారు. గ్రీన్‌లాండ్స్‌లో జరిగిన హోళీ వేడుకల్లో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, తక్కిన మంత్రులు, ప్రముఖులు, జవాహర్ బాల భవన్ గిరిజన బాలికలు, హిందూ ముస్లిం శిఖ్ స్త్రీలు పాల్గొన్నారు. ఈ వేడుకలు దాదాపు గంటన్నరసేపు జరిగినవి. ఆర్య సమాజంవారు గొప్ప ఊరేగింపు జరిపారు.

మంత్రి శ్రీ బాగారెడ్డి రాజీనామా :

కర్నూలు జిల్లా మంత్రాలయంలో హరిజన శాసనసభ్యుడు శ్రీ ఈరన్నకు ప్రవేశం ఇవ్వక అవమానించారనే వదంతులు విధానమండలి లోను, పార్లమెంటు ఉభయసభలలోను గలాభాకు కారణం కావడం అందరికీ తెలుసు. శ్రీ ఈరన్న మంత్రాలయం రాఘవేంద్రస్వామి సమాధి ఆలయంలో ఇప్పుడు పంచాయతీ రాజ మంత్రి శ్రీ బాగారెడ్డి కూడా వున్నారని, ఆయన సమక్షంలోనే ఇది జరిగింది గనుక ఆయన దీనిని నిరోధించలేక పోయారు గనుక మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష సభ్యులు పలు పురు గోల చేశారు. ఈ దుమారాన్ని పురస్కరించుకొని శ్రీ బాగారెడ్డి మార్చి 14వ తేదీన మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. పంచాయతీ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి కూడా తన పదవికి రాజీనామా యిచ్చారు.

నేను పార్లమెంటరీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఈరన్న, మరి నలుగురు శాసనసభ్యులు రాఘవేంద్రస్వామి మఠానికి వెళ్ళాము. మఠనిర్వాహకులు ఆలయ మర్యాదలతో మాకు స్వాగతమిచ్చారు. అది హారతి సమయం. మేమంతా హారతి కోసం ఎదురుచూస్తున్నాము. ఈరన్న ఎప్పుడు వెలుపలకి వెళ్ళాడో, దేవాలయం తలుపులు ఎప్పుడు మూశారో మాకు తెలియదు. ఆయనను లోపలికి ఎందుకు ఎవరు రానివ్వలేదో కూడా తెలియదు. తర్వాత తెలిసింది. నేను హరిజనోద్ధరణకు హృదయపూర్వకంగా కృషి చేస్తున్నవాడిని. పంచాయతీ సమితులలో హరిజన, గిరిజనులకు కొన్ని స్థానాలు కేటాయించాలనే బిల్లు సిద్ధపరచింది నేను అని ఆయన అన్నారు. నేరమొక్క చోట, నింద మరొక చోట అనే సామెత ఉండనే ఉంది కదా!

ఉపశ్రుతి :

“ఘన మనుషులు, గొప్పవారు అందరూ అగ్రకులజులు కాదు, దాదాపు అంత్య కులజులే. శ్రీ కమఠం పణ్మఖం హరికథలు చెప్పారు. గదా, శ్రీ ఎంగిపుడి శర్మ నిర్బద్ధ భారతం అర్థ శతాబ్దంకిందే అవతరించింది గదా! మరి అగ్ర వర్ణాలవారు మమ్మల్ని ఎందుకు గుర్తించరు?” అనడిగాడు ఒక హరిజన మిత్రుడు. సంఘంలో ఎవడు తోసుకుని ముందుకు వస్తాడో తన ప్రతిభతోగాని, బలంతోగాని, వానిని గుర్తిస్తారు. అప్పటి మునులనేకాదు. ఇప్పటి ప్రముఖులనూ అంతే. అలా పైకి వచ్చిన వారు తమ వర్గానికి దూరం కాకూడదు. అప్పుడే బేధాలు పోతాయి, అన్నారు ఒక ప్రక్కన వున్న పెద్ద మనిషి.

— తిరుమల రామచంద్ర




డా॥ మహీధర నళినీమోహన్

సైన్సులో సరదాలు

వస్తాదు ఎత్తలేని కారుముక్క

మా చిన్నతనంలో మా బడిలోకి ఒక వస్తాదుగారు వచ్చారు ఆయన రామ్మూర్తిగారి శిష్యుడనని చెప్పుకున్నారు. ఆయన బల ప్రదర్శనం ఆశ్చర్యకరంగా జరిగింది. గొలుసులతో ఆయనని కట్టేస్తే, గట్టిగా ఊపిరిపీల్చి, రొమ్ము పెంచి గొలుసులు




చదరపు కార్కుముక్క

తెంపేశారు. ఇనపరేకు రెండు చేతులతో వంచేశారు. లారీక్రతో దండల మీద కొట్టుకుని విరగ్గొట్టేశారు. నోటితో ఉఫ్ మని ఊది సోడాబుడ్డిలోని గోలిని లోపలికి తోసేశారు!

అటువంటి గొప్పవస్తాదు కూడా చిన్న కార్కు ముక్కని ఉఫ్‌మని ఊది తోసెయ్యలేని చిన్న గమ్మత్తు ఒకటి చూపిస్తాను.

దీనికి కావలసిన వస్తువులు:—1. ఖాళీ దారపు బండి, 2 ఒక కార్కుముక్క, 3. ఒక గుండు సూది. పాత కార్కుముక్కలో నుంచి సుమారు 2 అంగుళాలు × 2 అంగుళాలు సైజుగల ముక్కని కత్తిరించు దాని మధ్యలో ఒక గుండు సూది గుచ్చు.

దారపుబండి (క్రింది)కి మధ్యనున్న రంధ్రంలో గుండుసూదిని వేలాడదీస్తున్నట్టుగా కార్కుముక్కని దారపుబండి మీద బొమ్మలో చూపించినట్లు పెట్టు.




గుండుసూది దారపుబండికి గుచ్చుకోకుండా కేవలం వేలాడుతూ ఉంటుంది. కార్కుముక్క, గుండుసూది కలిపి మొత్తం ఎంత బరువుంటుంది? మహా అయితే రెండు గ్రాములు. ఇంత తేలికైన కార్కుని చిన్న పిల్లవాడు కూడా నోటితో గాలిఊది తోసెయ్యగలడని ఒప్పుకుంటారు కదా? కాని మన కార్కుముక్కని కండలు తిరిగిన, వ్యాసాలు మెలివేసిన మహా మహా వస్తాదులు కూడా దారపుబండికి అడుగున ఉన్నచిల్లు దగ్గర నోరు పెట్టి, రంధ్రంలోంచి నోటితో గాలిఊది, బయటికి తోసెయ్యలేరు అంటే నమ్మగలరా?

గాలిఊదినకొద్దీ, కార్కుముక్క దారపు బండికి బల్లిలా అతుక్కుని ఉండిపోతుంది! ఎంతబలంగా గాలి ఊదితే అంతబలంగానూ అతుక్కుపోతుంది!


ఇంకో తమాషా? దారపుబండి చిల్లులో నుంచి గాలి ఊదుతూ, బండిని తలకిందులు చేసినా కార్కు ముక్క కిందపడిపోదు. పైపెచ్చు, గాలి ఊదడం ఆపేస్తే కింద పడిపోతుంది!

ఈ విడ్డూరానికి కారణం ఏమిటో తెలుసా? కొద్దిగా ఓపిక పట్టండి మరో ఐదు గారడీల తరవాత చెప్తాను





శ్రీ 'రాళ్లపల్లి'వారి కాలధర్మం



తెలుగు కన్నడ సంస్కృత భాషలలో పండితులు, గొప్ప సంగీత శాస్త్రవేత్త, ప్రసిద్ధ విమర్శకులు, తిరుపతి దేవస్థాన ఆస్థాన విద్వాంసులు అయిన శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు తమ 86వ యేట బెంగళూరులో మార్చి 11న యిహలోక యాత్ర చాలించారు. మైసూరు కళాశాలలోను తిరుపతి ప్రాచ్య భాషా సంస్థలోను పదవులను నిర్వహించిన రాళ్లపల్లి వారు అన్నమాచారి కీర్తనలను సంస్కరించి ప్రచురించారు. 1974లో మద్రాసు సంగీత అకాడమీకి వారు అధ్యక్షత వహించారు. సంగీత సాహిత్యం రెంటిలోను ప్రజ్ఞావంతులైన వీరు భారతి, ఆంధ్రపత్రికలలో పెక్కు పరిశీలనాత్మక పరిశోధనాత్మక, విమర్శక వ్యాసాలు వ్రాశారు. తెనుగు వారికి గర్వకారణమైన, కన్నడం వారికి ముద్దుబిడ్డ అయిన అనంతకృష్ణశర్మ గారి పేరు ఆచంద్ర తారార్కం వుంటుంది.

సాపేక్ష సిద్ధాంతాచార్యుడు ఐన్‌స్టీన్!

(7వ పేజీ తరువాయి)

గ్రహ గరుల కనుగుణంగా, ఆకాశం – (అవకాశం అని గాదా అనొచ్చుకదా) వొంగులోందని - సెకనుకు 186 వేలమైళ్ళ వేగంలో ప్రయాణం చేసే కాంతి వేగంకన్నా సృష్టిలో మరో వేగం వుండదని – యీ కాంతివేగానికి దరిదాపులకు చేరి ప్రయాణం చేసే వస్తువులకు "సైజు" తగ్గిపోతుందని- వాటికి సంబంధించి కాలం తాపీగా నడుస్తుందని చెప్పి; మహా మహా శాస్త్రవేత్తల ముగ్గురున గూడా రెండు వేళ్ళ నెత్తించిన ఐన్‌స్టీన్‌గారి కీర్తి ప్రతిష్ఠ ఎంత గొప్పవంటే 1933 లో "నాజీలు" చేత గెంటివెయబడ్డ, ఆయన అమెరికాలో వుంటూ 1940లో అమెరికన్ పౌరుడైన తర్వాత గూడా 1952 లో అప్పటి ఇజ్రేల్ అధ్యక్షుడు దివంగతుడైతే- యూదులం, ఆల్బర్ట్ని "మీరు రండి మేము మా దేశానికి రాజ్యాధినేతగా మీకు పట్టం కడతాం" అని ఆహ్వానించారు. శాస్త్రేతర రంగంలో కూడా యింత ప్రసిద్ధుడు మరొకడు లేడనే చెప్పుకోవాలి!

సంసార జీవితం

జర్మనీలోని ఉల్మ్ లో పుట్టిన ఆల్బర్ట్ "యూదు" జాతీయుడు - చిన్నప్పుడు మొద్దబ్బాయి - పెద్దైనాక ఉన్నత విద్యాభ్యాసం స్విజ్జర్‌లాండులో చేశాడు – 1902 లో అతను "రిసెర్చి" ప్రారంభించాడు విశాల విశ్వరహస్యాలను లెక్కలు తప్పకుండా అవగాహన చేసుకోడానికి ఐన్‌స్టీన్ చేసిన పరిశోధన అపురూపమైంది కావడం చేతనే యీ అణుయుగంలో అతన్ని శకపురుషునిగా కీర్తిస్తున్నారు 1901 లో ఒకసారి 1916 లో రెండోసారి పెళ్ళిళ్ళు చేసుకున్న ఐన్‌స్టీన్‌కు మొదటి భార్య ద్వారా యిరువురు సంతానం కలిగారు. మతవాది, మానవతావాది ఐన-ఆయన అమెరికన్ పౌరునిగానే ప్రిన్స్‌టన్ అనుపత్రిలో 1955 ఏప్రిల్ 18వ కీర్తికాయుడైనాడు! అతను నాలుగు కొలతల మనిషి కనుక చిరంజీవి! ఇంకో భూమి లాంటిది కొన్ని "కాంతి" సంవత్సరాల దూరంలో వుంటే, అక్కడి వారికి మన భూమిని చూసే అవకాశం వుంటే వారికి యిప్పటికి ఐన్‌స్టీన్ అగపడుతూనే వుంటాడు... ★★★

ఉత్తరాలు

(6వ పేజీ తరువాయి)

కథలు

16—3—79వ తేదీ 'ఆంధ్రపత్రిక' అత్యంతాకర్షణీయంగా వుంది. సీరియల్ ఆసక్తికరంగా ఉంటోంది. ముఖ్యంగా కె. సీతారాంగారి 'పిరికివాడా ?' కథ చాలా బాగుంది.

వెంపలి వెంకట శివప్రసాద్, సి. హెచ్. శివరావు, ఎం. సత్యనారాయణ, (విశాఖపట్నం.)

* * *

16–3–79 'పత్రిక'లో ప్రచురితమయిన శ్రీ కె. సీతారాం గారి 'పిరికివాడా?' కథానిక మా హృదయాల కలచివేసింది!

ఎం. డి. ఖాదర్‌హుసేన్, ఎం.డి.పర్‌వేజహుసేన్, ఎం. డి. ఫిరోజహుసేన్, (కావలి)

* * *

కె. యస్. లంకిపల్లె వ్రాసిన "తేరు" అను కథ చాలా చాలా బాగుంది. ఇపుడిపుడు మంచి కథలు ప్రచురిస్తున్నారు. మీకు మా ధన్యవాదాలు.

వెంకుమహంతి మన్మథపట్నాయక్, (బరంపురం)

సీరియల్

23—3—79 నాటి సంచిక ముఖచిత్రం చక్కని గెటప్‌తో మమ్మల్ని సంతృప్తులను గావించింది. "పందెం, పరీక్ష" ఈ రెండు కథలు వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి. సీరియల్స్ రెండూ బ్రహ్మాండంగా వుండి ఎంతో రసవత్తరంగా సాగుతూ మా హృదయాలను ఆకట్టుకుంటున్నాయి. ఇటువంటి సీరియల్స్ నందించిన మీకు, మరియు రచయిత్రులకు మా హృదయపూర్వక నమస్కృతులు.

వై. హేమసుందర్‌రావు, హేమబిందు. (డోర్నకల్)

* * *

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి గారి "జీవిత మాధుర్యం" సీరియల్ చాలాబాగుంది. మున్ముందు ఏమవుతుందో నన్న ఆసక్తిని కలిగిస్తుంది. వచ్చే సంచిక కోసం మా మనసు తహతహ లాడుతుంది.

వనమాల కిషన్‌ప్రసాద్, (జగిత్యాల)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


ROOPASH
Multi Purpose
SANDAL WOOD
POWDER
ROOPASH
AMLA
BRILLIANTINE
రూపలావణ్య రక్షణకు స్నిగ్ధముగ్ధత్వ పరి
రక్షణకు వయసును, సొగసును మురిపించి
మైమరిపించు సౌందర్య పోషణకు
రూపాష్
శాండల్‌వుడ్ పౌడర్లను వాడండి
శిరోజాభివృద్ధికి, నల్లని నిగనిగలాడు కురు
లకు సాటిలేని పరిమళమునకు చల్లదనము
నకు ప్రశస్తమైన "రూపాష్" ఆమ్లా
బ్రిలియంటైన్
విజయ కెమికల్ అండ్ టాయిలెట్ వర్క్స
(తెలంగాణా) మద్రాసు-7